VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

విశాలాంధ్ర

సంపుటి 3 ★ విజయవాడ: ఆదివారం; మే 9; 1954 ★ సంచిక 34

మద్యనిషేధ సమస్యపై మంత్రుల మధ్య ఎతతెరివిలేని తర్జన భర్జన

కర్నూలు, మే 8

మద్యనిషేధ సమస్యపై ఆంధ్ర మంత్రివర్గంలో గడ్డ భిన్నాలు ఇంకా సాగుతూనే వున్నాయి. మే 13 న ఈ సమస్య మళ్ళీ వస్తుంది కనుక 12వ తేదీన మంత్రివర్గ అత్యవసరసమావేశం జరిపి రాష్ట్రప్రభుత్వ నిషేధానికై చివరి క్షణంలో ఏదో నిర్ణయానికి రావాలని ఆలోచిస్తున్నాను. (వి. వి.)

నియోజకవర్గాలపునర్విభజనసంఘంపై ఆంధ్ర ప్రభుత్వ అసంతృప్తి

కర్నూలు, మే 8

నియోజకవర్గాల పునర్విభజనకు విడివిడి సమస్యలే ఏడు పునరు పెంచాలన్న తమ కోర్కెను తగ్గించుటకు ఆంధ్ర ప్రభుత్వానికి ఆ సంఘం నిర్ణయాలపై చాలా అసంతృప్తి ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సమస్యపైకూడా మే 12 మంత్రివర్గ సమావేశంలో చర్చిస్తారట. (వి. వి.)

డీన్‌బీన్‌ఫూ దుర్గం వియత్మిన్ ప్రజా సేనల వశం

ఫ్రెంచిజాతీయ అసెంబ్లీలో ప్రధాని లానియల్ ప్రకటన : విలాపసూచకంగా అరగంటసేపు సభవాయిదా

ముందు కర్తవ్యం ఆలోచించేందుకు ఫ్రెంచి మంత్రివర్గ అత్యవసర సమావేశం

పారిస్, మే 7

వరుసగా ఇరవై గంటల యుద్ధం తర్వాత డీన్‌బీన్‌ఫూ వియత్ మిన్ సేనల వశమైందని నేడు ఫ్రెంచి అసెంబ్లీలో ప్రధాని జోసెఫ్ లానియల్ తెలియజేశారు.

ఫ్రెంచి ప్రధాని లానియల్ ఇంకా యిలా అన్నాడు:

"డీన్‌బీన్‌ఫూ పతనంవల్ల జెనీవా సభలోని ఫ్రెంచి ప్రతినిధుల వైఖరి మారబోదు. ఫ్రెంచి సైనికుల, ప్రియాజనాల రక్షణకు తగు ఏర్పాట్లు చేయని ఒడంబడికను ఫ్రాన్సు అంగీకరించదు.

"ఆసియా ఖండంలో గుండెకాయలాంటి కేంద్రంలో ఫ్రాన్సు ఒంటరిగా గత ఏడేండ్లనుండి పోరాడుతున్నదనే భావాన్ని మా మిత్రదేశాలకు తెలియజేస్తున్నాను."

ఫ్రెంచి అసెంబ్లీలో మామూలువిషయాలపై చర్చ జరుగకుండగా మధ్యన ప్రధాని లానియల్ ఈ ప్రకటన చేశాడు. విచార సూచకంగా ఒక గంటసేపు సభను వాయిదా వేశారు. ఇండోచైనా పరిస్థితిని చర్చించడానికి ఫ్రెంచి అధ్యక్షుడు రెనికోటీ ఆధ్వర్యాన మంత్రివర్గం సమావేశమయింది.

డీన్‌బీన్‌ఫూదుర్గంకోసం గత 57 దినాలుగా యుద్ధం జరుగుతోంది. గతరాత్రి వియత్ మిన్ సేనలు 30 వేలమంది దాడిసాగించారని ఫ్రెంచి సైన్యాధికారులు ప్రకటించుకున్నారు. నాల్గున్నర గంటలు ఫిరంగి యుద్ధం చేశాక, వియత్ మిన్ సేనలు తుదిదాడిని సాగించాయి.

ఫ్రెంచిసేనలు, ఫ్రాన్సు వలససేనలు అనుబంధదేశాల సేనలు చదిచేల వరకూ, డీన్‌బీన్‌ఫూలో యుద్ధంచేశాయని తెలుస్తోంది.

వియత్ మిన్ సేనలు 1952 డిసెంబరులో డీన్‌బీన్‌ఫూను పశపరచుకున్నాయి. 11 నెలలక్రితం తిరిగి ఫ్రెంచి సేనలు దానిని వశపరచుకొన్నాయి. అప్పుడే దీనిని ఫ్రెంచి వారు రెండు విమానాశ్రయాలను నిర్మించి టాంకులూ; జీపులూ, ఫిరంగులూ నింపి దుర్గంగా మార్చారు.

డీన్‌బీన్‌ఫూ వద్ద ఇంకెన్నో ఆనే కేంద్రం ఏమైనదీ తెలియలేదని ఫ్రెంచి అధికారులు ప్రకటించుకున్నారు.

జెనీవాలో కొరియాపై చర్చలు వాయిదా

జెనీవా, మే 7

జెనీవాలో, కొరియా సమస్యపై 19 దేశాలు జరుపుతున్న ఎనిమిదవ సమావేశం నేడు ముగిసింది.

సోవియట్ విదేశాంగమంత్రి మాలాంటోవ్ అధ్యక్షత వహించాడు. రేపు మాటాడేవారెవరూ లేరు కాబట్టి, కొరియాపై సభ రేపు జరగదని మాలాంటోవ్ ప్రకటించాడు.

ఇవాళ్ న్యూజిలాండ్, ఫిలిప్పైన్స్ ప్రతినిధులు చర్చలలో పాల్గొన్నారు. కొరియా ఎన్నికలలో వి. రా. స. అజమాయిషీని జోక్యంగా ఉత్తర కొరియా ఎంచితే, ఈ సభ జయప్రదం కాజాలదని న్యూజిలాండ్ విదేశాంగ మంత్రి అన్నాడు.

జంతు సంబంధ వ్యాధుల నివారణ

అంధ్ర ప్రభుత్వంచే పథక పరిశీలన

కర్నూలు, మే 8

కుక్కకాటువల్ల వచ్చే పిచ్చి మొదలైన జంతు సంబంధ వ్యాధుల నివారణకు రు 1 లక్షా 20 వేలు ఖర్చు అయ్యే ప్రణాళిక నొకదానిని ఆంధ్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ప్రపంచ ఆరోగ్య సంస్థ వ్యవసాయ సంస్థలు, భారతదేశంలోని వ్యవసాయిక పరిశోధక సంస్థవారు ఈ ప్రణాళికను సూచించారు. ప్రణాళిక క్రింద ఖర్చు అయ్యే మొత్తం మూడేళ్ళలో ఖర్చు చేయబడుతుంది.

ఈ పథకం క్రింద ప్రారంభమయ్యే చికిత్సాలయాలను ఆంధ్ర ప్రభుత్వం విజయవాడ, విశాఖపట్నం, ఏలూరులలో పెట్టాలని ఆలోచిస్తున్నది. వీటిలో రెండు ప్రదేశాలు మాత్రమే నిర్ణయించబడతాయి. (వి. వి)

కాందీశీకుల ఆస్తిపై ప్రభుత్వ పీ సర్వాధికారం వహించి దాన్ని నిర్వాసితులకు పంచిపెట్టాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు పునరావాస శాఖమంత్రి ఒక ప్రకటన చేశారు.

గాయపడ్డ ఖైదీల తరలింపు సమస్య

లోపం ఫ్రెంచి వారిదేనని సోవియట్‌చే స్పష్టీకరణ

జెనీవా, మే 7

జెనీవాలో ఇండోచైనా సభా ప్రారంభాన్ని ఆలస్యంచేయుటద్వారా, డీన్‌బీన్‌ఫూ లోని క్షతగాత్రుల తరలింపు సమస్యను ఫ్రాన్సు పెక్కిపెట్టిందని ఫ్రాన్సును సోవియటు నేడు ఆక్షేపించింది.

ఫ్రెంచివారు క్షతగాత్రుల తరలింపుకై వేడిన యుద్ధ విమరణ ఒడంబడికను వైజా తిరస్కరించిందన్న వార్తలు అబద్ధమన సోవియటు ప్రతినిధి, పత్రికా విలేఖరులకు తెలియజేశాడు.

"గాయపడిన ఖైదీల తరలింపును గురించి ఏప్రిల్ 28 న ఫ్రాన్సు, సోవియట్‌తో సంప్రతించింది. సోవియట్ ఈ సమస్యను సానుభూతితో ఆలోచించి, అవసరమైతే తక్షణమే ఇరుపక్షాలు జెనీవాలో సమావేశం కావాలని సూచించింది. కాని ఫ్రాన్సు ఈ సమస్యను వాయిదా వేసింది."

ఈ విషయమై ఫ్రెంచి వారు తమ కెట్టి వర్తమానం పంపలేదని వియత్ మిన్ ప్రతినిధి తెలియజేశాడు.

సోవియటు ప్రకటనను ఖండించుతూ ఫ్రాన్సు మరో ప్రకటన చేసింది. సభ ప్రారంభం కాకపోవడానికి బుద్ధిపూర్వకంగా తాము పనిచేయలేదని, అన్నారు. కార్యక్రమ విభాగాలలో వచ్చిన విభేదాలే సభ ఆలస్యం కావడానికి కారణమని అన్నారు. ఇండోచైనా ప్రతినిధులంతా రాకపోవడమే ఈ ఆలస్యానికి కారణమని బ్రిటిష్ ప్రతినిధి ఒకరన్నారు.

డీన్‌బీన్‌ఫూ నుండి గాయపడ్డవారిని తరలించుతున్న ఫ్రెంచి విమానాలను వియత్ మిన్ సేనలు కూల్చాయని జెనీవాలో ఫ్రెంచి విదేశాంగ మంత్రి చేసిన ప్రకటనను వియత్ మిన్ రేడియో కట్టు కథలనీ, నిందాపూర్వక ప్రచారమని ప్రకటించింది.

వియత్ మిన్ రేడియో ఇంకా ఇలా అంది:

"వైగా, మార్చి 13,14 వ తేదీలలో గాయపడ్డ వారిని 78 మందిని విడిచి పెట్టారట సిందని హోచిమిన్ ఆజ్ఞాపించాడుకూడా. మార్చి 17 న కూడా గాయపడ్డ వారిని తరలించారు కూడా. ఫ్రెంచి కిట్టెన్ తిమోసీ ఒక ఉత్తరంలో ఇందుకు కృతజ్ఞత తెలియజేశాడు

"ఫ్రెంచివారే అన్ని ఒడంబడికలను ఉల్లంఘించి నాపాళం బాంబులను ఆంబులెన్సు కాన్వాయ్‌పై వేశారు. రెడ్ క్రాస్ విమానాలలో ఆయుధాలను చేరవేశారుకూడా."

ఐ. రా. స. లో చైనాకు ప్రాతినిధ్యం

జెనీవా, మే 7

ఐ. రా. స. లో తనకు స్థానం ఈయాలని నేడు చైనా ప్రజారిపబ్లిక్ తిరిగికోరింది.

చైనా ప్రతినిధులతరఫున ఒక చైనా ఉద్యోగి పత్రికా విలేఖరులకు ఈ క్రింది ప్రకటన అందించాడు.

"చైనా, ఐ. రా. స. నిర్మాతలలో ఒకటి. భద్రతా సమితి శాశ్వత సభ్యులలో కూడా ఒకటి - అందుచే తప్పకుండా దానికి ఐ. రా. స. లో స్థానం వుండాలి."

ఐ. రా. స. ప్రణాళికపై సంతకం చేసినవారిలో చైనా కమ్యూనిస్టు ప్రతినిధి కూడా ఒకరని ఈయన తెలియజేశాడు.

ఆతడింకా ఇలా అన్నాడు:

"చాంగ్-కై-షేక్ ప్రభుత్వాన్ని కూలద్రోసి, ప్రజలు తమకు ఇష్టం వచ్చిన ప్రభుత్వాన్ని ఏర్పరచుకొన్నారు. అందుచే చైనా ప్రభుత్వానికి ప్రాతినిధ్యం నిరాకరించే హక్కు ఎవరికి లేదు.

"అమెరికా పన్నాగాల వలన ఐ. రా. స. చైనాకు ప్రాతినిధ్యం నిరాకరించింది. ఈ దర్యను చైనా ప్రజలే గాక అనేక ప్రభుత్వాలు ఎదిరించాయి."

ఈ సందర్భంలో ఈయన కొలంబో సభ ప్రకటనను ఉదహరించాడు.

ప్రాథమిక విద్యా పరిశీలక సంఘం

తిరువాంకూర్ - కొచ్చిలోని విద్యావిధాన పరిశీలన

మద్రాసు, మే 7

ఆంధ్ర ప్రభుత్వం నియమించిన ప్రాథమిక విద్యా పరిశీలక సంఘం వారు తిరువాంకూరు - కొచ్చిన్ రాష్ట్రంలో తమ పర్యటన ముగించుకుని నిన్న ఉదయం మద్రాసు వచ్చారు.

వాల్తేరులో 16 వ తేదీనుంచి యీ కమిటీ సమావేశమై, తమ నివేదికను యీ నెల 28 వ తేదీన ఆంధ్ర ప్రభుత్వానికి అందజేస్తుంది.

ఇండోచైనాలో యుద్ధ విరమణ కూడదట

ఇండోచైనా సభ ప్రారంభంకానున్న సమయంలో అమెరికా విదేశాంగ మంత్రి డల్లెస్ ప్రకటన

వాషింగ్‌టన్, మే 7

ఇండో చైనాలో యుద్ధ విరమణ తాత్కాలికంగా నైనాసరే జరిగితే, అమెరికా విషయమై తీవ్రంగా యోచించవలసి యుంటుందని అమెరికా ఈ విదేశాంగమంత్రి డల్లెస్ నేడొక రేడియో ప్రసంగంలో తెలియజేశాడు.

డల్లెస్ జెనీవా సభపై రేడియో ప్రసంగంలోనూ ఇంకా ఇలా అన్నాడు:

"ఇండోచైనాలో యుద్ధ విరమణకు జెనీవాలో అంగీకారం కుదరితే అది ఇండోచైనా, ఆగ్నేయ ఆసియాలలో కమ్యూనిస్టుల ప్రవేశానికి మరింత దోహదం చేస్తుంది.

"యుద్ధ విరమణ జరిగినా లేక యుద్ధం కొనసాగినా ఆగ్నేయ ఆసియా రక్షణకు సంయుక్త కార్యాచరణకు అవసరమైన పరిస్థితులను త్వరగా కల్పించాలి. ఆగ్నేయ ఆసియాలో మన ముఖ్య ప్రయోజనాల కోసం పోరాడే 'స్వేచ్ఛా' దేశాలతో 'పరస్పర రక్షణ ఒడంబడిక' ఒకటి చేసుకోవలసి వుంటుంది అమెరికా ప్రయత్నించుతోంది

"సైనిక రక్షణలవల్ల ఆ దేశాల స్వాతంత్ర్యాలు రక్షించబడవు. అవి ప్రదేశం రక్షణకు మూలం, 'పరస్పర రక్షణ ఒప్పందం' ఏర్పడడం, ఆగ్నేయ ఆసియాలో అందుకోసమే అమెరికా కృషిచేస్తోంది.

"ఇండోచైనాలో ఈ క్రింది చర్య లవసరమని మా భావం.

"1. వియత్‌నామ్, లావోస్, కాంబోడియాలకు ఫ్రాన్సు స్వాతంత్ర్యం ప్రసాదించి వాస్తవిక ధోరణిలో ప్రవర్తించాలి. ఆ దేశాలు స్వాతంత్ర్యానికి పోరాడుతున్నామని కమ్యూనిస్టులు చెప్పుకుంటున్నారు. ఇలా చేయడం ద్వారా వారి అబద్ధ ప్రకటన వమ్ము అవుతుంది.

2. ఎక్కువ స్థానిక సైన్యాలపై ఆధారపడాలి. ఆ ప్రజలు తామువంటి ఆశయంకోసం పోరాడుతున్నామని గ్రహించినట్లయితే ఇది సులభమే. అందుకు ఈ సైన్యాలకు మంచి వసతులు ఆయుధాలు సహాయం చేయాలి.

3. ఫ్రాన్సుకు 'స్వేచ్ఛా' దేశాలు సహాయపడాలి. ఎందుచేతనంటే, ఫ్రాన్సుకు ఇప్పుడు ఆర్థిక భారం ఎక్కువగావుంది.

ఫ్రాన్సు తన అనుబంధ దేశాలకు స్వాతంత్ర్యం ఇస్తానని 1953 జులై 3 న చేసినప్రకటనను డల్లెస్ మెచ్చుకున్నాడు. ఇండోచైనా విభజనానికి ఎవరే పథకాన్ని కూడా మెచ్చుకున్నాడు. ఫ్రాన్సుకు అమెరికా చేసిన ఆర్థిక సైనిక సహాయాన్ని వివరించాడు.

ఆగ్నేయ ఆసియా రక్షణ ఒడంబడికకు పారిస్ లండన్‌లలో తాను పర్యటించిన నాటికంటే ఈ రంగంలో అమెరికా చేసిన రక్షణ ప్రయత్నాల డల్లెస్ సమీక్షించాడు. డల్లెస్ ఇలా అన్నాడు:

"మేము హఠాత్ నిర్ణయం ఏదీ తీసుకోలేదు. చైనాను అంతిమ హెచ్చరిక లాంటిది ఏదీ చేయలేదు. మాది నిర్మాణాత్మకమైన కృషి. డీన్‌బీన్‌ఫూ పతనం లాంటి విషాద ఘటనలు వీక్షతతో నిలబడాలనే మా వాంఛను నిరుత్సాహపరచవు. మమ్మల్ని మరింత దృఢ మనస్కులను చేస్తాయి.

"ఇండోచైనా పరిస్థితి కొరియా కంటె క్లిష్టమైంది. కొరియా విషయమై వి. రా. స. స్పష్టమైన కొన్ని నిర్ణయాలు చేసింది. అందుచే అక్కడ శత్రువు యుద్ధవిరమణ కోరేదాకా అమెరికా, వి. రా. స. దేశాలు పోరాడాయి. ఇండోచైనాలో కాని ప్రస్తుత పరిస్థితులు అమెరికా తన సేనలతో యుద్ధంచేయడానికి అనుకూలంగా లేవు. జెనీవాసభ ఈ క్లిష్టపరిస్థితిని బహుశా విశదం చేయవచ్చు. గౌరవప్రదమైన మరతులనైనా, తగు రక్షణలతో యుద్ధ విరమణనా ఫ్రాన్సు కోరుతోంది. వియత్‌నామ్ ప్రజల స్వాతంత్ర్యానికి భిన్నంగాకుండా ఫ్రాన్సు ఒక ఒడంబడికకు రాగల్గితే ఆగ్నేయ ఆసియాలో శాంతికి కృషి చేసినట్లే."

కొరియా సభను గురించి మాట్లాడుతూ ఉత్తర కొరియా సూచనలు కొరియా ప్రజలను సంతృప్తి పరచజాలవన్నాడు.

"కొరియాలో మనవారు అనేక నుంచి పోరాడి చనిపోయారు. అందుచే జెనీవాలో జరిగే కొరియా సభలో మేము లొంగిపోయేదిలేదు."

యూరప్ రక్షణకు సోవియట్ పథకం

పాశ్చాత్యదేశాల తిరస్కృతి

పారిస్, మే 7

యూరప్ రక్షణ కూటమికి సోవియట్ ఇటీవల సూచించిన పథకాన్ని బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాలు తిరస్కరించుతూ ఒక లేఖను నేడు మాస్కోలో సోవియట్ ప్రభుత్వానికి అందించాయి.

ఆసియా సమస్య, జర్మనీ ఐక్యత, అణుఆయుధాల ఖాయిదా, రూర్‌ప్రాంతంలో శాంతి, వి. రా. స. ప్రణాళికకు అంటీ పెట్టుకొని వుండటంలో తమ నిజాయితీని సోవియట్ రుజువు పరచుకోవాలని పాశ్చాత్య రాజ్యాలు సవాలు చేశాయి.

20 రూపాయలకే ఒకమంచి రేడియో!

5 వాల్వులు: 3 బాండ్లు: ఏ. పి. కరెంటు లేకపోయినా: ఒక డ్రైబ్యాటరీ రేడియో: అన్ని ఫారిన్, ఇండియన్ స్టేషన్లు అందుకొని: పుడా కాలిఖట్, స్పీకర్, పికప్ వాడవచ్చును. వివరములకు ఈరోజుదే వ్రాయండి.

ఆంధ్రదేశమునకు బుష్ & మెరెల్ రేడియోల డిస్ట్రిబ్యూటర్లు:

నాగాయమ్ రేడియో స్టోర్స్,

(ప్రత్యేక సేల్స్ కార్డు బోర్డుల్లో సెంటర్ షేడ్‌మార్క్)

గవర్నరుపేట : : విజయవాడ-2.

M. H. 8

నరసు స్టూడియోస్

సమర్పించు

అమృతబింధువు

తెలుగు చిత్రం

పాతకొత్తల మేలికలయిక
ఆటపాటల అమృతపేటిక

రంగారావు..... కృష్ణకుమారి
ముక్కామల..... పి.కె.సరస్వతి
కె.ఆర్.రామస్వామి... ఎస్.డి.సుబ్బలక్ష్మి
శివాజీ గణేశన్..... టి.పి.ముత్తులక్ష్మి
డి.వి.నారాయణస్వామి.. రాధాకృష్ణమూర్తి

నిర్మాత: కథా,దర్శకత్వం: పాటలు,మాటలు:
సివిల్.నరసు • ఎమ్.ఎస్.వి.సామి • దేవులపల్లికృష్ణశాస్త్రి

నరసూ నగర్, గిండి, మద్రాసు.15

'కొత్త ప్రాథమిక విద్యా విధానాన్ని రద్దుపరచాలి'

ఆంధ్రరాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ ఐదవ మహాసభ తీర్మానం

ఆంధ్ర బాల బాలికల విద్యాభివృద్ధికి ఆటంకంగా నిలచి ఉపాధ్యాయులను నిరుద్యోగులుగా తయారు చేస్తున్న కొత్త ప్రాథమిక విద్యావిధానాన్ని వెంటనే రద్దుచేసి, బాలబాలికలను తిరిగి రెండు పూటల బడికి రప్పించే ఏర్పాటు చేయాలని ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరుతూ నెల్లూరులో ఈ నెల 3, 4, 5 తేదీలలో జరిగిన ఆంధ్రరాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ ఐదవ మహాసభలో తీర్మానించబడింది;

మహాసభలో ఆమోదించబడిన తీర్మానాలు సంక్షిప్తంగా ఇవి:

పశ్చిమ బెంగాల్ ఉపాధ్యాయుల కండగా నిలచి, ప్రభుత్వ నిర్బంధవిధానానికి గురియై ప్రాణాల్పించిన అమర వీరులకు జోహార్లు సమర్పిస్తూ వారి కుటుంబాలకు సానుభూతి సంతాపాలను తెలియజేశారు. తమ కనీసకోర్కెల సాధనకు, అన్ని నిర్బంధాలను అధిగమించి విజయం సాధించిన పశ్చిమ బెంగాల్ ఉపాధ్యాయులకు అభినందించారు. ఉపాధ్యాయుల శాంతియుత ఉద్యమాన్ని నిర్బంధవిధానం ద్వారా అణచడానికి పూనుకొన్న పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ చర్యను నిరసిస్తూ, ఈ సందర్భంలో అరెస్టు కాబడి యింకను జైళ్ళలోనున్న వారినందరినీ వేసరతుగా వదలాలని, అమరవీరులకు తగిన నష్టపరిహారం ఇవ్వాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని కోరారు.

నూతన ప్రాథమిక విద్య

ప్రజలు, ప్రజా ప్రతినిధులు వద్దు వద్దంటున్నా సమిష్టి మద్రాసు ప్రభుత్వం అమలు పరిచిన నూతన ప్రాథమిక విద్యా విధానము అచరణలో విఫలమైనట్లు స్పష్టపడింది. మద్రాసు అసెంబ్లీలో యీ విధానాన్ని వ్యతిరేకించిన నాయకులే నేడు ఆంధ్ర ప్రభుత్వంలో నున్నారు. అయినా నేటికీ యీ స్కీము ఆంధ్రదేశంలో అమలు జరుపడం ఆశ్చర్యకరం. తెలుగు బిడ్డల విద్యా పురోభివృద్ధికి ఆటంకముగా నిలిచి ఉపాధ్యాయులను నిరుద్యోగులుగా చేయుచున్న యీ విద్యా విధానాన్ని వెంటనే రద్దుచేసి బిడ్డలను తిరిగి రెండు పూటలు బడికి రప్పించే యేర్పాటు చేయాలని, యీ స్కీము అమలుపరిచిన తరువాత ఉద్యోగాల నుండి తగ్గుచుబడిన ఉపాధ్యాయుల నందరిని సర్వీసు జీతాలతో వుద్యోగాలలో నియమించాలని యీ మహాసభ ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరుచు తీర్మానించుచున్నది.

ఆటం, హైడ్రోజన్ బాంబుల నిషేధించాలి

మానవుని సుఖమయ జీవితానికి శాస్త్రీయ పరిశోధనలు ఎంతో ఉపకరిస్తాయి. కాని ఎంతో కాలం శ్రమించి ఎన్నో త్యాగాల ఫలితంగా కనిపెట్టిన శాస్త్రీయ పరిశోధనా ఫలితాలను మానవ విధ్వంసానికి వినియోగించడానికి నేడనేక ప్రయత్నాలు జరుగుచున్నవి.

రెండవ ప్రపంచయుద్ధంలో హిరోషిమాపై ప్రయోగించిన ఆటంబాంబు దుష్ఫలితాలనుండి ఆ ప్రజలింకా కోలుకోనేలేదు. ఈ విధంగా మానవ మారణహోమాన్ని సృష్టించే ఆటం, హైడ్రోజన్ బాంబులను నిషేధించాలని మిత్రరాజ్య సమితిని కోరుతూ తీర్మానించారు.

1953 వ సంవత్సరం అక్టోబరులో వియన్నాలో జరిగిన ప్రపంచ ఉపాధ్యాయ మహాసభకు ప్యాస్‌పోర్టులు కారణము తెలుపకనే నిరాకరించిన ప్రభుత్వ చర్యను నిరసించారు. ఇకపైనా విదేశాలలో జరిగే ఉపాధ్యాయ మహాసభలకు హాజరగుటకు అనుమతి ప్రసాదించవలెనని కోరారు.

వెంటనే కేంద్ర వేతన నిర్ణాయక సంఘ సిఫారసుల మేరకు జీతాలను కరువుభత్యాలను అమలు పరచాలని ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఎట్టి సంజాయిషీ వివారణలేకుండా ఆరు సంవత్సరాలవాడు గడ్డుపరచిన ఉపాధ్యాయుల సస్పెన్షన్లు లన్నింటిని వెనుకకుద్ధరించి, ఈమధ్యకాలానికి పూర్తి జీతం యివ్వాలని ఆంధ్రప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఈ సందర్భంలో న్యాయశాస్త్రపరిత్యాగ చర్య తీసుకొనే నిమిత్తం రాష్ట్ర సంఘ అధ్యక్షు, కార్యదర్శులకు అధికారమిస్తూ తీర్మానించారు.

ఆంధ్రులు మైనారిటీ జాతులకు చెందిన 20 మంది పిల్లలున్నచోట ఒక ఉపాధ్యాయుని నియమించుతూ, వారి భాష సంస్కృతులను అభివృద్ధి పరచాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఉపాధ్యాయులు విధిగా క్రాఫ్ట్ ట్రెయినింగు పొందాలనే నిర్బంధాన్ని తొలగించాలని, ట్రెయినింగు పొందని వారి జీతాలు ఇంక్రిమెంట్లు వెనువెంటనే ఇవ్వాలని కోరారు.

ఉపాధ్యాయులు తమ కిష్టం వచ్చిన రాజకీయాలను ప్రేమించి, ప్రచారం చేసుకొనే హక్కు కలుగజేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

జనరల్ కోర్కెలు

ఉపాధ్యాయుల బిడ్డలకేగాక వారిపై పూర్తి ఆధారపడిన బిడ్డలకు చనిపోయిన, రిటైర్డు అయిన ఉపాధ్యాయుల బిడ్డలకు 1 వ ఫారం నుండి కాలేజీ వరకు పూర్తి ఉచిత విద్యా సౌకర్యాన్ని కల్గించాలనీ,

1933. సం॥ మంజూరు చేసిన శెలవు నిబంధనలను అన్ని సంస్థల ఉపాధ్యాయులందరకు సమానంగా వర్తింపచెయ్యాలనీ,

పాఠశాలలోనున్న హాజరు కొరతకు వుపాధ్యాయులే, బాధ్యులన్న నియమాన్ని తొలగించాలనీ,

ఉపాధ్యాయినులకు, కాన్పు సెలవు 3 నెలలు వుండాలని కోరుతూ మరికొన్ని తీర్మానాలు ఆమోదించారు.

బెంగాలీ-ఉర్దూ భాషల గుర్తింపు

పాక్ రాజ్యాంగ నిర్ణయసభచే

కరాచీ, మే 7

ఉర్దూ, బెంగాలీ భాషలు రెండూ పాకిస్తాన్ రాజభాషలుగా అంగీకరించుతూ నేడు పాకిస్తాన్ రాజ్యాంగ నిర్ణయసభ తీర్మానించింది.

ఈ తీర్మానం చర్చలో వుండగా ఉర్దూ మాత్రమే రాజభాషగా వుండాలనేవారు, చర్చలలో పాల్గొనలేదు. కావాలని తాము ఈసభను బహిష్కరించామని వారు చెబుతున్నారు.

ఉర్దూ వాదులైన పంజాబీ సభ్యులు సభ ఆవరణలోనే వున్నారుకాని చర్చలలో పాల్గొనలేదు. కొంతమంది రాష్ట్ర మంత్రులు మాత్రం సభకు హాజరయ్యారు.

అంతకు పూర్వం పంజాబీ-బెంగాలీ సభ్యుల మధ్య రాజీకుదర్చడానికి రెండు సార్లు సభవాయిదా వేయబడింది. కాని రాజీ కుదరలేదు.

15 రోజుల క్రితం ముస్లిం లీగ్ అసెంబ్లీ పార్టీ ఉర్దూ, బెంగాలీలు రెండూ రాజభాషగా వుండాలని నిర్ణయించినపుడు కరాచీలో బెంగాలీ వ్యతిరేక ప్రదర్శనలు జరిగాయి.

విశాఖజిల్లా కల్లుగీత కార్మిక మహాసభ

12 వ తేదీన విశాఖపట్నంలో

విశాఖపట్నం, మే 5

విశాఖజిల్లా కల్లుగీత కార్మిక మహాసభ 12 వ తేదీన విశాఖపట్నంలో జరుగుతుంది. రాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘాధ్యక్షులు శ్రీ మురాల లక్ష్మీపతి గారు సభకు అధ్యక్షత వహిస్తారు. సంఘ ఉపాధ్యక్షులు శ్రీ యస్. ఆర్. దాట్ల ప్రారంభించుతారు. అసెంబ్లీ ప్రతిపక్ష నాయకులు శ్రీ తిరుమెల నాగిరెడ్డి గారు, శాసన సభ్యులు కోడుగంటి గోవిందరావుగార్లు ఉపన్యసిస్తారు. సభ పూర్తా ధియేటరులో ఉ॥ పది గంటలకు జరుగుతుంది.

కమ్యూనిస్టు వ్యతిరేకతకు ఇండియా కోటకాగలదట

పాక్-అమెరికా సంధి ఆ అవకాశాన్ని తొలగిస్తూందని శ్రీ ఛటర్జీ విచారం

అ. భా. హిందూ మహాసభ 35 వ సమావేశం

హైద్రాబాద్, మే 7

కమ్యూనిజాన్ని ప్రతిఘటించేటందుకు కోటగావుండదగిన భారతదేశాన్ని వ్యతిరేకం చేసుకొని కమ్యూనిజం వేపుకే తరుముతూ అమెరికా తెలివితక్కువగా వ్యవహరిస్తూందని నేడు అఖిలభారత హిందూమహాసభ అధ్యక్షుడు శ్రీ ఎన్. సి. ఛటర్జీ 35 వ మహాసభ అధ్యక్ష పీఠంనుంచి పాక్ అమెరికా సంధిని విమర్శించాడు.

నేడు హైద్రాబాదులో అ. భా. హిందూ మహాసభ 35 వ మహాసభ ప్రారంభమయింది. ఇది మూడురోజుల పాటు జరుగుతుంది.

మహాసభ ప్రారంభానికి ముందు అధ్యక్షుడు శ్రీ ఛటర్జీయే "వందే మాతరమ్" ధ్వనుల మధ్య మహాసభ జెండాను ఎగరవేశారు.

శ్రీ వి. డి. సవర్కారు వ్రాసిన "అఖిల హిందూ విజయధ్వని" అనే గీతంతో సభ ప్రారంభమయింది. సభకు దేశం నలుమూలలనుంచీ వేయిమంది వరకూ ప్రతినిధులు హాజరయ్యారు.

అభ్యర్థనసంఘాధ్యక్షులు, శ్రీ యశ్వంత రావుజోషీ ప్రతినిధులను నాహ్వానిస్తూ రాజప్రముఖ పదవిని రద్దుచేయాలనేది తమ ప్రధానమైన డిమాండు అన్నారు. భాషారాష్ట్రాల నిర్మాణానికి ఆటంకంగా వున్న ప్రస్తుత హైద్రాబాదు రాష్ట్రాన్ని విభజించాలని కోరారు. మరాఠ్వాడా ప్రాంతం ఐక్య మహారాష్ట్రంలో చేరగోరుతూందన్నారు.

మహాసభను డాక్టరు ఖరే ప్రారంభించారు.

తర్వాత శ్రీ ఎన్. సి. ఛటర్జీ అధ్యక్ష పీఠంనుండి ఇట్లా ఉపన్యసించారు:

"స్వాతంత్ర్యం వచ్చిన ఈ ఏడేళ్ళలోనూ కాంగ్రెసు సాధించింది ఏమీ లేదు. పౌరహక్కులను అణగద్రొక్కారు. ప్రజారక్షణ పేరుతో కార్యనిర్వాహక శాఖ అధికారాలను పెంచారు. ఆయువంటి కాంగ్రెసును అధికారంలోంచి తొలగించడంలో ఒకవిషయంలో జాగ్రత్తపడాలి. అధికారం కమ్యూనిస్టుల చేతులలో పడనివ్వరాదు. మన గమ్యం ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించడం ఒక్కటేకాదు. సంస్కృతి, సమాజ వ్యవస్థల రక్షణను మరువకూడదు.

"భాషారాష్ట్రాల నిర్మాణాన్ని హిందూమహాసభ కోరుతూంది. రాష్ట్ర పునర్నిర్మాణంలో భాషకే ప్రాధాన్యతనివ్వక ఆర్థిక స్వయంపోషకత్వం, శాంతిభద్రతలు, దేశసమైక్యత కూడా గమనించాలి.

"పాక్ అమెరికా సైనికసహాయ ఒడంబడిక కాశ్మీర్ విషయంలో ఇండియాను వ్యతిరేకంగా వుపయోగించబడుతుందని మా నమ్మకము. నానాటికీ వ్యాపిస్తున్న కమ్యూనిజాన్ని ప్రతిఘటించేందుకు ఇండియాయే దాని ప్రాచీన సంస్కృతి, భౌగోళికపరిస్థితుల దృష్ట్యా కోట కావలసివుంది. అటువంటి భారతదేశంపట్ల అమెరికా ఇల్లాగ మైత్రీ రహితంగా వ్యవహరించడం వలన, పాకిస్తాన్‌కు సైనిక సహాయం చేయడం వలన తాను ఏ దేశాలతో పోరాడదలచిందో ఆ దేశాలతోనే ఇంకా మైత్రి కోసం తానే నీతిని కల్పిస్తూంది.

"హైద్రాబాద్ విచ్ఛిత్తిని అన్ని పార్టీల వారు కోరుతున్నారు. ఆ పని జరిగి మాతు భాషలవారినీ పరిపాలన భాషారాష్ట్రాలలో చేస్తే, రాజప్రముఖ్ పదవిని రద్దుపరచినదే హైద్రాబాద్ ప్రజల విముక్తి సంగ్రామం కాదు.

"పక్కన సంస్కృతి అంటూ వారిని పేరు నిజానికి నిజాము అధికారాన్ని పోలేనట్టే ప్రజాస్వామ్యం కాదు."

అమెరికనులు, ఇతర మిషనరీలు మాపట్ల వ్యవహరించిన తీరు తెలుగు వెనకబడిన, కొండజాతి ప్రజలలో ప్రచారాలను నియమించాలని ఆయన అన్నారు.

కొత్త నీతి చంద్రిక

కప్ప బావ ఎలిక బావ
కట్టినాయి నేస్తం
ఇచ్చకాలతో కాలం
పుచ్చే వుదయాస్తం

కొలనులోంచి కప్ప బావ
వెలువడు ఉదయానే
కలుగుమీద ఎలిక బావ
కొలువుతీరగానే

గొడవలేక కాల మిలా
గడుచుక పోతోంది
బెకబెకమని కప్ప బావ
ఒకనాడిస్తుంది

కుంటుకుంటు నేనే మీ
ఇంటికి వస్తున్నా
కలుగు వదిలి నువు మాత్రం
కదలవు ఏమన్నా

ఈతరాకపోతేనేం
భీతిలేదు భావా
కలగట్టుకు మా యింటికి
పోదాం వస్తావా?

అని యిద్దరు కాళ్ళు కలిపి
కట్టుకొనిరి బాగ
ఏటికొకరు కాటికొకరు
ఎడాపెడాలాగ

కొలను చూడగానె ఒళ్ళు
పులకరించె కప్పకు
జలంచూడగానె మేను
జలదరించె ఎలికకు

వీరింకా ఈ కథలో
చేరలేదు కొలను
నీరు తాగి ఎలికబావ
విడలేదసువులను

గరుడపక్షి మబ్బులపై
కనరా లేదింకా
కథకుఁకీ విషయంలో
తీరలేదు శంకా

కథలో కప్పా ఎలికా
కేవల కల్పనలు
వాలుతేసు కథతో తే
వలవదు పోలికలు

ఉప్ప ముఖ్యమంత్రిగారు
కప్ప బావ కాదు
ముఖ్య మంత్రిగారు మూషి
కాఖ్యుం డనరాదు

మద్యనిషేధ సమస్యే
మడుగన వీల్లేదు
అంబరాన గరుడపక్షి
ప్రతిపక్షం కాదు.

— శశవిషాణం

కృష్ణా సిమెంటు కార్మికుల సమ్మె నిర్ణయం

యూనియ ప్రకటన

తాడేపల్లి, మే 7

తాడేపల్లిలోని కృష్ణా సిమెంటు కంపెనీ కార్మికులు ఈనెల 10 వ తేదీ నుండి సమ్మె చేయుటకు నిర్ణయించి నోటీసు యిచ్చారు. కార్మికుల కోర్కెలను అంగీకరించి సమస్యను పునఃపరిశీలన చేయుటకు తగువాతావరణం కల్పించడానికి సమ్మెను విరమించవలసిందిగా ఇటీవల అసిస్టెంటు లేబర్ కమిషనర్‌గారు యూనియన్‌కు ఒక లేఖ వ్రాశారు.

అందుపై సమ్మెకమిటీ వారు నిన్న సమావేశమై గత 8 నెలలనుండి తగవు పరిష్కారానికి యూనియన్ అనేక ప్రయత్నాలు చేసిందనీ, చివరకు డెవలెప్‌మెంటు శాఖ కార్యదర్శి "ఈ కోర్కెలన్నీ అన్యాయమ"ని తెలియజేసిన మీదట గత్యంతరంలేక సమ్మె నిర్ణయం చేశామనీ, స్పష్టంచేశారు. కార్మికుల కోర్కెలను ఇప్పుడైనా ట్రిబ్యునల్‌కు పంపించాలని కోరారు. లేదా ప్రస్తుతం కొనసాగుతున్న కట్టడపు పనులను నిలుపుదలచేసి విచారణ ప్రారంభిస్తామని హామీనిస్తే సమ్మెను తాత్కాలికంగా విరమించడానికి సిద్ధంగా వున్నదనికూడా తెలిపారు.

(వి. వి.)

కొత్తపనుల్ల విధానం రైతాంగం సహించదు

విశాఖజిల్లా రైతుకార్యకర్తల సభలో తీర్మానం

అనకాపల్లి, మే 30

విశాఖజిల్లా రైతుసంఘ కార్యవర్గ, కార్యకర్తల సంయుక్త సమావేశం ఇటీవల యిక్కడ జరిగింది. శాసనసభ్యులు శ్రీ కె. గోవిందరావుగారు అధ్యక్షత వహించారు.

ఈ వారు రైతాంగాన్నెదుర్కొంటున్న వివిధ సమస్యలపై సమగ్రంగా చర్చించి దిగువ తీర్మానాలు ఆమోదించారు.

— ప్రత్తిచేలకనగ, పొగాకు మొదలగు పంటలమీద ఆంధ్ర ప్రభుత్వం విధించబోవు అదనపు పన్నులయెడ నిరసన తెలుపుచు యీ అదనపు పన్నులు విధించడము మానుకోవాలని ప్రభుత్వమును యీ సభవారు కోరుచున్నారు.

— ఆరు సంవత్సరాలుగా అధికారంలోనున్న కాంగ్రెసు ప్రభుత్వం రైతులకు రక్షణ కలిగించనందుకు నిరసన తెలియజేయుచు, కౌలుదారీ రక్షణ చట్టము తక్షణమే తెచ్చేటట్టు జిల్లా వ్యాప్తంగా రైతాంగము ఆందోళన చేయవలసినదని, రైతాంగమునకు యీ సభవారు విజ్ఞప్తి చేస్తున్నారు.

— ఇనాందారులు, మొఖాసాదార్లు రైతులను భూముల నుండి వెళ్ళగొట్టుతూంటే చూస్తూయూరకున్న ప్రభుత్వ చర్యను నిరసించుచు, యిప్పటికైనా ప్రభుత్వం అన్ని మేజరు యినాములను రద్దుచేయాలని, యీనాం భూముల అమ్మకాలు, తొలగింపులు నిషేధించాలని, కోర్టులలోని దావాలను, డిక్రీలను, నిలుపుదల చేయాలని యీ సభవారు కోరుచున్నారు.

— అణ్వాస్త్రాలను, హైడ్రోజన్ బాంబులను నిషేధించాలని, వలస దేశాల దోపిడీ మానాలని కోరుతూ మరో తీర్మానం ఆమోదించారు.

అంధరాష్ట్ర హిందీ ప్రచార సంఘం

అధ్యక్షుడుగా శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి ఎన్నిక

విజయవాడ, మే 7

ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచారసంఘ సర్వసభ్య సమావేశ సందర్భంలో శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు రాష్ట్రసంఘ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. శ్రీ డి. శ్రీనివాస అయ్యంగారు సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీ ఉన్నవ రాజగోపాలకృష్ణయ్యగారే తిరిగి రాష్ట్రసంఘ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా శ్రీ పీతారాంజీ, శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగార్‌గార్లు, కోశాధ్యక్షులుగా శ్రీ యర్నేని లక్ష్మీనారాయణ చౌదరిగార్లు ఎన్నికయ్యారు.

ముక్త్యాల కోటలో నౌకర్లకు 6 నెలల జీతాలు ఎగవేత

సమ్మెను ప్రోత్సహించారనే సాకుతో పనినుండి తొలగింపు

జగ్గయ్యపేట, మే 5

ముక్త్యాల జమీందారు తన కోటలో పనిచేస్తున్న జీతగాళ్లకు సకాలంలో జీతాలు ఇవ్వక 6 మాసాల జీతభత్యాలు బాకీ పడినందున గత జనవరిలో 60 మంది జీతగాళ్లు సమ్మెచేశారు. కాని ఆనాడు జమీందారు మనిషి దుర్గాప్రసాద్ జీతగాళ్ళతో రాయబారాలు జరిపి జీత భత్యాలన్ని పూర్తిగా యిస్తామని ఆశపెట్టి జీతగాళ్ల నందరినీ పనుల లోకి తీసుకున్నారు.

ఆ తరువాత జీతగాళ్ళను సమ్మెకు ప్రోత్సహించారనే నెపంతో చొప్పర కృష్ణమూర్తి, మోచర్ల బూకయ్య, పనుపులేటి పెద రాములు మొదలగు వారిని 6 నెలల జీత భత్యాలుకూడా యివ్వకుండా పనులలోనుండి తొలగించారు. అంతేకాదు కూలి చేయించుకున్న అనేకమంది కూలీలకు సైతం కూలీ యివ్వక జీవనాధారాలను పెడుతున్నారు. పై అధికార్లు కలుగ జేసుకొని ముక్త్యాల కోటలో జరుగుతూన్న ఈ అన్యాయాలను గురించి విచారించి న్యాయం కలుగజేయాలని జీతగాళ్లు, కూలీలు ఆందోళన చేస్తున్నారు.

లిస్బన్‌లో డాక్టర్ గైటోండే విచారణ

బొంబాయి, మే 6

గోవా విముక్తి ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖ సర్జను డాక్టర్ పుండలీక్ గైటోండేను పోర్చుగీసు అధికారులు మార్చి నెలలో పోర్చుగల్‌కు తీసుకొనిపోయారు. ఆయన నిప్పుడు జామీను మీద విడుదలచేసినట్లూ త్వరలోనే విచారణ జరపడానికి పోర్చుగల్లు ముఖ్యపట్టణమైన లిస్బనులో సన్నాహాలు జరుపుతున్నట్లు ఇక్కడికి వార్తలు వచ్చాయి.

పోర్చుగీసు ప్రభుత్వ వ్యతిరేక చర్యలలో పాల్గొన్నందుకు ఆయనను క్రిమినల్ కోర్టులో విచారిస్తారట.

ఈ వార వినగానే డాక్టర్ గైటోండేను విచారించే అధికారం పోర్చుగల్ కోర్టులకు లేదు అని ఒక ప్రముఖ గోవా ఇవకీలు వ్యాఖ్యానించాడు.

డక్కా జైలు సైనికుల స్వాధీనం

ప్రజలను కాల్చిన వార్డర్లు అరెస్టు

డక్కా, మే 7

డక్కా జైలును తూర్పు బెంగాల్ సైనికులు ఆక్రమించుకొని వార్డర్లను నిరాయుధులను చేశారు.

నిన్న జైలువార్డర్లు ప్రజలపైదౌర్జన్యం చేసి కాల్పులు సాగించిన ఫలితంగా ఒకరు చనిపోయారు. 70 మంది గాయపడ్డారు.

వార్డర్లను శిక్షించవలసిందిగా ఆగ్రహావేశులైన ప్రజలు కోరారు.

మొదట ఒక జైలు వార్డరుకూ, ఒక పర్తకునికీ మధ్య వచ్చిన తగాదా ఇలా పరిణమించిందట.

18 మంది వార్డర్లను, ఒక జైలరును ప్రభుత్వం అరెస్టు చేసింది.

కాల్పులకు కారకులయిన వారిని శిక్షిస్తానని ముఖ్యమంత్రి ఫజ్లుల్ హక్ వాగ్దానం చేశాడు.

ఐక్యసంఘటనలో ఒక భాగమయిన అవామీలీగ్ నేడు అసమ్మతి సభను జేయ పూనుకొన్నది.

నేడు డక్కాలో పూర్తిగా హర్తాళ్ జేశారు.

ఒక బహిరంగసభలో మాట్లాడుతూ ఫజ్లుల్ హక్ కాల్పులు కాల్చిన వారిని శిక్షిస్తానని హామీ ఇచ్చారు. దోషులకు గురుఅయిన వారికి, వారి కుటుంబాలను నష్టపరిహారం ఇస్తామని అన్నాడు.

జైలు అధికారుల, పోలీసు అధికారుల చర్యలను తీవ్రంగా ఖండించుతూ ఈసభ తీర్మానించింది.

శక్కర్ నగర్

హైడ్రోజన్ బాంబు పరిశోధనలను నిలుపుచేయాలనీ, పండిట్ నెహ్రూ సూచనల ననుసరించి అణ్వస్త్రాలు సమస్యతో ఒడంబడికి వేసుకోవాలనీ కోరుతూ ఏప్రిల్ 25 వ తేదీన శక్కర్‌నగర్ (నిజామాబాద్ జిల్లా)లో గాంధి కమిటీ జాతుకత్వాన బహిరంగ సభ జరిగింది. సభకు ముందు పెద్ద ఊరేగింపు జరిగింది. సభలో పాక్-అమెరికా సైనిక సంధిని నిరసిస్తూ తీర్మానం చేశారు.

ముద్రాసు శాసన సభలో ఐక్య కేరళ తీర్మాన ఓటమి

కమ్యూనిస్టులు ప్రతిపాదించిన తీర్మానానికి కాంగ్రెసు, ప్ర. సో. పార్టీల తీవ్ర వ్యతిరేకత

మదరాసు, మే 6

మదరాసు రాష్ట్రంలోని మళయాళీ ప్రాంతాలను తిరువాన్కూర్-కొచ్చిన్ రాష్ట్రంతో కలిపి 1954 అక్టోబరు 1 వ తేదీనాటికి 'ఐక్య కేరళ' ఏర్పడవలసిందిగ భారత రిపబ్లిక్ అధ్యక్షునికి సిఫారసు చేయాలని కమ్యూనిస్టుపార్టీ శాసన సభ్యుడు శ్రీ టి. సి. నారాయణనంబియార్ ప్రతిపాదించి పతీర్మానం మద్రాసు శాసనసభలో 66 ఓట్ల తేడాతో వీగిపోయింది.

ప్రజాసోషలిస్టులు, కాంగ్రెసుపార్టీ సభ్యులు, కాంగ్రెసుతో సహకరిస్తున్న పార్టీల సభ్యులు తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు చేశారు. కమ్యూనిస్టులు, కురిశొద్దినుండి యితర శాసన సభ్యులు మాత్రమే ఈ తీర్మానాన్ని బలపరచారు.

'ఐక్య కేరళ' తీర్మానానికి అవధికార తీర్మానాలలో ప్రథమ స్థానం వచ్చింది. తీర్మానానికి నోటీసు ఇచ్చిన మలబార్ కమ్యూనిస్టు శాసన సభ్యుడు శ్రీ పి. కె. గోపాలకృష్ణన్ సమయానికి సభలో లేనందున స్పీకరు అనుమతిపై మరో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ టి. సి. నారాయణ నంబియార్ తీర్మానాన్ని ప్రతిపాదించారు.

శ్రీ నంబియార్ తీర్మానంపై ప్రసంగించుతూ కాంగ్రెసు 1927 లోనే భాషా ప్రయుక్త రాష్ట్ర విభజన సిద్ధాంతాన్ని అంగీకరించిందనీ, తరువాతి ఎన్నికలలో అనేకసార్లు భాషారాష్ట్రాల నిర్మాణానికి పూనుకుంటామని వాగ్దానం చేసిందని అన్నారు. ఈ శాసన సభలో ఒక భాష మాట్లాడేవారికి మరో భాష మాట్లాడేవారికి అర్థం కాకపోవడమే భాషా ప్రాతిపదికపై రాష్ట్రాల విభజనావశ్యకతను తెలియజేస్తున్నదన్నారు. తిరువాన్కూరు - కొచ్చిన్ రాష్ట్రంలోని తమిళ ప్రాంతాలు మద్రాసు రాష్ట్రంతో కలిసిపోవాలనే వాంఛ న్యాయమైనదేనని అన్నారు.

కాంగ్రెసు కమ్యూనిస్టు సభ్యుల వాగ్వివాదం

మాజీ న్యాయశాఖామంత్రి శ్రీ కుట్టి కృష్ణనాయర్ తీర్మానాన్ని తీవ్రంగా ప్రతిఘటిస్తూ తిరువాన్కూర్-కొచ్చిన్ ఎన్నికలలో ఆశాభంగం పొందిన ఫలితంగా కమ్యూనిస్టులు యీ తీర్మానాన్ని తెస్తున్నారని అన్నాడు.

చానిమీదట కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ నారాయణ నంబియార్ లేచిగౌరవ సభ్యుడు లేని పోని అభిప్రాయాలను ఆపాదిస్తున్నాడని అభ్యంతరం తెలిపి, డిప్యూటీ స్పీకరును రూలింగ్ యివ్వమని కోరాడు.

సభానాయకుడు శ్రీ సుబ్రహ్మణ్యం జోక్యం కల్గించుకుని కుట్టి కృష్ణనాయర్ యిది "కుటిలమైన ఎత్తుగడ" అనలేదనీ, "రాజకీయ ఎత్తుగడ" మాత్రమే అన్నారనీ ఆ మాట సభా మర్యాదకు విరుద్ధం గాదని సమర్థించారు.

కుట్టి కృష్ణనాయర్ తన ప్రసంగాన్ని తిరిగి కొనసాగిస్తూ మలబారులో జన వాక్యం తీసుకునేట్లయితే నూటికి 10 మందికూడ ఐక్య కేరళను బలపరచే వారుండరని అన్నాడు.

ప్రజాసోషలిస్టుల వ్యతిరేకత

ప్రజాసోషలిస్టు నాయకుడు డాక్టర్ కె. బి. మీనన్ తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ యీ తీర్మానం కమ్యూనిస్టులకే ప్రతిపాదించబడటం గమనార్హమని అన్నాడు. అనవసరంగా అకాలంలో తేబడ్డ తీర్మానమని అన్నాడు.

ప్రజా సోషలిస్టుపార్టీ భాషారాష్ట్రాల నిర్మాణానికి వ్యతిరేకంగాదని చెబుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయించే వరకూ ఏమీ చేయరాదనీ, కేంద్రం గనుక కేరళ విడిపోవాలని చెబితే విడిపోవాలనీ, విడిపోవద్దని చెబితే యథాతథంగావుండాలని మీనన్ చెప్పాడు.

సభానాయకుడు శ్రీ సుబ్రహ్మణ్యం తీర్మానాన్ని ప్రతిఘటించుతూ యీ తీర్మానం ఉన్నతాధికార సంఘ కార్యక్రమానికి ఆటంకం కల్గించుతుందన్నాడు. దేశం సమైక్యంగా ఉండాలని జీవానందం చెప్పినదాని మరో కమ్యూనిస్టు సభ్యుడైనా, బలపరచలేదని సుబ్రహ్మణ్యం అనగా సేమ్యూనిస్టు ఉపనాయకుడు శ్రీ కల్యాణసుందరం లేచి జీవానందం మాట్లాడింది కమ్యూనిస్టు లందరి అభిప్రాయాన్ని ప్రతిబింబిస్తున్నదని జవాబిచ్చారు.

తిరువాన్కూర్ - కొచ్చిన్ రాష్ట్రంలోని తమిళ ప్రాంతాలను మదరాసు రాష్ట్రంతో కలపాలని కమ్యూనిస్టు సభ్యుడు యం. కల్యాణ సుందరంగారు, ఫ్రెంచి ఇండియా వలసలలో మాహే తిరువాన్కూర్-కొచ్చిన్ రాష్ట్రంతోనూ, పుదుచ్చేరి, కరైకల్‌లను మదరాసు రాష్ట్రంతోను కలపాలని కమ్యూనిస్టు సభ్యుడు మణలి కందస్వామి తెచ్చిన సవరణలను సభవారు ఆమోదించారు.

ప్రధాన తీర్మానాన్ని ఓటుకు పెట్టగా అనుకూలంగా 35, వ్యతిరేకంగా 10 ఓట్లురాగా తీర్మానం వీగిపోయింది.

తమిళులు

కాంగ్రెసు మార్కు ప్రజాస్వామికం

బందరు పట్టణంలో యీ నెల 2 వ తేదీన కాంగ్రెసువారు జీపులో మైక్ లౌడ్ స్పీకరు పెట్టి తమ మీటింగును గురించి ప్రచారం చేసుకొన్నారు. కమ్యూనిస్టులుగా తెలిసిన వారి యిండ్ల ముందు జీపును ప్రత్యేకంగా ఆపి బూతులు నినాదాలు కూడా యిచ్చారు. దీనిపై పోలీసు అధికార్లకు రిపోర్టు చేయబడింది. యీ రిపోర్టు చేసిన వారిలో పార్లమెంటు సభ్యులు శ్రీ సనకా బుచ్చిబోటయ్యగారుకూడా వున్నారు.

బందరు పట్టణ కమ్యూనిస్టు కమిటీ 9-5-54 తేదీన బహిరంగసభ యేర్పాటు చేసిన సభను గురించి ప్రచారం చేసుకొనుటకు కారులో మైక్ ఏర్పాటు చేసుకొనుటకు అనుమతిని కోరుతూ శాసనసభ్యులు శ్రీ జి. ఆంజనేయులుగారు పిటీషను పెడితే జి. ఓ. 4094/ హోమ్ 28-10-51 ప్రకారం యిచ్చేందుకు వీలులేదని లౌడ్ స్పీకరు వుపయోగించరాదని నిషేధిస్తూ తుత్తరువులు యిచ్చేరు. కాంగ్రెసువారు యీ నెల 2 వ తేదీన జీపులో మైక్ లౌడ్ స్పీకరు పెట్టుకొని ప్రచారం చేసుకొనుటకు అడ్డురాని జి.ఓ. కమ్యూనిస్టు పార్టీ మీటింగునకు ఎలా అడ్డు తగులుతుంది?

కాంగ్రెసు మార్కు ప్రజాస్వామికంలో ఉత్తరువులు అందరికీ ఒకరకంగా వుండవా?

ఇట్లు
యం. శ్రీహరిరావు
బందరు పట్టణ
కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి
బందరు మే 7

మే దినోత్సవ సభలు

బందరు, మే 6

బందరు తాలూకాలో ఈ దిగువ చోట్ల మే దినోత్సవ సభలు జరిగాయి.

తాళ్లపాలెం కేంద్రంలో:- తాళ్లపాలెంలో 15 మంది ఊరేగింపుజరిపి జండా ప్రతిష్ఠచేశారు. చినకానూరులో 15 మందితో ఊరేగింపుజరిపారు కానూరులో 20 మందితో ఊరేగింపు జరిపినారు. అచ్చయ్యగారి పాలెంలో 10 మంది ఊరేగింపుజరిపి, జండా ప్రతిష్ఠ చేశారు. ముగ్గురు దళం భోగేశ్వర శ్వేతరావు నాయకత్వాన. రాయప

చిన్నకథ

పానకాలు కొడుకు

శ్రీ మా గోఖలే

"సుందరమ్మగారూ బట్టలు వెయ్యండిపొద్దెక్కింది దబ్బున లేవు కెల్లాలి?" అని కేకేశాడు చాకలి పానకాలు, పూనారి మాసిన బట్టలమూట దింపుకుంటూ.

"ఒక్క క్షణం ఆగరా చాకలీ, నా కూతురు కంటుంటోంటో వొక్కత్తే నాకా హైరాన పడ్తున్నా! పొద్దు ఇణుంచీ, ఏవూళొచ్చినా ముందొస్తిగా నాకీ ముట్టు ముక్కుచక్కలై కూచుంటుంది" అంది చావడిలో మూలగా కూచున్న సుందరమ్మత్తల్లి రామాయమ్మ.

"నా పేరు పానకాలని అటుమొన్న నవంగా చెప్పాను గదండి రామాయమ్మ గారూ? కొంచెం పేరుపెట్టి పిలవండి బాగుంటుంది" అన్నాడు పానకాలు.

"చెప్పావు నాయనా చెప్పావు? అసలే నాకీ వూరు కొత్తగా వుంటుంది ఎన్నిసార్లొచ్చినా! ఏదో కన్నకూతురు కదా అని యింత పెద్దతనం వచ్చినా ఆ రైళ్ళెక్కి కిందా మీదా పట్టూ ఇంత దూరం వచ్చా? వస్తే ఏంసుఖం? వచ్చిన మొదలు యిదిగో యీ విధంగా యీ వూరివాళ్ళో అడ్డమైన మాటలూ అని పించుకుంటూ? మావూళ్లో మటుకు తేరుచాకలివాళ్లూ? వాళ్లకి లెక్కలేం లేవు! అసలీ వూరు ఆచారాలే లేవు! అందుకే నాకు భయమేస్తుంది ఈవూరు వొద్దామనుకుంటే!" అంది రామాయమ్మ కన్నీరుగా.

"ఏమిటే అమ్మా భయం వేస్తున్న దంటున్నావే? అప్పుడే యింటిమీద కాలి కుళ్ళిందా ఏం? నీతో యిదే చావు! వచ్చినప్పట్నుంచీ యిల్లూ యిల్లూ అంటావు! యిక్కడలేని కంగారం అక్కడమటుకేం వుందమ్మా! వుండు పానకాలా! అయ్యగారి బట్టలు కూడా వేస్తాను. చూశావా పానకాలూ? మా అమ్మ ఎప్పుడూ ఇంతే" అంది వంటింటి పొగలోంచి బయటపడి తెప్పదిల్లుకుంటూ వచ్చిన సుందరమ్మ.

"ఏమోనమ్మ! మీ వూరి చాకళ్ళ పేర్లు జ్ఞాపకం పెట్టుకుంటం నాతరం కాకుండా వుంది! నిన్న మొన్న దూరాయనగారి భాగ్యగావాలు వచ్చింది. [illegible]యినా!" అంది రామాయమ్మ కుంభావణ తిరిగివారిన పెద్దా.

"ఏం లేదండి సుందరమ్మగారూ. అందరు పిల్చే పేరుంది గందా ఆ పేరు పెట్టి పిలవమంటున్నా. మరింకేం లేదు లెండి" అన్నాడు పానకాలు పక్క చూపులు చూస్తూ.

"మా అమ్మ మాటలు పట్టించుకోకు పానకాలూ, పెద్దతనం వచ్చింది. అన్నట్టు ఇవ్వాళే నీ పెళ్ళాం అలివేలు రాలేదేం పానకాలూ? యీ స్త్రీబట్టలు వేయిం దుకు వెళ్తానంటే?" అంది సుందరమ్మ

"అకోంటో సుందరమ్మగారూ మొన్న చేస్తానంటి కదుపులో ఏంటో తిప్పుతున్నదంటున్నదీ! నిన్న రేత్తిరి కంకుసార్లు వాంతులెల్లినై! ఎకాంగా వుందని యింటో కదలకుండా పండు కుంది. అదేం సెయ్యగదండీ సుందరమ్మగారూ?" అన్నాడు పానకాలు వొక్కసారి పెళ్ళాన్ని తల్చుకుని కీరుకారిపోతూ.

"ఇంకేం! నెల తప్పింది కావాలట్నా! యీవిషయాలన్నీ నీకేం తెలుస్తుందిలే పాపం! ఈసారన్నా కాస్త జాగ్రత్తపడండి, పానకాలూ. పాపం దానికిముందుసార్లు కదుపు పోయిందే అమ్మా." అంది సుందరమ్మ పానుభూతితో.

"అయ్యొబ్బర్నా! పని పాటలు చేసుకుంటూ పిడికాళ్లల్లే వుంటారు వీళ్ళకికూడాకదుపులుపోతేయిటే సుందరమ్మా? ఎంత చిత్రం! వొంట్లో ఏమన్నా జబ్బులున్నయ్యేమో పాపం!" అంది రామాయమ్మ నిట్టూరుస్తూ.

"ఈ కోజుల్లో జబ్బులకేం కొదువ లెండి రామాయమ్మగారూ! యీమాసిన బట్టలన్ని జబ్బులన్నయ్ పూరంతా, మరిమరుమట్టుకు రాపంటుండీ?" అన్నాడు పానకాలు రామాయమ్మ ధోరణిని అనుమానిస్తూ.

"అవుస్లే పాపం! నువ్వు ఏమో అనుకున్నాగానీ—" అంటున్న రామాయమ్మ మాటల్ని సుందరమ్మ పెడగ నివ్వలేదు.

"పోనీవే అమ్మా, అందరి కష్టాలూ మనం అనుస్తామా తీరుస్తామా—ఏదో పాపం అనుకుంటం తప్ప! ఏమోలే పానకాలూ యీసారన్నా ఓ పని కందు మీ కడుపున పుట్టే అదే మాకు సంతోషం" అంది సుందరమ్మ.

"చల్లని మాటన్నారు సుందరమ్మ గారూ, అదే పదేలు! ఎనకమా ఆడది సువ్వకునుల్లే ఎట్టుండేదో మీకు తెలవదంటండి సుందరమ్మ గారూ! మరా సలిజరం పట్టుకున్నప్పుడు ఆ డాబుసరు ఏంలో బిల్లిచ్చాడు! సలిజరమైతే నిలబడింది గాని అప్పుట్నించే యిదిగో యీ జబ్బు పట్టుకుంది! తుమ్మను దింపి మొద్దు సెత్తుకున్నట్టయిందండి మా పని సుందరమ్మగారూ! యీ పాలి ఏమైనాసరే నని, అమాశాళ్లగారి వైద్యికం చేయిస్తుండా. మరా ఏడుకొండలు ఎంకచేసన్నదయ పట్టుంటదో! దబ్బున బట్ట లెయ్యండి సుందరమ్మగారూ యియాల దబ్బున యింటి కెల్లాల!"

బరువుగా పెద్ద పెద్ద అంగలేసుకుంటూ రెండు పెద్ద మూటల్తో, చాకలి చేసున్న కొండకూరా సుబ్బడా చాకిరేవు చేసుకున్నాడు పానకాలు.

రేవుతో పంచి పంచి గొంతుల్తో, రామయ్యా, ఓ రామయ్యా, రంగయ్యా రంగయ్యా-టుర్-అంటూ తమ కష్టం సరుసుపోయి లకు ప్రకారం పదాలు పాడుతూ తమ శ్రమ పండట్లో మునిగి పోయి వున్నారు చాకిపనివారు. తనకు ముందరే వచ్చి రేవులో పని చేసుకుంటున్న తోటి వారిని ఓసారి కలియ చూసి, తన బండమీద బరువు దింపుకున్నాడు పానకాలు.

"ఏం పానకాలన్నా! [illegible] లొదినకు వాంతులెల్లన్నయ్యంట నిజమేనా?" అడిగింది పక్కబండ దగ్గర్న కనకాలు పెళ్ళాం కాసులు.

"ఏం కాసులూ, యీ యవారం నీదాగ్గూడా వొచ్చిందీ? దాని కేమో రెండుసార్లు వాంతులెల్లన్యాయే లేనో అప్పుడే వూరంతా గప్పుకుంటే? పంగ తేందో మీ ఒదిన్నే అడిగి తెలుసుకోరాదూ?" అన్నాడు పానకాలు నిగ్గుతో నవ్వుకుంటూ.

"ఓ ఈరమ్మత్తా, ఓ వాగం పిన్నీ, ఓ గురవాయి మావా, ఓ మారిగా రాండి రాండి మా ఆలికి లొదినకు సెలదప్పిందంట రాండి రాండి!" అనుచింది కాసులు, రేవు గిరుకుమ కేట్టు.

ముందు గురవయ మావొచ్చాడు. ఆతరువాత ఈరమ్మత్త వొచ్చింది, ఆపైన నాలంపిన్నీ—కాసేట్లో ముఖ్యులైన చాకలి పెద్దలంతా పానకాల్ని చుట్టుకున్నారు.

"ఏరా? నిజమేనంట్రా పానకాలూ?" అడిగాడు గురవయమామ.

"నిన్న రేత్తిరి మా ముసల్ది చెప్పింది అలివేలుకు నిజంగానే సెలదప్పిందని!" అంది ఈరమ్మత్త.

"ఈసారన్నా కాత్తె బద్రంగా వుండయ్యా. పానకాలూ! మంగులు కాత్తె గట్టిగా యిప్పిచ్చు!" అంది నాగంపిన్ని.

"మూడుసార్లనంగా కదుపుపోయె! యింకేమన్నా వుండనా అడగూరుకూ? కోడుగుడ్డు సాన యిప్పియ్యరా పానకాలూ, వొల్లు గొట్టిపడ్తది!" అంది ఈరమ్మత్త.

"ఆవుపాలల్లో అదేందో లేగ్యం కలిపిస్తారంట, ఆ ఆళార్లయ్యను కనుక్కోరాదంట్రా పానకాలూ?" అన్నాడు సూరిగాడు.

"దాన్ని కొన్నాలు ముట్టబోకురా పానకాలూ; ఆనక ఏం అనుకుంటే ఏం నారదకం!" అంది నాగంపిన్ని.

"అమ్మోరికి మొక్కుకున్నా వంట్రా పానకాలూ?" అంది ఈరమ్మత్త.

"ఏమ కొండల ఎంకటేశ్వర్లుగూడా మొక్కున్నా" అన్నాడు పానకాలు వూపిరి తెచ్చుకుంటూ.

♦ ♦ ♦

ఏడాది గడిచింది. ఓ మంచిరోజున పూరిజనం చూస్తుండగా బరువైన చాకి మూటల్తోపాటు గుండంటి కాసులు సెల్ల పిల్లవాడి బరువుకూడా అదనంగా వంకి వెత్తుకుని తీగా చాకిరేవు చేరాడు అలివేలూ, పానకాలు.

"ఒరేయ నిన్న పానకాలూ? మీ అయ్య చాకిబండను యిప్పుడే పూడ బెట్టుకుంటాకెట్టా?" అంది కాసులు పానకాలు కొడుకు బుగ్గలు వొత్తుతూ.

"అబ్బ పూరుకోవే కాసులూ! చూడు బుగ్గలెట్టా ఎగ్రలడ్డయ్యో?" అంది అలివేలు పసిపిల్ల తల్లల్లే.

"అబ్బో! యిప్పుట్నించే కొడుకు మీద ఈగవాల్నిచ్చేట్టు లేదే తల్లా! అయితే రేపిదు పెద్దోడైనాక ఈడికి నాకి మాటకూడా నువు పెత్తావో లేదో అదీ చూస్తాలే!" అంది కాసులు మాతి విరుస్తూ.

"ఏరా? మీ అయ్య బట్టలుతికి పెడ్తావా అమ్మ బట్టలుతికి పెడ్తావా? సెప్పవేంరా బోసిసచ్చీ?" అంది ఈరమ్మత్త పిల్లవాడి మెహంలో మెహం పెడ్తూ.

"ఆడిసెవులో యిప్పట్నించీ దేనికే సరిసిన బట్టలూ, మురికి నీలా మారి పోస్తారూ? పదండా తలకూ యీఆడ జవానికేం పన్లా! ఏరా బల్లోడా? ఏరాటికిరా నవుతుండావూ? ఛీ ఛీ!" అంటూ మడ్డట పడ్డాడు గురవయ మావ పిల్లవాడి పాల పెదిమెల్ని పట్టగా వొత్తుతూ.

"అ ఆఁ! యీ గురవయ మావ మనపానకాలు కొడుక్కు కలకచేదు పని కాలీసేసి పెట్టేట్టుండే!" అంది కాసులు పగలబడి నవ్వుతూ.

"కలకేరవుతాడో కండట్రవుతాడో ఎవరికి తెలుసుద్దీ, కాలం కలిసిరావాలి గాని! అయినోరంతా యీ డన్నా మొగాన గీత గీసుకు అయినారంటే కాసులా? ఒరేయ పానకాలూ? యిదిగో యిప్పుడే సెబుతున్నా! నీకాడేవన్నా సరుకుంటే యీడ్డీ చాకి బండల సాయలకు రాగీమాకి—ఆనకి నువు ఏమనుకున్నా సరే." అన్నాడు గురవయ మావ, దూరం చూసినట్టు.

"మా బాబును బల్లోళ్ళు ఏపిస్తా!" అన్నాడు పానకాలు, లోపల ఏదో సెట్టినట్టు.

♦ ♦ ♦

ఎవరో తోస్తున్నట్టు కళ్ళి అయిదో ఏట దుకుసు [illegible] బడి పిల్లలకు పప్పులూ బెల్లాలు పంచిపెట్టాడు పానకాలు.

"ఈ అబ్బాయి ఎవర్రోయ్, నల్లగా నేరేడుపండల్లే?" అన్నాడో బడి పిల్లవాడు పక్కబడి సిల్లవాణ్ణి, పప్పు, బెల్లం నములుతూ.

"మన బట్టలుతికే ఆచాకలి పానకాలు కొడుకే నట్రా!" అన్నాడా పిల్లవాడు పానకాలు పిసేట్టు.

ఆనాడంతా పానకాలు వొళ్ళు గాగ్గాటిపట్టయి, జ్వరం తగిల్నట్లయింది.

♦ ♦ ♦

"అలివేలూ? ఓ అలివేలూ? యిల్లంతా చూసినా ఎక్కడా అగుపడకేం యీ అలివేలూ? అదేమిటే అలివేలూ యింటోనే కూరుని మాట్లాడవేమి? ఏంకోపిత్తుండావే ఆ జాలిసూరుని? ఏందమ్మోస్ కాయితాలు బొత్తిపెడ్తుండావు?" అంది మాడా వుడేగా వొచ్చిన దూరపు యింటి గుగ్గమ్మ, అలివేలు కాపికి పట్టుకుంటూ.

"పిల్లోడికి పుస్తకంకుట్టి పెడ్తుం డాలే. ఏం దురగమ్మక్కా ఎంతకో అడావుడిగా వచ్చావు. ఏంటి కతి? కూకో." అంది అలివేలు.

కూకుంటే చాకేవ కదుపుద్దమ్మోవ్ శివుడి గుడి కాడికి దోసకాయల బండొచ్చిందని ఆరంమ్మ సెబుతేమా నీవుకూడా వస్తావేమోనని యిటాగా లగెస్తుకొచ్చా. అన్నట్టు నీ కొడుకు బాగా సదువుతుండాడంటగా? ఇప్పుడెన్నో కళాసూ?" అంది గుగ్గమ్మ.

"అదేందో సెంట్రీ పాసమంట!" అంది అలివేలు తడువుకుంటూ.

"అబ్బో! సాబాదాకా వచ్చాడన్న మాట! ఎనక మాయిద్దరు పిల్లల్నీ బల్లా ఏపిస్తానంటే మీబావ కంగాయినీపిచ్చు కోలేదుగా! అయినా యీ సదువులు మనకేంకేస్తయ్యో తెలవన్నా తెలవదు గందా! ఏమోనమ్మ ఎవన్నడిగినా సాకలాళ్లకు సదువెందుకంటుంటారు!—అదిగో పానకాలు బావ రానే వొచ్చాడు, యిగ నువేం కనుల్తా? ఎల్లాస్తా అలివేలా—" అంటూ పానకాల్ని ఓసారు చూసి చల్లగా వెళ్లింది గుగ్గమ్మ.

"పిడేడీ? యింటి కొచ్చాడా?" అనడిగాడు పానకాలు, బిగతీసుకుపోయిన గొంతుతో.

"యింకా రాలేదు—ఏం? ఏమన్నా జరిగిందా?" అంది అలివేలు, పానకాలు వాలకానికి జంకిపోతో.

గురవయ మావా, ఈరమ్మత్తా ఏంతమా పులు చూస్తూ లోపలి కొచ్చారు.

"ఎంత పని జరిగిందో చూశావా పానకాలూ?" అన్నాడు గురవయ మావ, చెమట తుడ్చుకుంటూ.

"ఆ సూరయ్యగారింటి కాణ్ణుంచి యిప్పుడే వొస్తుండా. వీ డెంత పని చేశాడు! వూళ్ళో తలెత్తుకు తిరక్కుండా చేశాడు!" అంటూ కుప్పన కూలిపొయ్యాడు పానకాలు.

"ఏంటయ్యా? ఏం జరిగింది? నువన్నా చెప్పు మావా—?" అంది అలివేలు భయంతో.

"ఈ పిల్లోడు" కాస్తా ఆ సూరయ్య గారి ఒక్క కొడుకు పక్కూడగొట్టాడ! ఆ అబ్బాయి మాతంతా నీల్లిపోయి పైపట్లు బాలుగూడినై! అండుట్టో సూరయ్యగారు తలంపుకుంటే ఎంత పనైనా జేస్తాడు!" అన్నాడు గురవయ మావ.

"అయ్యో బగవంతుడా!" అని మూలిగింది అలివేలు.

"వుస్తిపున్నానికి ఎందుకు కొడ్డా రయ్యా ఏ పిల్లో డైతే మటుకూ? ఆ సూరయ్యగారి పిల్లోడు వీస్నేం మాటలన్నాడో, ఏం తిట్టాడో నిజం ఎవురికి తెలుసుద్దీ? పిల్లలు పిల్లలు తగువాడుకుంటే ఏ పురుమటు శేం జేస్తారూ?" అంది ఈరమ్మత్త.

"ఈజే మారాజు కొడుకని అంత లావాసామి కొడుకును కొట్టాడూ? నీ పుటకెంతా నువెంత? వూళ్లో పెద్ద మడుసులు ఎన్నెన్ని మాటలన్నా నిన్న బళ్ళో చేరిపి స్తిమి! సివరకి యిట్టాగా మాట నిలబెట్టం? ఆ సూరయ్యగా రబ్బాయి వూళ్ళో పదిమందితో చెబు తుంటేయిన్నా. పేన్సలి అడుగుతే యియ్యలేదని బడొదిలి పెట్టినాక బయట పట్టుకుని మాతిమీన పెడీపెడీ కొట్టా డంట! యీడు మన కడుపున నెడ పుట్టాడు! అసలేడీపీడూ?" అన్నాడు పానకాలు కళ్ళు పెద్దవిచేస్తూ.

"లొంగర పడమాకరా పానకాలూ, అసలు జరిగిన సంగతేందో నీకు సరీగా తెలువదు. నేను విశారించి కనుక్కున్నాగా! మన పిల్లోడు సాకలిపిల్లోడు గనక ఆ సూరయ్యగా రబ్బాయికి సులకకైందట. యీ రిద్దరికి ఎనక సావాసాల్లు కీసులాటలు జరిగినయ్యంట. మనోడు సాకలోడు గనక తిన్న దెబ్బలన్నీ తిన్నట్టే కిక్కురు మనకుండా కూకునేవోడు, యిదిగో యీవారం యియాళ యిట్టా అడ్డం తిరిగింది! యీడు ఆ సూరయ్యగా రబ్బాయిని పేన్సలి అడిగిన మాటైతే నిజమే! పోరా సాకలోడా నీ కెవడిస్తాడూ! అన్నాడంట ఆ యబ్బాయి! అడి వొనిలి జెట్టెనాక! యిందాక ఏమన్నావు' మళ్లీ అన్నాడంట మనబ్బాయి. ఆపిల్లోడుఅప్పుడన్నా ఊరుకోకూడదూ యీడి యవాగంచూసి? మళ్లీ 'మాయరా సాకలోడా!" అన్నాడంట! అమైన మూతిమీన ఒక్కటి పీకాడంట ఆ పిల్లోడి మూతెంట రకతం చిల్‌చిల్ మనేతలికి యీడికి అదురుబుట్టి లగెత్తా డంట! నేనెల్లి ఎతుకుతే ఆ తాటి తోపులో దాంతునున్నాడు." రహస్యం పూసగుచ్చినట్టు చెప్పాడు గురవయ మావ.

"బడిపంతులు అగుపించి అబ్బాయిని బళ్ళోకి పంపిస్తే యింకి మాటదక్కుద న్నాడు. ఆ సూరయ్యగారు వూళ్ళో లేడు. ఆయనొస్తే యింకేం అరుస్తాడో? ఎంతన్నా యం, ఎంతన్నా యం!" అంటూ నోట్లో పైపంచ కుక్కుకున్నాడు పానకాలు.

ఇంతలో తలగుడ్డ చుట్టుకుని, కిర్రు చెప్పుల్తో ఓ రైతు గబగబ లోపలకు వచ్చి.

"ఇదిగో పానకాలయ్యోవ్? మీ పిల్లోడు మాకు ఆనిబంపెద్ద కాలవ గెట్టుమీద అగుపించి, నేను యింతో సోట చదువుకుంటాని కెల్తున్నా, మా అయ్యోళ్ళతో చెప్పు, ఆ నిమళ్లీ మాటినిపిచ్చుకోకుండా లగెస్తుకెల్లాడు" అంటూ రొప్పుతూ చెప్పేసి, ఒక్క క్షణం పానకాలూ, అలివేలూ, గురవయమావా, ఈరమ్మత్త మొహాలు చూసి అట్లాగే నిలబడి పోతూ "ఏం పానకాలూ? ఏం? ఏం జరిగిందేం?" అనడిగాడు.

రత్నపురుషవేదం

(WITH CALCIUM & GOLD)

సువర్ణము మొదలగు భస్మములు చేర్చబడినవి. నిక్కాక, నిస్సత్తువ, కుళ్లనట్టము, అతిమూత్రము, అత్యుష్ణము గుండెదడ, కాళ్ళు తీపులు మొదలగు సమస్త మేహములు హరించి బలమును, కాంతిని, నరముల పటుత్వము, అపరిమిత ధాతుపుష్టి నిచ్చును. అనేక యోగ్యతా పత్రములు గలవు.

20 మి డబ్బిరు. 3-12 0 పోస్టేజి 1-0-0

అడ్వాన్సుగా పంపవలెను.

ఇండియన్ మెడిసిన్ హౌస్,

లక్ష్మీటాకీస్ రోడ్డు - విజయవాడ-2.

బిచ్చగాడు మృత్తికా శిల్పము

చిత్రకళ : లింగాధర్

ఎహరన్‌బర్గ్ సాహిత్యవ్యాసాలు:

కావ్యరచనలో రచయితలవ లంబించవలసిన పద్ధతులు

ఉద్విగ్నత, వాస్తవికత, శిల్పదృష్టిలేని రచయితలు

వాస్తవిక జీవిత చిత్రణ, కళావైదగ్ధత, ఉద్వేగాదులు లేనిదే ఉత్తమ కళ ఆవిర్భవించదనీ, రచయిత దేనిపైబడితే దానిపై ఎనర్జిపైబడితే వారిపై వ్రాయ లేదనీ, ఇల్యా ఎహ్రెన్‌బర్గు తన సాహిత్యవ్యాసంలో స్పష్టంచేస్తున్నారు.

మనకళ్ళముందరే సమాజం మారుతున్న కాలంలో, చాలా త్వరితగతిని ప్రజలు అభివృద్ధిచెందుతున్న కాలంలో, మనం నిరసించుతున్నాం. అయితే ప్రజలంతా ఒకేవేగంతో లేక ఒకేవిధంగా అభివృద్ధిచెందరు. అందుచేతనే, భావవైరుధ్యాల (Spiritual Contradictions) మధ్యగిడ్డు తెలియని రచయిత తన పాత్రల ప్రవర్తనను తప్పుగా చిత్రించుతాడు. అలాంటి రచయిత తప్పులను బయటకు తీసుకురావాలి. కోర్టు విచారణలాంటి రుచిమాపించే విమర్శనాత్మక వ్యాసాలు లేకుండానే ఇది సాధ్యమవుతుందని, మార్క్సిస్టు ప్రామాణిక గ్రంథాలు (క్లాసిక్స్) మనకు తెలియజేశాయి.

సాహిత్య విమర్శకులు, రచయితల మధ్యగిడ్డు పొరబాట్లనుకూడా బయట పెట్టాలి. ఉదాహరణకు ఒక రచయిత గ్రంథంలో పాత్రలప్రవర్తన చాలాబాగా వివరించబడినా, ఆ పాత్రలు సజీవంగా వుండవు. అలాంటి పొరపాట్లను బయట పెట్టాలి. తాను వ్రాసేగ్రంథం తనలో ఒక పరిపూర్ణ భాగం అని రచయిత భావించని పుస్తకాలు, నవరచనకు ప్రసవవేదనలాంటి శ్రమను పడని పుస్తకాలు, రచయిత ఉద్దేశ్యాలు ఎంత సదుద్దేశ్యాలయి నప్పటికి కూడా—సాధారణంగా అవి చాలా తిక్కుపనకం పుస్తకాలవుతాయి.

అలాంటి రచయితకు తన పాత్రలతో పరిచయమూవుండదు. వాటిని అర్థంచేసుకోలేదు. సృజనాత్మక రచనయొక్క మనస్తత్వం తెలిసివుంటే, విమర్శకులు అరని అపజయాలను విశదపరచడానికి అవకాశం వుంటుంది.

రచయిత దేనిపైబడితే దానిపైన ఎవరిపైబడితే వారిపైన వ్రాయలేదు. విషయాన్ని ఎన్నుకోడంలోను, పాత్రలను ఎన్నుకోడంలోను ప్రతి రచయితకూ ఒక పరిమితి వుంది. ప్రతి రచయితకూ, అతడెంత పెద్దవాడైనా, కొన్ని అడ్డుగోడ లున్నాయి. ఒక నవలారచయితే, తాను నివసించే సమాజంచేత నడుపబడతాడు. ఈ విషయం అందరికీ తెలిసినదే. కాని రచయిత స్వీయ చరిత్రచేత, తన అనుభవం, తన ప్రవర్తన చేతకూడా ప్రభావితుడై నిశ్చయింపబడి తన రచన సాగించుతాడు.

ఒకరి ఆజ్ఞానుసారం రచయితలు వ్రాయలేరు.

మన నవలలు, చిన్న కథలు కొన్ని పాఠకునిలో ఉపేక్షాభావం కలుగచేస్తున్నాయని లెనిన్‌గ్రాడ్ ఇంజనీరు వ్రాసిన విషయం నిజమే. శిల్పం సరిగా లేనందున ఇలాంటి భావం కల్గుతోందని విమర్శకులంటారు. కాని ఇందుకు కారణం మరోచోట వుందని నా భావం.

పాఠకుని ఉద్విగ్నపరచే రచయితలు మనకున్నారు. దాదాపు వారంతా మంచి శిల్పులే. పాఠకుని కదల్చని రచనలు కూడా కొన్ని వున్నాయి. వాటిలో తప్పనిసరిగా శిల్పం లోపించిందని అనడానికి వీలు లేదు. గత పదేండ్ల లోను మన రచయితల శిల్పం పెరిగింది. యుద్ధానికి పూర్వం కంటె మామూలు నవల లేక కథ పూర్వంకన్నా ఎక్కువ స్థాయి కలిగి వుంది.

ఒకసారి, విప్లవానికి పూర్వపు పత్రికల పైళ్ళను తిరగేస్తున్నాను. "రస్కోయి బొగాట్‌స్ట్వో" (Russian Riches "రష్యా సంపద") "జర్నల్ ఫ్ల్యా వెక్" (Magazine for all "అందరి పత్రిక") "సాక్రెమెన్నీ మిర్" ("Modern World" —"అధునిక ప్రపంచం") మొదలైన పత్రికలను తిరగ వేస్తున్నాను. ఆరోజుల్లో చెకోవ్, గోర్కీ, బ్లాక్ మొదలైన వారు రాస్తూ వుండేవారు. వారితోపాటు డజన్లకొద్ది మామూలు నవలా రచయితలు, కవులూ వ్రాసినవి ప్రచురించబడినాయి. వీరి రచనలు చాలా నిస్సారంగాను మోటుగాను వున్నాయి. వారి రచనలతో నేటిసాధారణ సోవియటు రచయిత రచనలను పోల్చిచూస్తే, ఇప్పటి మన రచయితలే బాగా వ్రాస్తున్నారని చెప్పాలి.

కొన్ని పుస్తకాలు చప్పగా వున్నాయని లెనిన్‌గ్రాడ్ ఇంజనీర్ భావించడానికి కారణం వాటిలో శిల్పం లోపించడంవల్ల కాదు. నిజానికి అదొక్కటే కారణం కాదు.

బాగా వ్రాయడం ఎలా అని ప్రశ్నించినప్పుడు లియో టాల్‌స్టాయి చాలా విలువైనసలహాలు రాసిచ్చాడు: (1) నీకే అభిరుచి కల్గిందని వాటిని గురించి వ్రాయబోకు. (2) పుస్తకం వ్రాయాలని నీకు ఉద్దేశం తొడిపిడా, నీవు తప్పనిసరిగా దానిని వ్రాసితీరాలి అన్నభావం నీలో తీక్షతగా, అసలు వ్రాయడమే మానివేయి.

(మిగతా 6వ పేజీలో)

సోవియట్ కార్మికులకు వైద్య సౌకర్యాలు

ఆరోగ్యాభివృద్ధికి వైద్య సంస్థల నిరంతర కృషి

సోవియటు రష్యాలో ప్రజల ఆరోగ్యం కాపాడడానికి ప్రతి ఫ్యాక్టరీలోను, మిల్లులోను, గనిలోను, విద్యుచ్ఛక్తి కేంద్రంలోను, పెద్ద పొలాలలోనూ, వైద్యసంస్థలు వున్నాయి. ఈ సంస్థలలో పనిచేసేవారు, ఆయా ప్రాంతాల కార్మికుల ఆరోగ్యమును గురించి శ్రద్ధతీసుకుంటారు.

ఉదాహరణకు: యూరల్స్ యంత్రనిర్మాణ కర్మాగారంలో 800 మంది వైద్యులు, 700 మంది పనివాళ్లూ వున్నారు. వీరు కార్మికులలో వైద్యవిషయిక విద్యను ప్రచారం చేస్తూ వుంటారు. ప్రథమ చికిత్స కేంద్రాలు, వైద్య సంస్థలు ఎన్నో వున్నాయి. ఎక్స్‌రేర్ గదులు, లేబరేటరీలు తదితర సౌకర్యాలు యిందులో కలుగచేయబడ్డాయి. అదేవిధంగా తమ కెంటు బట్టల మిల్లులలోవున్న వైద్య సంస్థలలో కృషిచేస్తున్న డాక్టర్లు 1000. వీరుకాక అనేకమంది నర్సులు వున్నారు.

ఆధునిక యంత్రాలు, సాధనాలు యిందులో అమర్చబడ్డాయి. ఇదే విధంగా మిగిలిన ప్రదేశాలలో వైద్య సంస్థలు దక్షతతో నడపబడుతున్నాయి.

ఆరోగ్యాభివృద్ధికి సౌకర్యాలు

వైద్య సౌకర్యానికి కార్మికులు యేమీ చెల్లించనక్కరలేదు. ఉచితంగానే ప్రభుత్వ ఖర్చులతోనే సోవియటు రష్యాలో వైద్య సౌకర్యం కలుగ చేయబడుతుంది. ఇందుకోసం ప్రభుత్వం ఎంతో ధనాన్ని కేటాయించింది. 1951 లో ప్రజా ఆరోగ్యం కోసం 2500 కోట్ల రూబుళ్ళను ప్రత్యేకించింది.

కేవలం జబ్బుపడ్డప్పుడు మాత్రమే కాకుండా యీ వైద్యసంస్థలు నిరంతరమూ ఆరోగ్యాభివృద్ధికోసం కృషిచేస్తూ వుంటుంది. కార్మికులకుపదా ఇవి తమ సహాయాన్ని అందజేస్తూ వుంటాయి. అందుకోసం ప్రత్యేకం శారీరక వ్యాయామ శిక్షణను నిర్వహిస్తాయి. కార్మికుల ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పరీక్షించి వైద్యులు తగు జాగ్రత్తలను తీసుకొంటారు. కార్మికుల నివాస స్థలాలలో పరిశుభ్రతకోసం అవసరమైన జాగ్రత్తలను గైకొంటూ వుంటారు. అవసరమయిన కార్మికులకు శానిటోరియంకు పంపిస్తూ, ఆ ఏర్పాటులన్నీ యీ వైద్య సంస్థలే చేస్తాయి. ఈ శానిటోరియంలో ఆయాఖర్చులలో 80% మాత్రమే తీసుకుని, మిగిలిన ఖర్చును సాంఘిక భీమా నిధులనుంచి భరిస్తారు. సాధారణంగా శానిటోరియం ఖర్చులు కార్మికులకు వుండనే వుండవు. వాటిని ప్రభుత్వమే భరిస్తుంది. కాలాలోట్లు రాత్రి పేళలు పనిచేసే శానిటోరియంలు కలవు. కార్మికులు తమ వృత్తిని మానకుండానే ఇక్కడ తగు చికిత్సపొందుతూ వుండవచ్చును. తన పని అయిపోగానే రాత్రి వేళల కార్మికులు యీ శానిటోరియములకు వచ్చి వైద్య నిపుణులచేత పరీక్షచేయించుకుంటాడు. మందులూ, ఆహారమూ అతనికి ఉచితంగా యీయబడతాయి.

కార్మికులతోనే సహవాసంలో ఎంతో జాగ్రత్త తీసుకోబడ గుంది. ప్రత్యేకం భోజనాలలు యీ శానిటోరియంలో వుంటాయి. వైద్యులు దగ్గరవుండి వంటపదార్థాలనువండిస్తారు.

సోవియటు రష్యాలో యీ వైద్య సంస్థల సంఖ్య యింకా పెరుగుతున్నది. ఆయుప్రమాణాలలోను శానిటోరియములలోనూ హెచ్చుగుండిని దీర్చుకుంటున్నారు. ఏన్నో ఏళ్ళుట్లు జీయబడుతున్నాయి. 52 లోవున్న వాటికంటె 58 లో అప్పుడు మాతా శిశు గృహాలు 60000 హెచ్చాయి. 11000 మంది వైద్యులు అదనంగా పని చేస్తున్నారు.

తుషార్

వనస్పతి

పాలకవర్గాల దారుణకృత్యాలకు ఎర అవుతున్న అమెరికాలోని లక్షలాది నీగ్రో ప్రజల దుర్భర జీవితం

సామాన్య మానవహక్కుల తృణీకరణ: బాంబులతో నీగ్రో కుటుంబాల సంహారం

నేటి అమెరికను ప్రభుత్వ దుష్టపరిపాలన క్రింద నీగ్రో ప్రజలు తీవ్ర అవమానాలకు గురిఅవుతున్నారు. శాసనసభలలో ప్రాతినిధ్యంలేక, విద్యాది సౌకర్యాలులేక బాధలు పడడమేకాక, పాలకవర్గాల అకృత్యాలకు నీగ్రోల జీవితం ఎర అవుతున్నది. సామాన్య మానవహక్కులను తృణీకరించడమే కాక దొంగచాటున అమెరికనులు నీగ్రోల గృహాలపై బాంబులువేసి వారి కుటుంబాలను సర్వనాశనం చేస్తున్నారని, గత సంవత్సరం అమెరికాలో పర్యటించి వచ్చిన సర్వెంటాఫ్ యిండియా సొసైటీ -సభ్యులు శ్రీ లక్ష్మీనారాయణరావు గారు తమ పర్యటనానుభవాలను యీ వ్యాసంలో తెలుపుతున్నారు.

ఈ నాటికి కూడా అమెరికాలో దక్షిణమునగల 17 రాష్ట్రములలో రంగు జాతులవారు అనేకమైన అవమానాలకు బాధలకు గురి అవుతున్నారు. ఈ అమానుషత్వాలు చట్టబద్ధమైనవికూడాను. ఆ చట్టములెంత క్రూరములో ఊహించుకొనుటకు కొన్ని నిదర్శనములు చూస్తే చాలును.

రంగువివక్ష

రైలురోడ్డు స్టేషన్లవద్దను, బస్ స్టేషన్లవద్దను వెయిటింగు రూములు, పాయఖానాలు, మాత్రవిసర్జన ప్రదేశములు నల్లవాళ్ళకు వేరుగను తెల్లవాళ్ళకు వేరుగను ఈనాటికీ వున్నాయి. కడకు రైలు, బస్సు స్టేషన్లవద్ద టికెట్లు కొనడానికికూడ నల్లవాళ్ళకు వేరే కిటికి తెల్లవాళ్ళకు వేరే కిటికీలు! గడచిన యేడు రోజుల విదు మాసములు అమెరికాలో, ముఖ్యముగా దక్షిణ రాష్ట్రములలో, విశేషముగ సంచరించిన పుడు ఎక్కడ చూచినా జాతీ నలుపు తెలుపుల నోటీసు బోర్డులు అగుపడుతూ, జుగుప్సను భయమును కలుగజేసేవి. ప్రజాసామ్య పరిపాలనగల దేశాల్లో అగ్రగణ్యులమని విఱ్ఱవీగే అమెరికనుల దేశములోనే కడకీ వర్ణ విభేదము ఎంతతున్నముగవుందో ఊహించలేం. మంచి నీళ్ళు త్రాగుటకు అమెరికాలో ఒక విధమైన ఫౌంటన్లు విగవిగ వుంటాయి. ఆ ఫౌంటన్ల వద్దకూడ నలుపు తెలుపు భేదములను చూపు నోటీసులు వున్నాయి.

గడచిన జూన్ నెల ఆరంభములో నేడు అలజామా రాష్ట్ర ముఖ్యపట్టణమైన మాంట్‌గోమరీ నగరానికి పోతూవున్నప్పుడు గమనించిన ఒక్క విషయము నన్ను ఎంతో బాధించింది. మోటారు కార్లను పార్కుచేయుటకు మహాకష్టమనుభవించు అమెరికన్ నగరవాసులకు వుపయోగకరముగా నగరాల బయట డ్రైవ్ ఇన్ ఫియేటర్లని వుండాయి. అక్కడ హోలు వుండదు. తెరమాత్రముంటుంది. బయలులో, ప్రజలు తమ తమ కార్లలోనే కూర్చొని సినిమా చూడవచ్చును. అట్టి బయలు నాటకశాలలుకూడ, నల్లవాళ్ళకు వేరు తెల్లవాళ్ళకువేరు! తమ కార్లలోనే కూర్చొన్నవారు యితర కార్లలోవుండే తెల్లదేవతలకు నీగ్రోలగాలి తగలకూడదు!

ఈ 77 దక్షిణ రాష్ట్రాలలో బస్సు ప్రయాణము చేయబలంటే రంగు జాతులవాళ్ళంతా ప్రత్యేకంగా వెనుకనే కూర్చోవలెను. బస్సుఎక్కగానేమనకొక పెద్దనోటీసు అగుపడుతుంది. తెల్లవాళ్లు ముందు నుంచీ, రంగుజాతులవారు వెనుక నుంచి కూర్చోవలెను అని స్పష్టముగ వ్రాయబడి వుంటుంది. ఓటు చేయు అధికారము, పెండ్లిచేసుకొను హక్కు యోగ్యతకు తగిన ఉద్యోగము సంపాదించుటకు అవకాశములకు చట్టబద్ధముగా చట్టముయొక్క అవసరము లేకుండానూ అనేకమైన ఇబ్బందులు యీనాటికీ వున్నాయి. పాఠశాలలు, కళాశాలలు నల్లవారికి తెల్లవారికి వేరు వేరుగ వున్నాయి.

బాంబులతో హత్య

లించింగ్ అనగా సభీరంగా కాల్చివేయుట పోయినది. కాని అంతకంటే కారుణ్యమైన ఒకవారుణం యిప్పుడు నీగ్రోలను బాధిస్తోంది. అది హైట్-బాంబింగ్, అంటే కిటికీలగుండ అమెరికనులు నీగ్రోల ఇంటిమీద బాంబువేసి నీగ్రోకుటుంబాన్ని, గృహాన్నీ, సర్వనాశనము చేసిపోతారు. ఈలాంటి బాంబు కేసులు గడచిన రెండేండ్లలో దాదాపు ఇరవైదాకా జరిగాయి.

అధికారమంతా అమెరికనులదే

మనదేశంలో జిల్లాలమాదిరి, అమెరికాలో కౌంటీ వుండును. అయితే కౌంటీ జిల్లాకంటే చాల చిన్నది. కాని స్థానిక పరిపాలన అంతా కౌంటీ కమిటీలమీద ఆధారపడి వున్నది. దక్షిణరాష్ట్రములలో, కడకు నీగ్రోలే మెజారిటీగా వున్న కౌంటీలలో కూడా నీగ్రోలకు కౌంటీ కమిటీలలో ప్రాతినిధ్యము సున్న! మచ్చునకు ఒక నిదర్శనము చాలును. జగద్విఖ్యాతిగాంచిన నీగ్రో మహాపురుషుడైన బూకర్‌టి వాషింగ్‌టన్ స్థాపించిన టస్కగీమహా విద్యాలయమున్న కౌంటీని తీసుకొందాము. ఈ టస్కగీని గూర్చి అమెరికనులూ అమెరికన్ ప్రభుత్వమూ తామెంతవరకు నీగ్రోలను అభివృద్ధికి తెచ్చినామో చూడండి అని ప్రపంచానికి చూపుతారు. కాని ఈటస్కగీ వున్న కౌంటీలో మొత్తపు జనసంఖ్య 30,000 లకు 24,000 నీగ్రోలే అయినను ఈనాటికి కౌంటీయొక్క విద్య, ఆరోగ్యసమితులలో ఒక్క నీగ్రో మెంబరయినా లేడు! అధికారమంతా అమెరికనులచేతులలోనే వుంది. ఇది ఆదర్శరాష్ట్రమైన కొత్త ప్రపంచం. అమెరికా సభలలో మొత్తం 435 మెంబర్లు, వారికి సంవత్సరానికి పదిహేనువేల డాలర్లు, అనగా దాదాపు 75 వేల రూపాయలు, వేతనము. కాని అమెరికాలో నీగ్రో జనసంఖ్య మొత్తపు జనసంఖ్యలో సరో భాగము; అందుచేత జనసంఖ్య యోగ్యతను బట్టి చూచిన, కనీసము నలభైమంది నీగ్రోలైనా అమెరికన్ శాసనసభలో వుండ తగుదురు కదా!

అమెరికాలోని 48 రాష్ట్రముల శాసనసభలలో, ఒక్కొక్కదానిలో సరాసరి 300 మెంబర్లయినా వున్నారు. కాని యీ 48 సభలలోనూ మొత్తం నీగ్రోలు సభ్యులు 33; మాత్రమే. మనదేశంలోరాష్ట్రీయశాసనసభలలో 3,283 సభ్యులలో 577 గురు హరిజన సభ్యులు అగుట మనము సంతోషపడవలసిన విషయం.

పైచెప్పిన పరిస్థితులు, మహాపురుషుడైన అబ్రహాం లింకన్ నీగ్రో బానిసత్వాన్ని రద్దుచేసిన తరువాత దాదాపు నూరు సంవత్సరముల నాటివి.

అమెరికా సభలలో మొత్తం 435 సభ్యులు వున్నారు. వీరికి సంవత్సరానికి 15 వేల డాలర్ల వేతనం. అంటే 75వేల రూపాయలు ఇట్టి సభలలో నీగ్రోలు యిద్దరంటే యిద్దరే సభ్యులు! కాని అమెరికాలో నీగ్రో జనసంఖ్య మొత్తం జనసంఖ్యలో పదోవంతువుంది. జనసంఖ్యా యోగ్యతను బట్టి చూసినా కనీసం 40 మంది నీగ్రోలైనా అమెరికను శాసనసభలో వుండ తగుదురుకదా! కాని వారికి ప్రాతినిధ్యం హుళేక్క.

అమెరికాలోని 48 రాష్ట్రముల శాసనసభలలో వొక్కొక్కదానిలో సరాసరి మెంబర్ల సంఖ్య 300; కాని ఈ 48 సభ్లలోనూ నీగ్రో సభ్యులు 33 గురు మాత్రమే.

అమెరికాలో నీగ్రోల పరిస్థితిని వర్ణిస్తూ ఆధునిక నీగ్రో కవులలో ప్రసిద్ధపురుషుడు హ్యూస్ రచించిన గీయము ఇప్పుడు మనకు జ్ఞాపకం వస్తోంది. "మా పూర్వులు ఆఫ్రికాలోని అడవులలో దుఃఖించినట్లుగా మేము ఇప్పటి ఆకాశహర్మ్యాల అమెరికాలో విలపిస్తున్నాం!"

జాగీరుదారులనుంచి బకాయివసూళ్లను హైద్రాబాద్ ప్రభుత్వం వెంటనే ఆపాలి

తెలంగాణా రైతుసంఘ ప్రధానకార్యదర్శి ప్రకటన

హైద్రాబాద్, మే 4

తెలంగాణా రైతుసంఘ ప్రధాన కార్యదర్శి ఆరుట్ల లక్ష్మీనర్సింహారెడ్డిగారు యీదిగువ ప్రకటన చేయుచున్నారు.

"జాగీరు విధానాన్ని రద్దుచేసి జాగీరు ప్రజల ఇబ్బందులను దూరం చేశామని కాంగ్రెసు ప్రభుత్వం పగర్వంగా చెప్పుకుంటున్నది. కాని యథార్థంలో జాగీరుదార్లు ప్రజలపై పరిపాలన సాగించలేరని కాంగ్రెసు స్వార్థం తెలుసుకొని జాగీరు దార్లకు ప్రజల యొక్క బొక్కసంనుండి 18 కోట్ల రూపాయలు నష్టపరిహారం క్రింద చెల్లిస్తున్నది. జాగీరుదార్లు సర్వాధిపతులుగా వున్న కాలంలో తరతరాల నుండి సేద్యం చేస్తున్న రైతాంగం భూములను జాగీరు కాగితాలలో నమోదు చేసుకున్నారు. స్వంత సేద్యంలో లేని భూములను రైతులపేర పట్టాలు చేయాలనే ఆజ్ఞలు కాగితంపైనే వుండిపోయాయి. జాగీరుదార్లకు ప్రభుత్వ యంత్రంలోగల ప్రాబల్యాన్ని వుపయోగించుకొని రైతులు పెట్టుకొనే దరఖాస్తులను అణగద్రొక్కటమో లేక రైతులకు వ్యతిరేకంగా తైసిలాలు వ్రాయించటమో జరుగుతున్నది. ఆభూములను రైతులకు అమ్ముతూ లక్షల రూపాయలు వసూలు చేసుకుంటుంటే కాంగ్రెసు సర్కారుకు చీమకుట్టినట్లుగానైనా లేదు.

భూములనుండి తొలగిస్తామని రైతులకు బెదరింపు

సిరిలలో రైతులకు యెలాంటి హక్కులు లేవని వాటిపైన యీ జాగీర్దారుకు మునాఫాలు వసూలుచేసుకొనే అధికారం వుందని బూర్గుల రామకిషన్ రావుగారు తీర్పునిచ్చారు. గద్వాల రాణిగారికి 20 వేలు, వనపర్తి రాజాగారికి 15 వేలు, కొల్లాపురం రాజాగారికి 20 వేలకు పైగా సిరి భూములున్నవని వాటిలో తరతరాల నుండి సేద్యం చేయు రైతుల హక్కులను గుర్తించక తహసీల్‌దార్లు కార్యాలను చెల్లించుకుంటే భూములనుండి తొలగిస్తామని నోటీసులు యిచ్చారు. రంగారెడ్డి మంత్రిగారివద్దకు సిరి రైతు మహాసభ తీర్మానాలు పంపారు. రాయబారవర్గం వెళ్లికలిసారు. భానూనూలో మార్వెమిరానిది తానేమీ చేయలేనని తెలిపాడు.

హైద్రాబాదుస్టేట్‌లో జాగీర్లు 3వ భాగం. నిజాంజాగీరుకు కలుపుకుంటే నూటికి 42 పాళ్లు. జాగీర్లలో అత్యధిక భాగంలో ఆజాగీర్దారులే తమఇష్టప్రకారం భూముల కొలతలు చేయించి శిస్తులు విధించారు. గవర్నమెంటు ద్వారా సెటిల్‌మెంట్ కొన్ని జాగీర్లలో జరిగినప్పటికి సెటిల్‌మెంటువారు ఖాల్సా గ్రామాలలో నిర్ణయించిన శిస్తును నిర్ణయిస్తే జాగీరుదారు అంగీకరించేవాడు కాడు. జాగీరుదారు ఆమోదం పొంది ప్రభుత్వం శిస్తులను నిర్ణయిస్తు వుండేది. ప్రభుత్వం చేపోలీసు ఆక్షన్‌కు పూర్వం సెటిల్‌మెంట్ చేయబడినవన్ని పైపద్ధతిలోనే జరిగాయి. కనుక ఖాల్సా గ్రామాల కంటే 25% నుండి 75% వరకు హెచ్చు పన్నులు విధింపబడినవి.

అసంతృప్తి హెచ్చుగా వున్నది. కర్కర్యుయూనియన్‌ను ఏవిధంగానైనా నాశనం చేయాలనేయుద్దేశ్యంతో 1953-54 సీజను 16-4-54 తేదీతో అంతమయినందున మామూలు సీజనల్ కార్మికులనే కాకుండా ఎగ్రిమెంటులోని 30 మంది రెగ్యులర్ కార్మికులను కూడా పనినుంచి తొలగించారు. వీరిని పనిలోనికి తీసుకొనవలసినదిగానూ, ఇతర కొర్కెలపైనను యూనియన్ ఆందోళన చేయుచున్న పరిస్థితిలో 20-4-54 వ తేదీన మేనేజిమెంటు యూనియన్ ప్రతినిధులను పిలచి, యిప్పుడు కంపెనీలో పని యున్నసుమారు 150 మంది రెగ్యులర్ కార్మికులను సుమారు 5 నెలల కాలం పనినుంచి తొలగించుతున్నట్లు చెప్పింది. వీరిలో యూనియన్ కార్యకర్తలు అందరూ కూడా కలరు. ఈ విధంగా కక్షతో చేయుచున్నట్లు తేటతెల్లమగుచున్నది. ఒక మూల విపరీతలాభములు వచ్చుచున్నప్పటికీ, నష్టములు వచ్చుచున్నట్లు లెక్కలు చూపుతూ, మిల్లును అక్రమముగా లాకౌట్ చేయుటకు కంపెనీ ప్రయత్నం చేస్తున్నది. ప్రభుత్వము వెంటనే యజమానులపై అగిన చర్య తీసుకొని మిల్లును లాకౌట్ చేయకుండా ఆందోళన చేయనవలసినదిగా అన్ని కార్మిక సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నాము.

ఒప్పందాలకు విరుద్ధంగా పిఠాపురం పంచదారమిల్లు కార్మికులతొలగింపు

కార్మిక సంఘాన్ని విచ్ఛిన్నం చేయుటకు బీహారీ-గుజరాతీ పెట్టుబడిదారుల కుయత్నాలు

శ్రీ బి. ఎల్. ఎన్. శాస్త్రి

ఏటేటా ఎన్నో లాభాలు సంపాదించు తున్నప్పటికి ఫిఠాపురం పంచదార ఫ్యాక్టరీని నడుపుతున్న బీహారీ – గుజరాతీ పెట్టుబడి దారులు కార్మికుల జీవన పరిస్థితులు బాగు చేయక పోగా లాగడ జరిగిన ఒప్పందాలకు విరుద్ధంగా కార్మికులను తొలగించు తున్నారు.

1936 లో కిర్లంపూడిలో జమీందారుచే రామకృష్ణ సుగర్ మిల్సు పేరుతో 100 టన్నులు సామర్థ్యంగల మిల్లు ప్రారంభింపబడింది. 1946 లో దీనిని కిర్లంపూడి షుగరు మిల్సుపేరుతో వాటాలు ప్రోగుచేసి రిజిష్టరు చేసేరు. కిర్లంపూడికరవాణాసౌకర్యాలులేనందున వ్యాపారం సరిగా సాగదని, అభివృద్ధి వుండదని 1948 పిఠాపురంలో 650 టన్నులు సామర్థ్యంగల కొత్త మిల్లును కట్టుట ప్రారంభించారు.

1950 చివరకు దాని పని పూర్తయింది. కంపెనీ కొత్త మిల్లు ప్రారంభించుటకు జారీ చేసిన షేరు ధనం 18 లక్షలు. కొత్త మిల్లు కట్టుటకు యీ మూలధనం సరిపోనందున డబ్బు పద్దలేక అంతేరకూ మేనేజింగు ఏజంట్లుగావున్న మద్రాసులోని మల్లెక్ యింజనీరింగు కంపెనీ లిమిటెడ్ వదలుకొని మద్రాసులోని కుబేరా షుగర్ మిల్సు వారికి ఒప్పజెప్పింది. ఈ కుబేరా సుగర్‌మిల్సు గుజరాతీ పెట్టుబడిదార్ల సంస్థ. సింహ అనే పారిశ్రామిక వేత్త నాయకత్వం క్రింద ఉంది. దేశంలో యితర చోట్ల వీరి పరిశ్రమలున్నాయి. ఫిఠాపురం మిల్లు మొట్టమొదటగా 1951 జనవరిలో ఉత్పత్తి ప్రారంభించింది.

బీహారీ, గుజరాతీ పెట్టుబడిదార్ల పితలాటకం

అసలు కంపెనీమూలధనం 18 లక్షలు. ఆంధ్రులచే ప్రారంభించ బడిన యీ సంస్థ క్రమంగా బీహారీ, గుజరాతీ పారిశ్రామిక వేత్తల యాజమాన్యం క్రిందకు పోయింది.

ఈ డబ్బు చాలనందున బీహారీ మూలధనం పెంచకుండా 10 సంవత్సరాలలోగా తీర్చుకొను షరతులో 34 లక్షలు పెట్టుబడిదార్లనుండి తీసుకోబడింది. ఈ పెట్టుబడిదార్లు కంపెనీకి లాభం వస్తున్నా, జలగల్లా లాభాలను మరో రూపంలో మార్చి వేస్తూ, నష్టం వస్తున్నట్లు చూపుతున్నారు. డిబెంచరు అప్పుకు వడ్డీ క్రింద సాలీనా 2½ లక్షలు జమ కట్టుకుంటున్నారు.

అంతేగాక వీరి యాజమాన్యము వున్న యితర రాష్ట్రాలలోని మిల్లులో పాత యంత్రాలను యిక్కడకు దిగుమతి చేసి లక్షల రూపాయలు ఖర్చు చూపుతున్నారు. పోనీ వాటి ప్రయోగం కూడా సూన్యంగానే వుంది. 1951 లోకి 1½ లక్షలు ఖర్చు వ్రాసి చెరుకు బెల్లంతో పంచదార తయారు చేయుటకుగాను పాత యంత్రాలు కొన్నారు. ఆ మిషనరీ ఒక నెలరోజులు మాత్రం వుపయోగపడింది. దగ్గరలో బెల్లం దొరుకుతున్నా దూరం నుంచి వాసిరకం బెల్లం కొనిపించి ఆడించేరు. దానివల్ల 2 లక్షలు నష్టం. అసలు రహస్యం స్వలాభాపేక్ష. అంతేగాక క్రమంగా యీ సంస్థలోని ఆంధ్రవాటాలను దెబ్బకొట్టి కాజేయుట కూడ లోపల ఉద్దేశం. ఈ కంపెనీ అకౌంటెంటు ట్రిబ్యూనల్ ముందు సాక్ష్యంలో జమాఖర్చులు సవ్యమైనవి కావనీ 1951 సంవత్సరంలో జమాఖర్చులు చూపిన లాభం వాటాదారులకు, బ్యాంకర్లకు నమ్మిక కలుగజేయుటకు మాత్రమే అని చెప్పబడింది.

కార్మికసంఘం సందోళన

1950 చివరలో కార్మికులు అంతా సంఘంగా ఏర్పడ్డారు. 1951 లో సీజను ప్రారంభమైన తరువాత వేతనములు పెంపుదల, కరువుభత్యం పెంపుదల మొదలయిన కోర్కెలకై ఆందోళన ప్రారంభించగా అది ట్రిబ్యూనల్‌కు రిఫరు పంపబడింది.

1952 లో ట్రిబ్యూనల్ అంతవరకు 0-9-0 వున్న కనీసకూలి 0-11-0 గాను, 1-0-0 వున్న కరువుభత్యం 1-2-0 గాను ప్రతి సంవత్సరం 0-0-6 యింక్రిమెంటు యివ్వవలసినదిగా తీర్పు చెప్పింది. ఈ తీర్పు సంతృప్తికరంగా లేనందున యూనియన్ మళ్లీ అపీలు చేయగా ఆప్పీలేటు ట్రిబ్యూనల్ కనీస వేతనం 0-12-0 వుండాలనీ, పెంగు మాడు అణాలు 1-0-0 లోపు కూలీలందరికీ వర్తించాలనీ తొలగింపబడిన అప్పారావు అనే అతనిని పనిలో పెట్టుకోవాలనీ తీర్పుయిచ్చింది.

సీజను కాని రోజుల్లో రెగ్యులర్ కార్మికులు ఎంతమంది అనేవిషయంలో మొదటి సీజను అనంతరం కంపెనీకి యూనియన్‌కు తగువు యేర్పడగా అప్పటి కంపెనీ మేనేజరు 117 మంది జాబితా వ్రాసి యిచ్చేడు. ఆలిస్టులోని కార్మికులను తొలగించగా యూనియన్ ఆందోళనతో లేబరుఆఫీసరు కలుగజేసుకొని వారిని పనిలోపెట్టించాడు. 1953 ఏప్రియల్‌లో మళ్ళీ యజమానులు రెగ్యులర్ కార్మికులను తొలగించగా లేబరు ఆఫీసరు ఒక ఒప్పందం చేసాడు. దాని ప్రకారము 30 మందిని శాశ్వతంగా తీసుకొంటూ 12 మందిని పని వున్నప్పుడు పనిలోకి తీసుకోవాలి. అయితే అప్పటికి అణగివుండి 6 నెలలు తరువాత 1953 అక్టోబరులో ఆ రెగ్యులర్ 30 మందికాక మరి 12 మందిని తొలగించు తున్నామని నోటీసు ఇచ్చారు. దీనిపై యూనియన్ గట్టిగా ఆందోళన సాగించగా పారిశ్రామిక వివాద చట్టములోని శెక్షనుల ప్రకారం కూడ తొలగింపలేకపోతాత్కాలికంగా ఆగారు. మళ్ళీ డిశంబరు 15 న అగ్రిమెంటును ఉల్లంఘించి 30 మందిని తొలగించారు.

ఈ విషయంలో యూనియన్ గట్టి ఆందోళన ఫలితంగా వారిని పనినుంచి తొలగించిన ఒక నెలరోజులకుగాను 12 రోజులు వేతనాలు నష్టపరిహారంగా యివ్వవలసినదిగా విశాఖపట్నం లేబరు ఆఫీసరు రికమెండు చేశారు.

యజమానుల కుట్ర

కార్మిక యూనియన్, గుమాస్తాలతోసహా 700 మందికి ప్రాతినిధ్యం వహిస్తూ బలంగా వుంది. యజమానులు యూనియన్‌ను యెలాగయినా విచ్ఛిన్నం చేయాలని కుట్ర పన్నుతూవచ్చారు. తరు చెప్పుతలలు భయభక్తులు వుండేలా ద్రిస్తుంగి ఉద్యోగులవ్వాలా ఎంప్లాయీస్ యూనియన్ పేరుతో ఒక కీలుబొమ్మ సంఘాన్ని సృష్టించారు. గుమస్తాలు యెంతకు అంగీకరించకపోయినందున డిపార్టుమెంటు పెద్దల ప్రత్యేక శ్రద్ధతో వర్కర్సు యూనియన్ నుంచి గుమస్తాలచే రాజీనామా యిప్పించేరు. అయినా కంపెనీ యూనియన్ పసలేనిసంఘంగా బయటపడ్డానికల్ల చాలా మంది గుమాస్తాలు అసంతృప్తితో వుండిపోయేరు. రెండు సంఘాలను యేకం చేయాలని వీరు గట్టి కృషి చేస్తున్నారు. కంపెనీ యూనియన్ రాజీనామాలు కరువుగా అంటున్నాయి.

దీనితో కంపెనీ కంగారుపడి తెరబూటకపు ఘనరాయభారాలు నడుపుతున్నారు. గానిప్రకారం గుమాస్తాలకు మాత్రమే 8 రోజులు అనారోగ్యసెలవులు ఇవ్వవలసినదిగా తీర్పు చెప్పింది. ఈ తీర్పు సంతృప్తికరంగా లేనందున యూనియన్ వారు కోర్కెలపట్ల తమ కీలుబొమ్మ సంఘంతోనే సంప్రదిస్తున్నారు. వీరి యేమైనా కూలీలను గుమస్తాలను విడదీస్తున్న కంపెనీ యూనియన్ గుమాస్తాల అభిమానాన్ని కూడా చూరగొనలేకపోయింది. దాని ఫలితముగా ఆసంఘంలోని గుమాస్తాలు 25 మంది రాజీనామాచేసి వర్కర్సు యూనియన్ సభ్యులుగా చేరినారు. మిగిలిన గుమాస్తాలలో కూడా అసంతృప్తి హెచ్చుగా వున్నది.

కర్కర్యుయూనియన్‌ను ఏవిధంగానైనా నాశనం చేయాలనేయుద్దేశ్యంతో 1953-54 సీజను 16-4-54 తేదీతో అంతమయినందున మామూలు సీజనల్ కార్మికులనే కాకుండా ఎగ్రిమెంటులోని 30 మంది రెగ్యులర్ కార్మికులను కూడా పనినుంచి తొలగించారు. వీరిని పనిలోనికి తీసుకొనవలసినదిగానూ, ఇతర కొర్కెలపైనను యూనియన్ ఆందోళన చేయుచున్న పరిస్థితిలో 20-4-54 వ తేదీన మేనేజిమెంటు యూనియన్ ప్రతినిధులను పిలచి, యిప్పుడు కంపెనీలో పని యున్నసుమారు 150 మంది రెగ్యులర్ కార్మికులను సుమారు 5 నెలల కాలం పనినుంచి తొలగించుతున్నట్లు చెప్పింది. వీరిలో యూనియన్ కార్యకర్తలు అందరూ కూడా కలరు. ఈ విధంగా కక్షతో చేయుచున్నట్లు తేటతెల్లమగుచున్నది. ఒక మూల విపరీతలాభములు వచ్చుచున్నప్పటికీ, నష్టములు వచ్చుచున్నట్లు లెక్కలు చూపుతూ, మిల్లును అక్రమముగా లాకౌట్ చేయుటకు కంపెనీ ప్రయత్నం చేస్తున్నది. ప్రభుత్వము వెంటనే యజమానులపై అగిన చర్య తీసుకొని మిల్లును లాకౌట్ చేయకుండా ఆందోళన చేయనవలసినదిగా అన్ని కార్మిక సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నాము.



రూపశిల్పము రచన : లింగాధార్

హైద్రాబాద్, విజయవాడ, మద్రాసు పిలుపు

కవిరాజ్ పండిట్ దుర్గాదత్ శర్మ

వైద్య వాచస్పతి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన

నవరత్నకల్ప

కనిపెట్టినవారు ఇండియాలో ముఖ్య నగరములలో ప్రతినెల పర్యటించెదరు. వారిని దిగువచోట్ల చూడండి.

తాజ్ మహల్ హోటల్; 88 ఆక్సిఫర్డు వీధి, సికింద్రాబాద్, ఫోన్ : 7474. ప్రతినెల 10 మధ్యాహ్నం. 11 తేదీలలో

బెల్‌కమ్ హోటల్ : సుమతి బిల్డింగ్; గాంధీనగర్, విజయవాడ-2 ఫోన్ ;286 ప్రతినెల 12, 13 తేదీలలో

అంబాసడర్ హోటల్ : 151, మౌంట్ రోడ్, మద్రాసు ఫోన్ : 86928. ప్రతినెల 14, 15 తేదీలలో

వారు వేళకు సరిగా హాజరయేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు.

ఉ॥ 7-30 నుండి మ॥ 12-30 వరకు సా॥ 4 నుండి రా॥ 7-30 వరకు సంప్రదించండి

పై షెడ్యూల్ గమనించి అరిష్టేరినవారి వైద్యలహరీ తీసుకోండి.

నవరత్న కల్ప వాడండి,

అది కజ్జములు, కెంపులు, ముత్యములు మున్నగు నవరత్నముల మిశ్రమము.

దిగువ జబ్బులకు అమోఘ నివారణి : గుండె జబ్బులు, నరముల బలహీనత, తీక్ష్ణ సంబంధమైన వ్యాధులు, రక్తం విషమెక్కుట, ఉన్మాదము, అతి మూత్రము, మూర్ఛ, మూలవ్యాధి, ఉబ్బసము.

ఇది తిరిగి ఆరోగ్యమును చేకూర్చు అద్భుతమైన ఔషధం. ఎటువంటి ఔషధములలో ఇది యొక్కటే ప్రసిద్ధమైనది. ఢిల్లీ, బెంగుళూరు, కోయంబత్తూరు, సేలం, ఉదకమండలం, కొట్టాయం, త్రివేండ్రం, ఎర్నాకులం క్యాంపుల అడ్రసుకు ఉచిత కూటలాగుకు వ్రాయండి :

NAVRATN KAL PHA MACY
Jullundur City, (India).
Grams. Navratna — Phone: 401

భారత్ క్రాస్వర్డ్సు

15, హాడోస్ రోడ్, మద్రాస్-2

92 వ వార ఫలితం

1212222211112121

93 వ ఫలితంయొక్క డివిడెండ్లు :

I ప్రైజ్	8 మేచ్‌లు	రు 625/- చొ॥	
II ,,	135 ,,	రు 5/12/0	,,
III ,,	1372 ,,	రు 1/6/0	,,
IV ,,	2824 ,,	రు 0-12-0	,,

సులేఖా

పార్టనర్ పేనా ఇంకు

లోకములో ప్రఖ్యాతిగాంచి వ్రాయుటకు తగిన ఇంకు.

(అన్ని షాపులలోను దొరుకును)

SULEKHA WORKS LTD.
SULEKHA PARK-CALCUTTA-32

జాతీయవాంఛానిరోధకశక్తులనుఓడించి, ఐక్యతతో

3కోట్ల30లక్షల ఆంధ్రులం సత్వరమే విశాలాంధ్రనుసాధించుదాం!

మూడుకోట్ల ముప్పైలక్షల ఆంధ్రుల జాతీయవాంఛ అయిన విశాలాంధ్ర స్థాపనకు బ్రహ్మాండమైన ప్రజాఉద్యమాన్ని నడపవలసిన సమయంలో కొందరు చేసే ప్రకటనలు యీ ఉద్యమానికి హానికరమని చెబుతూ, రచయిత వారి వాదనలకు యీ వ్యాసంలో జవాబు చెబుతున్నారు.

ఫజులాలీ కమిషనుకు అనేకమంది విజ్ఞప్తులు పంపడంతో, విశాలాంధ్రను సాధించాలనే ఆంధ్రప్రజలకాంక్ష కార్యరూపం దాల్చింది. హైదరాబాదు రాష్ట్రాన్ని విభజించి, తెలంగాణాను ఆంధ్రరాష్ట్రంతో చేర్చి, హైదరాబాదు ముఖ్య పట్టణంగా విశాలాంధ్రను ఏర్పరచమని, ఎట్టిమరతులు మినహాయింపులు లేకుండా, హైదరాబాదు సికిందరాబాద్ కార్పొరేషనులు, ఆంధ్ర-తెలంగాణా కమ్యూనిస్టు కమిటీలు, విశాలాంధ్ర మహాసభ, ఆంధ్ర సాహిత్య పరిషత్తు, హైదరాబాదు పట్టణంలోని వార్డు కాంగ్రెసు కమిటీలు, 22 మంది తెలంగాణా కాంగ్రెసు శాసన సభ్యులు, అనేక యితర సంస్థలు, ప్రముఖులు ఫజులాలీ కమిషనుకు విజ్ఞప్తులు పంపడం జరిగింది. అందులోనూ విశాలాంధ్రకు ముఖ్య పట్టణంగానున్న హైదరాబాదు కార్పొరేషను, ఎట్టి మరతులు లేని విశాలాంధ్రను కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించడం ఎంతో ప్రాముఖ్యతగల విషయం.

భాషారాష్ట్రాల వెల్లువను చూచి, ఇంతవరకూ అతి సున్నితమైన రీతుల్లో హైదరాబాదు రాష్ట్ర విభజనను వ్యతిరేకించుతూ వచ్చిన హైదరాబాదు రాష్ట్ర ప్రజాసోషలిస్టుపార్టీ సైతం, తన వైఖరిని మార్చుకోక తప్పలేదు. తెలంగాణాకు హామీలతో విశాలాంధ్రను ఏర్పరచమని, ఆంధ్ర తెలంగాణా ప్రజాసోషలిస్టు పార్టీల ప్రముఖుల కమిటీ ఫజులాలీ కమిషనుకు విజ్ఞప్తిని పంపడం జరిగింది. గతం కన్న ఇది నయమే అయినా, ఈ వైఖరిలో కూడ కొంత హాని లేకపోలేదు.

కొన్ని అపశృతులు

విశాలాంధ్ర మహోద్యమం ఇలా ముందుకు సాగిపోతుంటే, అందులో కొన్ని అపశృతులు కన్పించుతున్నాయి. పండిత నరేంద్రజీ అనే కాంగ్రెసు ప్రముఖుని ఆధ్వర్యంక్రింద పన్నెండు మంది సమావేశమై, హైదరాబాదు రాష్ట్ర విభజన జరగకూడదనీ, అందుకోసం తాము ఫజులాలీ కమిషను వచ్చినప్పుడు ప్రదర్శనలు జరుపుతామనీ, ప్రకటించారు. తెలంగాణా కాంగ్రెసు ప్రముఖులు మంత్రులు అయిన బూర్గుల రామకృష్ణారావు, కొండా వెంకటరంగారెడ్డి ప్రభృతులు ఇంతవరకు నోరుమెదపలేదు. హైదరాబాదు కాంగ్రెసు సంఘం, హైదరాబాదు సంస్థాన విభజన జరగాలనీ, వేర్వేరు భాషా ప్రాంతాలను చుట్టుపట్టనున్న ఆయా భాషారాష్ట్రాల్లో చేర్చాలనీ అనేకసార్లు తీర్మానించినప్పటికీ, అందుకోసం నియమింపబడిన ఉపసంఘం ఇంతవరకు ఫజులాలీ కమీషనుకు నివేదిక సమర్పించలేదు. విశాలాంధ్ర సమస్యను వెనకపట్టు పట్టించడానికి ఏదో కుంధికోణం జరుగుతున్నట్లు, అందుకు తెలుగు మంత్రులు కొందరు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు వినికిడి.

ఇక త్వరలో విశాలాంధ్ర వచ్చి తీరుతుందని జ్యోతిషాలు చెప్పుకుంటూ తిరుగుతూ, ఆంధ్ర కాంగ్రెసు నాయకులు సైతం, రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కమిషనుకు ఆంధ్ర కాంగ్రెసు తరఫున విజ్ఞప్తిని పంపలేదు. తెలంగాణా కాంగ్రెసు నాయకులతో తాము సూచించుతున్నామని చెప్పి సంప్రతింపుల కేమిగతి పట్టిందో ఇంతవరకు ప్రకటించలేదు.

ప్ర. పార్టీల వాయిదాలు

ఆంధ్ర తెలంగాణా ప్రజా సోషలిస్టుప్రముఖుల ఉపసంఘం హామీలతో వైఖరి మారి విశాలాంధ్ర ఏర్పరచాలని ఫజులాలీ కమిషనుకు విజ్ఞప్తి పంపితే, మహదేవసింగు, గోవిందసింగు, గిరి లాంటి తెలంగాణా ప్రజా సోషలిస్టు ప్రముఖులు కొందరు దీన్ని వ్యతిరేకించుతూ ప్రకటన లిచ్చారు. హైదరాబాదు ప్రజాసోషలిస్టు కార్యవర్గం హైదరాబాదు రాష్ట్రాన్ని విభజించకూడదంటున్నారు. అలా అంటే ప్రజను ఒప్పించడం అసాధ్యమనే ఉద్దేశ్యంతో, స్వతంత్ర తెలంగాణా రాష్ట్ర నినాదాన్ని మహదేవసింగులాంటి సోషలిస్టు ప్రముఖులు ఎత్తుకున్నారు. ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పరచడం అసంభవంగనుక ఆమోదనలోదీనికి హైదరాబాదు రాష్ట్ర విభజన కూడదనే దానికి తేడాలేదు. అందుచేతనే అసలు హైదరాబాదు రాష్ట్ర విభజనే కూడదని వాదించినవారు కొందరు, సంస్థాన విభజన జరిగి విశాలాంధ్ర ఏర్పడాలనే ఉద్యమం తీవ్రతరమైన తర్వాత స్వతంత్ర తెలంగాణా నినాదాన్ని పుట్టించారు.

ఎవ్వరుపట్టితో మాచూడా స్వతంత్ర తెలంగాణా రావడం అసంభవమని, భారత ప్రభుత్వం అందుకు అంగీకరించదనీ, అందరికీ తెలిసిన విషయమే. స్వతంత్ర తెలంగాణా నినాదం తెలంగాణా ఆంధ్రులను మోసగించలేదు. అయితే విశాలాంధ్రలో చేరడానికి తెలంగాణాకు హామీలు కావాలనే నినాదంతో స్వతంత్ర తెలంగాణా అనే నినాదాన్ని వెనకకు తీసుకోవడం జరిగింది. అందుచేత ఈ రెండు నినాదాల ప్రాతిపదికగూడ ప్రస్తుత ఆంధ్ర రాష్ట్ర ప్రాంతపు ఆంధ్రులు తెలంగాణా ఆంధ్రులమీద పెత్తనం చేస్తామంటే, ఆంధ్ర రాష్ట్ర ప్రాంతం కన్న తెలంగాణా ఆర్థికంగా వెనకబడి ఉన్నదని చెప్పడం పూర్తిగా సత్యంగాదు. ఎందువల్లనంటే ఆంధ్రరాష్ట్ర ప్రాంతంలో విశాఖపట్నంలోని హార్బరు పనులు నిర్మాణశాలలు మించి చెప్పుకోదగ్గ భారీ పరిశ్రమలులేవు. పారిశ్రామికంగా చూస్తే ఆంధ్ర ప్రాంతంకన్న తెలంగాణాయే ముందున్నది. అక్కడ 20 వేల మంది కార్మికులు పనిచేసే కొత్తగూడెం బొగ్గుగనులున్నవి. లాలాగుడా రేల్వేవర్క్‌షాపు ఉన్నది. పెద్ద బట్టల మిల్లులు, పేపరుమిల్లు, సిరిసిల్లుమిల్లు మొదలైన పెద్దమిల్లులెన్నో ఉన్నవి. వ్యవసాయం విషయంలో ఆంధ్ర ప్రాంతంముందుంటే, పరిశ్రమల్లో తెలంగాణా ముందున్నది. రెండు ప్రాంతాలూ కలిస్తే, ఆంధ్ర దేశంలో పరిశ్రమలు వ్యవసాయం రెండూ అభివృద్ధి చెందుతాయి.

అంతేగాక ఆంధ్ర దేశంలో సర్వసమన్వితమైన పెద్ద నగరం హైదరాబాదు తెలంగాణాలోనే ఉంది. ఇదే విశాలాంధ్రకు ముఖ్యపట్టణం. ఈ విషయాన్ని ఆంధ్రదేశంలోని పార్టీలుప్రజా సంస్థలు అన్నీ అంగీకరించాయి.

కమ్యూనిస్టుపార్టీ దృక్పథం

ఈపరిస్థితు లన్నిటినీ ఆలోచించిన మీదటనే ఆంధ్ర తెలంగాణా కమ్యూనిస్టు కమిటీలు ఆంధ్ర దేశంలో వెనుకబడిన ప్రాంతాలగురించి తీసుకోవలసిన జాగ్రత్తలనుగూర్చి తమ సంయుక్త ప్రకటనలో ఈ క్రింది విధంగా చెప్పడం జరిగింది. ఒక్క తెలంగాణాయేగాక ఆలాంటి ప్రాంతాలన్నిటి యెడల శ్రద్ధ వహించాలని చెప్పబడింది.

"విశాలాంధ్రలో ఆర్థికంగాను, వైజ్ఞానికంగాను వెనుకబడిన్న తెలంగాణాలాంటి ప్రాంతాల్లో, ఆదివాసుల నివాసం, నివాసభాషల మీద లైన వాటిల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోబడుతుంది. అలానే ఉద్యోగాల విషయంలో అక్రమం జరగకుండా చూడబడుతుంది. అందుకు కమ్యూనిస్టు పార్టీ గట్టి కృషిచేస్తుంది."

హైదరాబాదు రాష్ట్ర విభజనకు వ్యతిరేకన, స్వతంత్రతెలంగాణానినాదం మొదలైనవన్నీ తెలంగాణా ప్రాంతం నుండే వస్తున్నాయి గనుక, ఈ వాదనలను ఎదుర్కొని విశాలాంధ్ర వ్యతిరేకుల ఆట కట్టించాలిసిన బాధ్యత తెలంగాణా ప్రజలమీదనే ఉంది. అలాగే ఆంధ్ర రాష్ట్ర ప్రాంతవాసులు తెలంగాణాలో విశాలాంధ్ర వ్యతిరేకులు తెస్తున్న వాదనలను గమనించి మెలగాలి. ఈ విచ్ఛిన్న ప్రయత్నాలు చేసేవారికి అవకాశమిచ్చే ఏ పనీ చేయగూడదు. ఆంధ్ర - తెలంగాణా రెండు ప్రాంతాలమధ్య స్నేహ సంబంధాలను పెంపొందించాలి. అందుకు ఆంధ్ర - తెలంగాణా ప్రాంతాల్లోని రైతు కూలీ కార్మిక విద్యార్థి మహిళా సంస్థలు ముందంజ వేయాలి. విశాలాంధ్ర వ్యతిరేకుల వాదనలను బట్టబయలు చేయాలి. వీరు సృష్టించిన అనుమానాలను దూరం చేయాలి. ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల ప్రజానీకాన్ని సమీకరించి, విశాలాంధ్ర సాధనకోసం మహోద్యమాన్ని నిర్మించాలి. ఆంధ్రప్రాంతపు ప్రజలు బ్రహ్మాండమైన ఉద్యమాన్ని లేవదీసి ఆంధ్రరాష్ట్రాన్ని సాధించుకున్న ఫలితంగా, మనకు నేడు ఈ అవకాశం చిక్కింది. దీన్ని జారవిడిస్తే మరొక అవకాశంరాదు. విశాలాంధ్ర సాధన కోసం 3 కోట్ల 30 లక్షల ఆంధ్రులు ఏకమై ముందుకు సాగాలి.

చిన్నపిల్లల కథ

తోడేలు బూకరింపు

అనగా అనగా వొకపర్వతం మీద వొక తోడేలు నివసిస్తూ వుండేది. ఆ పర్వతం దిగువను వొక చిన్న పల్లెలో కొందరు రైతులు కాపరమున్నారు. తోడేలుకు ఆకలి వేసినప్పుడల్లా పర్వతం మీంచి మెల్లి మెల్లిగా దిగి రైతుల గ్రామం మీద పడేది. యిళ్ళ ముందు తిరుగుతున్న కోడిపిల్లలను నోటకరుచుకుని హాయిగా తిందామని తోడేలు యెత్తు. 'తేరగా కోడిపిల్లలు దొరుకుతున్నాయికదా! నాకేం భయం' అనుకుంటూ గ్రామంమీద పడేసరికి రైతులు తోడేలుకు బడితబాజా పట్టేవారు. తోడేలు ఎన్నోసార్లు ఊళ్లోకి దొంగతనంగా వచ్చింది. రైతులు దానికి బడితపూజ చేశారు. వొళ్లు హూనమయి చావు తప్పి కన్ను లొట్టపోయి తోడేలు పుంగెత్తిపారిపోయింది. పర్వతాలలో దాక్కుంది.

ఒకనాడు తోడేలు మళ్ళీ గ్రామంమీద పడింది. రైతులు యిళ్ళముందు తిరుగుతున్నవొక కోడిపిల్లను నోట కరుచుకుని వొంటిమీద దెబ్బలు పడకుండా సన్న సన్న గాతప్పించుకుని పర్వతం మీదికి దౌడు తీసింది. తోడేలు నోటవున్న కోడిపిల్ల పాపం. అరుస్తూనే వుంది. ఈ సారి బడితబాజా తప్పిపోయిందికదూ, అందుకని తోడేలుకు గర్వం హెచ్చి తనలో తానే అనుకోసాగింది: "మనకేం భయమోయ్! మనం తోడేలు రాజులం! హూంసాస్సి! నన్ను పట్టుకోవడం మాటలా? నేనొకంతకి వీళ్ళకి దొరుకుతానూ? దొరికితే దెబ్బలు తింటానా? మనం తోడేలురాజులం! పట్టపగలు మనం దోపిడీలు చేసేస్తాం. మనల్ని అడిగేవాడెవడు? పట్టపగలు ఎవడైనా దోపిడీ చేయగలడూ? మనం ఇట్టే సునాయాసంగా చేసేస్తాం. చిటికలో చేసేస్తాం. పట్టపగలు దోపిడీ! హహహ ... అది మన వృత్తి; మనకు వెన్నతో పెట్టిన విద్య. మనకేం, మనం తోడేలు మా రాజులం!" సగర్వంగా రొమ్ము విరుచుకుంటూ మధ్య మధ్య ఆగి కోడిపిల్లను తింటూ తోడేలుపర్వతంమీదకు వెళ్లింది. వెళ్ళిందే కాని దానికి భయం మాత్రం పోలేదు.

దారిలో కోడిపిల్ల నెత్తురు కారి అక్కడక్కడ మరకలు పడ్డాయి. బాటమీద తోడేలు కాలి గుర్తులు అచ్చుకొట్టినట్లు కనిపించాయి. "చచ్చేం రాబాబు! ఈ నెత్తురు మరకలూ, నా కాలిగుర్తులూ చూసి రైతులు యిటేవస్తారుకాబోలు! వస్తే నాకు దుడ్డుకర్ర సంభావన తప్పదే! నా గతేం కాను!" అనుకుంటూ తన నీడని చూసి తానే బెదిరిపోసాగింది. "నేను చేసిన నేరానికి యీ నెత్తురు మరకలేసాక్ష్యం! నాకాలిగుర్తులే నిదర్శనం! రైతులొకవేళ కొంపదీసి యిటువస్తే నా పని ఆఖరు! అరరే ... నేనీనేరం చేశానని వొప్పుకోకపోవడమేదీనికిమందు! చస్తే వొప్పుకోను!"

తోడేలు అందరికి తెలియాలని గట్టిగా బూకరించ సాగింది. "రామ రామ! నేనేపాపం ఎరగనర్రో! నామీద కిట్టనివాళ్ళు దిక్కుమాలిన ప్రజలు నేను దోపిడీలు చేస్తున్నానని అన్యాయంగా అపప్రచారం చేస్తున్నారు. ప్రజలమాట నమ్మకండి. కల్లబొల్లి ప్రజలు!"

దారిలో గుట్టల మీద, పర్వతపు రాళ్ళమీద పడిన నెత్తురు మరకలు తుడిచేస్తే దానినేరం రుజువవదనుకుని తోడేలు తన ముట్టెతో రాళ్ళనూ, గుట్టలనూ ముళ్ళపొదలనూ పరిశుభ్రం చేయసాగింది. యిది వరకు పట్టి నెత్తురు మరకలు పోలేదు సరి వున్న నెత్తురు నాలికతో చప్పరించి కనిపించకుండా చేసుకుందుకు అదిఅసలు బతికివుంటేనా! మూతి చిట్లి పళ్లు ఊడిపోయి తన నెత్తురే కారసాగింది.

రాళ్ళ మీద పాత రక్తపు మరకలు ముట్టెతో తుడుస్తున్న కొద్దీ, ముట్టెలోంచి కొత్త నెత్తురు రాళ్ళమీద పడింది. తన ముట్టె మీద రక్తం తుడుచుకుందుకు తోడేలుకు వీలు లేకపోయింది! తన మూతి మీద వున్న నెత్తురే కారసాగింది.

చల్లపల్లి ఎస్టేటులోనున్న వేల ఎకరాల బంజర్లు

పేదలకుపంచి నీటివనర్లు మురుగు సౌకర్యాలు యేర్పాటు చేయాలి

దివితాలూకా బంజరు మహాసభలో డివాండు

కోడూరు, మే 5

చల్లపల్లి ఎస్టేటులోనున్న వేల ఎకరాలు బంజర్లు, లంకలు స్వాధీనం చేసుకుని పేదలకు పంచి సాగుకు వనర్లు యేర్పాటు చేయాలనికోరుతూ దివితాలూకా ద్వితీయ బంజరు మహాసభ తీర్మానించింది.

కృష్ణాజిల్లా దివి తాలూకా ద్వితీయ బంజరు మహాసభ దింటిమెరక గ్రామంలో ప్రత్యేకముగా నిర్మించబడిన అమరవీరుడు గోగినేని తాత్యయ్య నగరులో యీనెల 1వ తేదీని జరిగింది. నగర్ కిరువైపులా అమరవీరులు శ్రీ చల్లపల్లి నారాయణరావు, శ్రీ నాదెళ్ల వెంకటకృష్ణయ్యగార్ల పేరిట గేట్లు యేర్పాటుచేయబడ్డాయి.

మధ్యాహ్నం జరిగిన ప్రతినిధుల సభకు శ్రీ చల్లపల్లి శ్రీనివాసరావు గారు అధ్యక్షతవహించారు. తాలూకాలలువైపులనుండి 200 మందికిపైగా ప్రతినిధులు వచ్చారు.

రాష్ట్ర వ్యవసాయకూలీ నాయకులు శ్రీ గుంటూరు బాపనయ్యగారు మహాసభను ప్రారంభిస్తూ నిరుపయోగంగానున్న బంజరు భూములను పేదలకు పంచి ప్రతి అంగుళం మేరను సస్యశ్యామలంగా మార్చేందుకు ప్రభుత్వం అవకాశం యివ్వాలని అన్నారు.

చర్చల అనంతరం దిగువ తీర్మానాలు ఆమోదించ బడినాయి.

అనేక సంవత్సరాలనుండి ఎన్నో వ్యయప్రయాసలకు లోనై బంజరు భూములను సాగుకుతెచ్చిన పేదలకు పట్టాలివ్వాలని, ఆభూములపై విధించిన పెనాల్టీలు రద్దుచేయాలని కోరుతూ తీర్మానించారు.

5 ఎకరాలు భూకమతి కలిగినవారు ఆక్రమించుకొన్న బంజరు భూములను ప్రభుత్వం స్వాధీనంచేసుకోవాలనీ, చల్లపల్లి ఎస్టేటులోనున్న బంజరులు, లంకలు అన్నీ స్వాధీనం చేసుకుని ఆయా ప్రాంతాల పేదలకు పంచాలనీ, బంజరు భూముల సాగుకు నీటి వనర్లు మురుగు సౌకర్యాలు యేర్పాటు చేయాలనీ కోరుతూ మరికొన్ని తీర్మానాలు ఆమోదించారు.

ఆ రాత్రికి కోడూరులో జరిగిన బహిరంగసభకు పరిసర గ్రామాలనుండి ఏడెనిదివేలమంది ప్రజలు వచ్చారు. శ్రీ కారుమూరి దేవనుందరంగారు అధ్యక్షతవహించారు. బంజరుభూముల పంపకమును గురించి వివరిస్తూ పార్లమెంటు సభ్యులు శ్రీ సనకా బుచ్చిబోటయ్య, శాసనసభ్యులు శ్రీ చంద్ర రామలింగయ్య శ్రీ గుంటూరు బాపనయ్యగార్లు తదితరులు సభలో ఉపన్యసించారు.

శ్రీ సనకా బుచ్చిబోటయ్యగారు అధ్యక్షులుగా 7 గురు సభ్యులతో కూడిన బంజరు రైతుల కార్యవర్గం ఎన్నుకోబడింది.

అనంతరం భీమవరం బాలికలచే 'అమరజీవి' బుర్ర కథ చెప్పబడింది. కథకులకు బహుమతులు సమర్పించారు.

తమ్మడపెల్లి

కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన జనగామ తాలూకా తమ్మడపెల్లి గ్రామంలో మే 3న బహిరంగసభ జరిగింది. ఇందులో శ్రీ జి. మోహన్ రెడ్డిగారు స్థానిక పెత్తందార్ల దోపిడీలు, పీండ్లకు మద్దత్తుగా నేడు అధికారంలో యున్న కాంగ్రెసు సర్కారు ఏ ప్రకారంగా తోడ్పడుతున్నదీ వివరిస్తూ కొన్ని సంవత్సరాల నుండి కౌలు చేసుకుంటున్న రైతాంగాన్ని తొలగించుటకై భూఖాళీదుల అనుకూల భూమాన పద్ధతిని తీవ్రంగా ఖండించారు. దానికి వ్యతిరేకంగా ఆందోళన చేయాల్సిన ప్రాముఖ్యత గుర్తింపజేస్తూ ఉపన్యాసాన్ని ముగించారు.

తదుపరి వడ్లకొండ బుర్రకథ దళంచే అమరజీవి బుర్రకథ చెప్పబడింది. సభలో 400 మంది ప్రజలు పాల్గొన్నారు.

'దిగుదిగూనాగ' (నఖచిత్రము)

చిత్రకారుడు : లింగాధర్

శ్రీ చంద్ర రాజేశ్వరరావు

తమ పార్టీని ధిక్కరించి ఇట్టి విచ్ఛిన్న ప్రయత్నాలకు నొడిగట్టిన సోషలిస్టు నాయకులను అదుపులో పెట్టడం జరుగుతుందో లేదో చూడాలిసి ఉంది.

గమనించ వలసిన విషయం

ఈ సందర్భంలో గమనించాలిసిన విషయ మొకటుంది. విశాలాంధ్ర వ్యతిరేక ప్రచారంలో కొంతమంది ఆంధ్రులున్నా, అటు కాంగ్రెసులోనూ ఇటు ప్రజా సోషలిస్టుపార్టీలోనూ హైదరాబాదుపట్టణంలోని ఆంధ్రేతరులే ప్రముఖ పాత్రవహించుతున్నారు. తెలంగాణా ప్రాంతంనుండి ఎన్నుకోబడిన దరిదాపు 35 మంది కాంగ్రెసు శాసన సభ్యుల్లోను 22 మంది విశాలాంధ్ర ఏర్పరచాలని ఫజులాలీ కమిషనుకు విజ్ఞప్తి పంపారు. ఆ విజ్ఞప్తిలో సంతకం పెట్టనివారు తెలుగు మంత్రులు, హైదరాబాదు పట్టణం నుంచి ఎన్నుకోబడిన పండిత నరేంద్రజీలాంటి ఆంధ్రేతరులు మాత్రమే. ప్రజాసోషలిస్టు పార్టీలో సైతం విశాలాంధ్ర వ్యతిరేకోద్యమానికి నాయకత్వం వహించేది మహదేవసింగులాంటివారే. అయితే కాంగ్రెసు, ప్రజాసోషలిస్టు పార్టీలలోని ఆంధ్రేతరులు కొందరు దూర దృష్టితో వ్యవహరిస్తూ విశాలాంధ్రను బలపరిచే వారుకూడ ఉన్నారు. కాంగ్రెసు, ప్రజాసోషలిస్టుపార్టీల వెలుపల ఉన్న ఆంధ్రేతరులు చాలమంది విశాలాంధ్రకు బలపరుచుతున్నారు.

వ్యతిరేకుల నినాదాలు

విశాలాంధ్ర వ్యతిరేకులు వేర్వేరు నినాదాలతో ప్రజలను మభ్యపెట్టజూస్తున్నారు. పండిత నరేంద్రజీ లాంటివారు అసలు హైదరాబాదు రాష్ట్ర విభజనే కూడదని వాదించినవారు కొందరు, సంస్థాన విభజన జరిగి విశాలాంధ్ర ఏర్పడాలనే ఉద్యమం తీవ్రతరమైన తర్వాత స్వతంత్ర తెలంగాణా నినాదాన్ని పుట్టించారు.

ఎవ్వరుపట్టితో మాచూడా స్వతంత్ర తెలంగాణా రావడం అసంభవమని, భారత ప్రభుత్వం అందుకు అంగీకరించదనీ, అందరికీ తెలిసిన విషయమే. స్వతంత్ర తెలంగాణా నినాదం తెలంగాణా ఆంధ్రులను మోసగించలేదు. అయితే విశాలాంధ్రలో చేరడానికి తెలంగాణాకు హామీలు కావాలనే నినాదంతో స్వతంత్ర తెలంగాణా అనే నినాదాన్ని వెనకకు తీసుకోవడం జరిగింది. అందుచేత ఈ రెండు నినాదాల ప్రాతిపదికగూడ ప్రస్తుత ఆంధ్ర రాష్ట్ర ప్రాంతపు ఆంధ్రులు తెలంగాణా ఆంధ్రులమీద పెత్తనం చేస్తామంటే, ఆంధ్ర రాష్ట్ర ప్రాంతం కన్న తెలంగాణా ఆర్థికంగా వెనకబడి ఉన్నదని చెప్పడం పూర్తిగా సత్యంగాదు. ఎందువల్లనంటే ఆంధ్రరాష్ట్ర ప్రాంతంలో విశాఖపట్నంలోని హార్బరు పనులు నిర్మాణశాలలు మించి చెప్పుకోదగ్గ భారీ పరిశ్రమలులేవు. పారిశ్రామికంగా చూస్తే ఆంధ్ర ప్రాంతంకన్న తెలంగాణాయే ముందున్నది. అక్కడ 20 వేల మంది కార్మికులు పనిచేసే కొత్తగూడెం బొగ్గుగనులున్నవి. లాలాగుడా రేల్వేవర్క్‌షాపు ఉన్నది. పెద్ద బట్టల మిల్లులు, పేపరుమిల్లు, సిరిసిల్లుమిల్లు మొదలైన పెద్దమిల్లులెన్నో ఉన్నవి. వ్యవసాయం విషయంలో ఆంధ్ర ప్రాంతంముందుంటే, పరిశ్రమల్లో తెలంగాణా ముందున్నది. రెండు ప్రాంతాలూ కలిస్తే, ఆంధ్ర దేశంలో పరిశ్రమలు వ్యవసాయం రెండూ అభివృద్ధి చెందుతాయి.

అంతేగాక ఆంధ్ర దేశంలో సర్వసమన్వితమైన పెద్ద నగరం హైదరాబాదు తెలంగాణాలోనే ఉంది. ఇదే విశాలాంధ్రకు ముఖ్యపట్టణం. ఈ విషయాన్ని ఆంధ్ర దేశంలోని పార్టీలుప్రజా సంస్థలు అన్నీ అంగీకరించాయి.

కమ్యూనిస్టుపార్టీ దృక్పథం

ఈపరిస్థితు లన్నిటినీ ఆలోచించిన మీదటనే ఆంధ్ర తెలంగాణా కమ్యూనిస్టు కమిటీలు ఆంధ్ర దేశంలో వెనుకబడిన ప్రాంతాలగురించి తీసుకోవలసిన జాగ్రత్తలనుగూర్చి తమ సంయుక్త ప్రకటనలో ఈ క్రింది విధంగా చెప్పడం జరిగింది. ఒక్క తెలంగాణాయేగాక ఆలాంటి ప్రాంతాలన్నిటి యెడల శ్రద్ధ వహించాలని చెప్పబడింది.

"విశాలాంధ్రలో ఆర్థికంగాను, వైజ్ఞానికంగాను వెనుకబడిన్న తెలంగాణాలాంటి ప్రాంతాల్లో, ఆదివాసుల నివాసం, నివాసభాషల మీద లైన వాటిల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోబడుతుంది. అలానే ఉద్యోగాల విషయంలో అక్రమం జరగకుండా చూడబడుతుంది. అందుకు కమ్యూనిస్టు పార్టీ గట్టి కృషిచేస్తుంది."

హైదరాబాదు రాష్ట్ర విభజనకు వ్యతిరేకన, స్వతంత్రతెలంగాణానినాదం మొదలైనవన్నీ తెలంగాణా ప్రాంతం నుండే వస్తున్నాయి గనుక, ఈ వాదనలను ఎదుర్కొని విశాలాంధ్ర వ్యతిరేకుల ఆట కట్టించాలిసిన బాధ్యత తెలంగాణా ప్రజలమీదనే ఉంది. అలాగే ఆంధ్ర రాష్ట్ర ప్రాంతవాసులు తెలంగాణాలో విశాలాంధ్ర వ్యతిరేకులు తెస్తున్న వాదనలను గమనించి మెలగాలి. ఈ విచ్ఛిన్న ప్రయత్నాలు చేసేవారికి అవకాశమిచ్చే ఏ పనీ చేయగూడదు. ఆంధ్ర - తెలంగాణా రెండు ప్రాంతాలమధ్య స్నేహ సంబంధాలను పెంపొందించాలి. అందుకు ఆంధ్ర - తెలంగాణా ప్రాంతాల్లోని రైతు కూలీ కార్మిక విద్యార్థి మహిళా సంస్థలు ముందంజ వేయాలి. విశాలాంధ్ర వ్యతిరేకుల వాదనలను బట్టబయలు చేయాలి. వీరు సృష్టించిన అనుమానాలను దూరం చేయాలి. ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల ప్రజానీకాన్ని సమీకరించి, విశాలాంధ్ర సాధనకోసం మహోద్యమాన్ని నిర్మించాలి. ఆంధ్రప్రాంతపు ప్రజలు బ్రహ్మాండమైన ఉద్యమాన్ని లేవదీసి ఆంధ్రరాష్ట్రాన్ని సాధించుకున్న ఫలితంగా, మనకు నేడు ఈ అవకాశం చిక్కింది. దీన్ని జారవిడిస్తే మరొక అవకాశంరాదు. విశాలాంధ్ర సాధన కోసం 3 కోట్ల 30 లక్షల ఆంధ్రులు ఏకమై ముందుకు సాగాలి.

సూటి ప్రశ్న

ఈ వాదనలతో రెండు ప్రాంతాల మధ్య విభేదాలు పెంచేవారిని ఒక్క సూటిప్రశ్న అడగాలిసి ఉంది. తెలంగాణా పరిస్థితులు ఆంధ్ర రాష్ట్రానికే సంభవించి తెలంగాణా నుండి ఉద్యోగులను పంపడం ఆంధ్ర ప్రాంతం వారు తెలంగాణాకు వలస పోవడం జరిగితే, తెలంగాణా ఉద్యోగులు పాపం కార్లు ఇంతకన్న తక్కువచేసి ఉండేవారా? అప్పుడు అందుకు తెలంగాణా ప్రజలను బాధ్యులుగా చేయడం సబబుగా ఉంటుందా? అయితే ఈ ప్రశ్న వేయడంలో ఉద్దేశ్యం ఆంధ్ర ప్రాంతపు ఉద్యోగులను పాపం కార్లను సమర్థించడానికి కాదు. లంచగొండి ఉద్యోగులు దుర్భ్యలకు, స్వార్థపరుల పేరాశకు ప్రజానీకాన్ని బాధ్యులను చేయడం పొరబాటని చెప్పడానికే.

ఇక తెలంగాణా వెనుకబడి ఉందనగనుక రక్షణలు కావాలనే వాదాన్ని పరిశీలించుదాం. భారత ప్రభుత్వం, కాంగ్రెసు అగ్రనాయకులు ఏ అవకాశాన్నయినా ఉపయోగించుకొని భాషా రాష్ట్రాలను వాయిదా వేయాలని పాంచి కూర్చున్నారు. అందులోను హైద్రాబాద్ రాష్ట్రాన్ని విభజించడం విషయంలో తీవ్ర వ్యతిరేకత చూపుతున్నారు. అట్టి పరిస్థితుల్లో ఈ రక్షణల వాదాన్ని ముందుకు తీసుకు రావడం, విశాలాంధ్ర నిర్మాణాన్ని వాయిదా వేయజూస్తున్న వారికి ఒక ఆయుధం చేతికందించినట్లవుతుంది.

ఆంధ్రరాష్ట్రంలోని ప్రజలంతా సుఖసంపదలలో తులదూగుతున్నారనీ, తెలంగాణా ప్రజలు మాత్రమే కూడుగుడ్డలేక బాధపడుతున్నారనే వాదన సత్యదూరం. ఆంధ్ర ప్రాంతంలో రాయలసీమ నాలుగు జిల్లాలు, విశాఖ శ్రీకాకుళం జిల్లాలు, గుంటూరు నెల్లూరు మొదలైన జిల్లాలలో మెట్ట ప్రాంతాలు చాల వెనుకబడి వున్నవి. ఈ ప్రాంతాలుగూడ కరువుతో బాధపడుతూనే ఉన్నవి. ఆ నక్షత్రాలు ఉన్న గుంటూరు కృష్ణా పశ్చిమ గోదావరి తూర్పు గోదావరి నెల్లూరుజిల్లాలోని డెల్టా ప్రాంతాల్లో మాత్రమే పంటలు సమృద్ధిగా పండుతున్నాయి. మొత్తం ఆంధ్రప్రాంతంలో మూడింట రెండువంతులు కరువుతో బాధపడుతోందనడం అతిశయోక్తి కానేరదు.

తెలంగాణా ప్రజల దుస్థితికి ప్రధాన కారణం

తెలంగాణా ప్రజల దుస్థితికి ప్రధాన కారణం జాగీర్దారీ దేశముఖుల మధ్య యుగపు దోపిడివిధానం. దీనిని తొలగించనిదే తెలంగాణా ప్రజలస్థితిని బాగు చేయడం సాధ్యంగాదు. విశాలాంధ్ర నిర్మాణం ఇందుకు దోహదమిస్తుంది. విశాలాంధ్ర ఏర్పడితే ప్రస్తుతం ప్రభుత్వ యంత్రంమీద వెచ్చుతున్న దూరాలు ఖర్చులను తగ్గించి, ఆధనాన్ని ప్రజోపయోగ కార్యాలకు ఉపయోగించవీలవుతుంది. ఆంధ్ర-తెలంగాణా కమ్యూనిస్టు కమిటీలు ఫజులాలీ కమిషనుకు సమర్పించిన విజ్ఞప్తిలోనూ, విశాలాంధ్ర ఏర్పడితే ప్రభుత్వ యంత్రం ఖర్చులో సంవత్సరానికి 110 లక్షల రూపాయలు కలిసి వస్తాయి. ఆంధ్ర ప్రభుత్వం రాజధాని నిర్మాణానికి ఖర్చుపెట్టనున్న 10 కోట్ల రూపాయలు మిగులుతాయి. ఈ ధనాన్ని కేంద్రం ఇచ్చే సహాయానికి చేర్చి నందికొండ, గోదావరి లోయ ప్రాజెక్టులను నిర్మించుకోవచ్చు. ఇదేగాక విశాలాంధ్ర ఏర్పడితే రెండు ప్రాంతాల ప్రజలకు అనేక ఇతర లాభాలున్నవి.

ఈ సందర్భంలో ఒక ముఖ్య విషయం ప్రజల ముందుంచాలిసిన అవుసరముంది. ఆంధ్ర రాష్ట్ర ప్రాంతం కన్న తెలంగాణా ఆర్థికంగా వెనుకబడి ఉన్నదని చెప్పడం పూర్తిగా సత్యంగాదు. ఎందువల్లనంటే ఆంధ్రరాష్ట్ర ప్రాంతంలో విశాఖపట్నంలోని హార్బరు పనులు నిర్మాణశాలలు మించి చెప్పుకోదగ్గ భారీ పరిశ్రమలులేవు. పారిశ్రామికంగా చూస్తే ఆంధ్ర ప్ర

ఆంధ్రసంస్కృతి వికాసానికి ఉపయుక్తపడే రేడియో

విజయవాడ రేడియో కేంద్రాభివృద్ధికి పలు సంస్థల విజ్ఞప్తి

కేంద్ర ప్రభుత్వ మంత్రి కేస్కర్‌కు సమర్పించిన మెమోరాండం

మూడున్నర కోట్ల ఆంధ్ర ప్రజలకు ఉపయుక్తమయే రీతిని ప్రస్తుతం విజయవాడ రేడియోకేంద్రం నెలకొల్పలేదనీ, అందులో గల అతిబలహీనమైన ట్రాన్సుమీటరు 50 మైళ్ళ దూరం కంటె హెచ్చు దూరం ప్రసారితం చేయజాలదనీ, కనుక కేంద్రప్రభుత్వం విజయవాడ రేడియో కేంద్రాన్ని వెంటనే అత్యున్నత ట్రాన్సుమీటరులతో అభివృద్ధి చేస్తూ విజయవాడ కేంద్రంలో శాశ్వత భవనాలను నెలకొల్పాలని కేంద్ర ప్రభుత్వ బ్రాడ్‌కాస్టింగ్ సమాచార శాఖామంత్రి శ్రీ కేస్కర్‌కు ఆంధ్రదేశంలోని పలుసంస్థలు యిటీవల ఒక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించాయి. విజయవాడ త్యాగరాజ సంగీత కళా పరిషత్తు, బార్ ఎసోసియేషను, ఆంధ్ర రాష్ట్ర హిందీ ప్రచారసంఘం, రోటరీ క్లబ్, కనకదుర్గా కళాసమితి, కళాపీఠం, ఎలక్ట్రికల్ ఎనర్జీ ఎసోసియేషను, విజ్ఞాన సమితి, ఆంధ్ర థియేటర్సు ఫెడరేషను, ఆంధ్ర కళా పరిషత్తు, ఆంధ్రా ఛాంబర్సు ఆఫ్ కామర్సు, అరుణోదయ సంగీత నాట్యమండలి, హిందూస్థాన్ సంగీత మండలి మొదలైన అనేక సంస్థలు కేస్కరుకు సమర్పించిన మెమోరాండములోని కొన్ని భాగాలను యీ దిగువ ప్రకటిస్తున్నాం.

ప్రాచీన శాలివాహనుల కాలంనుంచి ఆంధ్రజాతికి అత్యంత ప్రాచీన చరిత్ర వుంది. గొప్ప గొప్ప చక్రవర్తులూ; మహాకవులు, కళావేత్తలు గతంలో ఎంతో వైభవ సంపత్తిని, శోభాయమాన వారసత్వ సంప్రదాయాలను కల్పించి యిచ్చారు. ఆంధ్రజాతి మహా తర కళా వైదగ్ధతకు అజంతా ఎల్లోరా గుహాశిల్ప ఖండాలు వొక నిదర్శనం; ఆంధ్రుల ఉపజ్ఞ కవి ప్రాతినిధ్యం వహిస్తున్నవి. ఆంధ్రదేశ హృదయమన దగిన ప్రాంతంలోగల అమరావతీ పట్టణం బౌద్ధమత వ్యాప్తికి కేంద్రమయింది. ప్రసిద్ధ బౌద్ధమత దార్శనికుడు మహాయాన తత్వవేత్త అయిన నాగార్జునుడు అమరావతిలో వొకబౌద్ధ విశ్వ విద్యాలయాన్ని స్థాపించాడు. ఆంధ్రదేశంలో భరతనాట్యం అనేక గతుల అభివృద్ధిని పొందింది. పండితులు నేకులు భరతనాట్యశాస్త్రంపై అనేక వ్యాఖ్యానాలను రచించారు. కూచిపూడి భాగవతమనే వొకపద్ధతి నృత్యకళే దక్షిణభారత దేశమంతటా విఖ్యాతి గాంచింది. ఆంధ్రదేశ జానపద సంగీతము యెనలేని వొక బంగరు గనివంటిది.

ఆంధ్రదేశ ప్రాధాన్యత

ఆధునిక ఆంధ్ర సాహిత్యంలో ప్రసిద్ధులైన కవులనేకులు ఉదాత్తమైన భావగీతికలను రచించారు. విశిష్టమైన భావకవులనేకులు ఆంధ్రసాహిత్యానికి గొప్పసేవ చేశారు. అదే విధంగా అభ్యుదయ కవులు, రచయితలు యింటింటా మార్మ్రోగే, మహాతర కవితను, సాహిత్యాన్ని దేశానికి అందించారు. ఆంధ్ర భాష అత్యంత మధురమైనది. "ఇటాలియన్ ఆఫ్ దియాస్టు" అని దీని ప్రాశస్త్యాన్ని విదేశీయులు సైతం ఉద్గడించారు. ఉచ్చారణలో యితర భాషలకు లేని శౌలభ్యం తెలుగుభాషను కలదు. కర్ణాటక సంగీతానికి ఆంధ్రము అన్ని విధాలా తగిన భాష. దక్షిణభారతదేశ వాగ్గేయకారులైన త్యాగయ్య, క్షేత్రయ్య, శ్యామశాస్త్రి ప్రభృతులు పలువురు తమ గానాన మాధుర్యాన్ని తెలుగు భాషలోనే పాడిగి వినిపించారు; తమ కృతులను ఆంధ్రభాషలోనే రచించారు. ఈ కృతులు ప్రాచీన గాన కళకు నిధులు. భారతదేశంలో భాషా సంస్కృతి విషయిక ప్రాంతంలో ఆంధ్ర దేశం ద్వితీయ స్థానాన్ని పొందుతున్నది. మూడున్నర కోట్ల జన సంఖ్యలూ, 65000 చదరపు మైళ్ళ విస్తీర్ణముతోనూ సర్కారు జిల్లాలు, రాయలసీమ, కళింగాంధ్ర, తెలంగాణా అనే నాలుగు భాగాలతో ఆంధ్రదేశం తులతూగు తున్నది.

విజయవాడలో రేడియో కేంద్రం

చిరకాల ఆందోళన ఫలితంగా 48 సంవత్సరం డిసెంబరు నెలలో విజయవాడలో ఒక రేడియో స్టేషను నెలకొల్పబడింది. ఇది నెలకొల్పబడిన పట్టణం ఆంధ్రదేశ మధ్యస్థ ప్రదేశం. విజయవాడ ఆంధ్రభాష మాట్లాడే ప్రాంతమంతటికీ, భౌగోళిక, సాంస్కృతిక, రాజకీయ, పారిశ్రామిక కేంద్రం. సంగీతసాహిత్య తదితర కళాలఅభివృద్ధికీ, సంపన్నవంతమైన ఆంధ్రదేశ ప్రజాభిప్రాయాలను పెంపొందించే సంకల్పతోనూ విజయవాడలో రేడియో స్టేషను నెలకొల్ప బడింది. యావదాంధ్రదేశ కళాభివృద్ధికి ఉపయుక్త మయేటందుకు వీలుగావున్న ప్రదేశంలో రేడియో స్టేషన్‌ను ప్రారంభించాలని అందుకు విజయవాడ పట్టణం అన్నివిధాలా తగినదని, మద్రాసు ప్రభుత్వం యిక్కడ రేడియో స్టేషనును నెలకొల్ప వలసినదిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. కేంద్ర ప్రభుత్వం అందుకు అంగీకారం చింది.

ఆనాడు భారతదేశ ఉపప్రధానిగా వున్న సర్దార్ పటేలు బ్రాడ్‌కాస్టింగు శాఖనుకూడా తనేమీనూవుండేవాడు. విజయవాడ రేడియో కేంద్ర ప్రారంభోత్సవంనాడు సర్దారు పటేలు వొక సందేశమిస్తూ యావదాంధ్ర దేశ సంస్కృతికి యిది ప్రాతినిధ్యంవహించి, తెలుగుభాషా సాహిత్య సంగీత మాధుర్యాలను ఆంధ్ర ప్రజలందరికీ అందివ్వగలదని తాను ఆశిస్తున్నానని తెలియజేశాడు.

అతి బలహీనమైన రేడియో కేంద్రం

కాని దురదృష్ట వశాత్తూ కేంద్ర ఉపమంత్రి తెలియచేసినట్టు, ఆంధ్ర ప్రజలు ఆశించినట్టు విజయవాడ రేడియోకేంద్రం ఉపయోగపడడం లేదు. కారణం విజయవాడ రేడియో కేంద్రంలో 50 మైళ్ళ విస్తీర్ణానికి మాత్రమే పనికివచ్చే ఒక కిలోవాటు మీడియం వేవ్ ట్రాన్సుమీటరు నెలకొల్పబడింది. హెచ్చు పవరుగల ట్రాన్సు మీటరు యిక్కడ లేకపోయింది. ఇంతటిలో ఆంధ్రుల ఆశలు అడియాసలయాయి. తమ దేశాన కంఠతకీ వినిపించే రేడియో కేంద్రం సిద్ధిస్తున్నదని కలలుకన్న ఆంధ్రుల ఉత్సాహం నిరుపయోగమయింది. ఈనాటివరకూ ఆంధ్రప్రజల స్వప్నాలు యథార్థ స్వరూపం పొందలేదు.

ఇన్ని సంవత్సరాలైనప్పటికీ, మూడున్నర కోట్ల ఆంధ్ర ప్రజల కుపయుక్తమయే రీతిగా విజయవాడ రేడియో కేంద్రాన్ని అభివృద్ధి చేయలేదు. తన పంచవర్ష ప్రణాళికలో దీనిని కేంద్ర ప్రభుత్వం చేస్తుందట. ఈవిధంగా పంచవర్ష ప్రణాళికలో విజయవాడ రేడియోకేంద్రాన్ని చేర్చక పోవడమనే చర్య, ఆంధ్ర సంస్కృతి పట్ల, దేశంపట్ల కేంద్ర ప్రభుత్వానికిగల తృణీకార భావాన్ని తెలియచేస్తుంది.

కేంద్రప్రభుత్వ నిర్లక్ష్యం

పంచవర్ష ప్రణాళికలో కేంద్ర ప్రభుత్వం విజయవాడ రేడియో అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతను యిచ్చి వుండవలసినదని ఈ దిగువ పేర్కొనబడిన సమాచారం తేటతెల్లం చేస్తున్నది.

"భారత దేశంలో బొంబాయి రాష్ట్రానికి 130000 రేడియో సెట్లు వున్నాయి. 5 రేడియో స్టేషన్లు వున్నాయి. 60 కిలోవాట్ల మీడియం వేవ్‌ట్రాన్సు మీటరుతో 5 హైపవర్ వేవ్ ట్రాన్సు మీటర్లతో బొంబాయిలో వొకటి, 5 కిలోవాట్ల మీడియంవేవ్ ట్రాన్సుమీటరుతో బరోడాలో ఇంకొకటి, బొంబాయిలో రెండు రేడియో స్టేషన్లు వున్నాయి. ఇవిగాక పూనా ధార్వార్ అహ్మదాబాద్‌లలో 25 కిలోవాట్ల మీడియంవేవ్‌తో 3 రేడియోకేంద్రాలు నెలకొల్పబడ్డాయి! 19000 రేడియో సెట్లుగల మైసూరు రాష్ట్రానికి 5 కిలోవాట్ల మీడియం ట్రాన్సుమీటరుతో బెంగుళూరులో వొక రేడియో స్టేషనువుంది.

1500 రేడియో సెట్లులుగల హైద్రాబాద్ రాష్ట్రంలో 5 కిలోవాట్ల మీడియంవేవ్ ట్రాన్సుమీటరు గల రేడియో కేంద్రం హైద్రాబాద్ నగరంలోవుంది. తిరువాంకూరు - కొచ్చిను రాష్ట్రంలోవున్న రేడియో సెట్లుసంఖ్య 10000; రేడియో స్టేషన్లు రెండు; తిరువేంద్రం స్టేషను 2.5 కిలోవాట్ల మీడియం ట్రాన్సు మీటరుగలది. కొజికోడ్ స్టేషను 1 కిలోవాట్లవేవ్ ట్రాన్సుమీటరుగలది; సౌరాష్ట్ర, మణిపూర్, త్రిపుర, అస్సాంలలో 175000 రేడియో సెట్లు వున్నవి. గౌహతిలో ఒక రేడియో కేంద్రంవున్నది. ఇది 10 కిలోవాట్ల మీడియం ట్రాన్సు మీటరు కలది. ఒరిస్సాలో 4500 సెట్లు వొక రేడియో స్టేషను వున్నాయి. కటక్ రేడియో స్టేషను వొకకిలోవాట్ల మీడియం వేవ్ ట్రాన్సుమీటరుగలది.

పంచవర్ష ప్రణాళిక ప్రకారం ఆంధ్రులకు అన్యాయం

పంచవర్ష ప్రణాళిక ప్రకారం కలకత్తా, బొంబాయి నగరాలలో 50 కిలోవాట్ల మీడియం ట్రాన్సు మీటర్లతో రేడియో కేంద్రాలు అభివృద్ధి చేయబడ్డాయి. అహమ్మద్‌బాద్ జలంధరు, లక్నో, బెంగుళూరులలో యిదేవిధంగా హెచ్చు శక్తిగల మీడియం వేవ్ ట్రాన్సుమీటర్లను నెలకొల్పాలనే ప్రతిపాదనలు అంగీకరించబడ్డాయి. మద్రాసు హైద్రాబాద్, రాజస్థాన్, ఇండోరు, ఢిల్లీ, పాట్నాలలో 20 కిలోవాట్ల మీడియం వేవ్ ట్రాన్సుమీటర్లు కటక్‌లో 10 కిలోవాట్ల మీడియం వేవ్‌ను నెలకొల్పుటకు నిర్ణయించబడింది.

ఇవి అన్నీ 1955-56 లోపున పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది.

కాని ఆంధ్రదేశ విషయం యీ పంచవర్ష ప్రణాళికలో శూన్యం. ఆంధ్ర రాష్ట్రంలో 30000 రేడియో సెట్లు వుండగా వొకేవొక రేడియోస్టేషను నెలకొల్పబడింది. ఆంధ్రరాష్ట్రంలో వున్న ఈ 30 వేల రేడియో సెట్లుగాక మద్రాసు, మైసూరు, ఒరిస్సా, హైద్రాబాద్ మధ్యప్రదేశ్‌లలో వున్న ఆంధ్ర భాషా ప్రాంతాలలో మరి 30000 రేడియో సెట్లు వున్నాయి. ఈ రేడియో సెట్లన్నిటికీ ఉపయోగపడేలా, ప్రతీకకు సమప్రాధాన్యం లభించేటట్లు చేయాలంటే బలమైన రేడియో కేంద్రం అవసరం.

కొన్ని విషయాలు

1949 లో కేంద్ర ప్రభుత్వం 50 కిలోవాట్ల మీడియం వేవ్‌ట్రాన్సు మీటర్లను ఆరింటిని కొన్నది. వీటిలో అయిదింటిని ఉత్తర భారతదేశంలోనూ వొకదాన్ని మాత్రమే దక్షిణాదిని నెలకొల్పాలని నిర్ణయించుకుంది. ఈ ఒకటీ కర్ణాటక ప్రాంతమైన బెంగుళూరులో స్థాపించింది. ఈ కర్ణాటక ప్రాంతం రేడియో శ్రోతల విషయంలోనూ ఆంధ్ర ప్రాంతానికి తీసికట్టు. జనాభాకూడా అక్కడ తక్కువ. బొంబాయి, మద్రాసు, హైద్రాబాద్, బెంగుళూరు ధార్వార్‌లలోగల అత్యంత శక్తివంతమైన ట్రాన్స్‌మీటర్లద్వారా ఈ కర్ణాటక ప్రాంతపు శ్రోతలకు తగిన సదుపాయము ఎలాగూ కల్పించబడింది.

విజయవాడ ఆంధ్రరాష్ట్రానికి మధ్యస్థ ప్రదేశం. తెలుగుభాషమాట్లాడే అన్ని ప్రాంతాల వారికీ యిది కేంద్రం. రేడియో శ్రోతలలో 80% మంది విజయవాడ కేంద్రానికి సంబంధించినవారు. అనంతపురం జిల్లాలో 800 రేడియో సెట్లు వున్నాయి. చిత్తూరుజిల్లా 1600; కడప 1000; కర్నూలు 1900; గుంటూరు 6000; కృష్ణాజిల్లా 5000; నెల్లూరు 1900; పశ్చిమ గోదావరి 3000; తూర్పు గోదావరి 5000; విశాఖ, శ్రీకాకుళములు 5000; మొత్తం కోస్తా జిల్లాలలో 2500 రేడియో సెట్లు వున్నాయి. రాయలసీమ జిల్లాలలో 5000; ఇక యివికాక హైద్రాబాద్, మద్రాసు, ఒరిస్సా, మధ్య ప్రదేశ్‌లలోని ఆంధ్రభాషా ప్రాంతాలలో కొన్ని వేల రేడియో సెట్లుకలవు.

ఇటీవల పార్లమెంటు సభ్యులు మీ వద్దకు రాయబారం రాగా తాము ఆంధ్ర దేశ ప్రాంతాలలో రేడియో కేంద్ర అభివృద్ధికీ, బ్రాడ్‌కాస్టింగ్ సదుపాయాలను కల్పించ గలమని వాగ్దానమిచ్చారు. ఆంధ్ర, సాంస్కృతిక, వాణిజ్య, రాజకీయ సంస్థలసేకం విజయవాడ కేంద్రంలో రేడియో వాట్లమీడియం వేవు ట్రాన్సు మీటరును నెలకొల్ప వలసినదిగా మిమ్ము అభ్యర్థించాయి.

వెంటనే విజయవాడ కేంద్రాన్ని అభివృద్ధి చేయగలదనిమీరు వొక నిర్దిష్ట ప్రకటన కావించాలని కోరుతున్నాం. విజయవాడ రేడియో కేంద్రాన్ని పంచవర్ష ప్రణాళికలో చేర్చవలెనని మాకోరిక. కేంద్రప్రభుత్వం యిటీవల కొన్ని ట్రాన్సు మీటర్లలో వొక దానిని విజయవాడలో నెలకొల్పుతూ మీరొక ప్రకటన కావించాలని మా అభ్యర్థన.

కొన్ని సూచనలు

విజయవాడ కేంద్రాభివృద్ధికి ప్రభుత్వం అట్టి ధనాన్ని వెచ్చించ నవసరంలేకుండా యీ పద్ధతులను అవలంబించ వచ్చునని మాసూచన.

(అ) మదరాసునుంచి యిప్పటివలె రిలే చేస్తూన్నట్లుగాక ఈ ప్రోగ్రాములను విజయవాడ నుంచి రిలే చేయడం.

(ఆ) గ్రామీణ, విద్యా ప్రోగ్రాములను విజయవాడలో నిర్వహిస్తూ మద్రాసునుండి రిలేచేయాలి.

(ఇ) తెలుగు రీజనల్ న్యూస్ బులెటినును విజయవాడలో నిర్వహిస్తూ మద్రాసునుంచి రిలే చేయాలి. (ఈ) ఇప్పుడు మద్రాసులో వున్న అత్యున్నత శక్తిగల షార్ట్ వేవ్ ట్రాన్సుమీటరులలో ఒకదానిని విజయవాడ కేంద్రానికి పంగి ఇచ్చేడమంచి ప్రోగ్రాములను 'రిలే' చేయవచ్చును. (ఉ) గ్రామీణ ప్రోగ్రాములను నిర్ణయించి వాటిని నిర్వహించేటందుకు ఒక ఉద్యోగిని విజయవాడ రేడియోకేంద్రంలో నియోగించి పట్టయితే గ్రామాలలో వున్న అనేకమంది రేడియో శ్రోతలకు ఉపయుక్తంగా వుంటుంది. సాహిత్య, విద్యా, సంగీత విషయాలలో సలహాదారులను నియమించాలి. (ఊ) విజయవాడ కేంద్రంలో శాశ్వత భవనాలను నిర్మించాలి. (ఋ) తాత్కాలికి ఆంధ్రరాష్ట్రం రాజధాని అయిన కర్నూలులో ప్రభుత్వ సమాచారాలను బ్రాడ్‌కాస్టు చేయుటకు విజయవాడ కేంద్రానికి అనుబంధంగా అక్కడ వొక రేడియో స్టూడియోను నిర్మించాలి.

విశాఖపట్నం, కడపలలో రేడియో స్టేషన్లను నిర్మించడానికి కేంద్రప్రభుత్వం పూనుకొని వాటిని తన ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చాలని మేం కోరుతున్నాం.

ఆంధ్ర ప్రజల కోరికలను మన్నించి యీ మెమోరాండంలోని విషయాలను జాగ్రత్తగా పరిశీలించి వెంటనే విజయవాడ కేంద్రమును అభివృద్ధిచేస్తారని నమ్ముతున్నాం. ఆంధ్రుల సంస్కృతిని సాహిత్య సంగీతాలను పెంపొందిలచగలరని ఆశిస్తున్నాం.

గ్రంథపరిచయం

వ్యంగ్యాత్మక కథానికలు

అంతరాత్మ అంత్యక్రియలు
సూక్ష్మంలో మోక్షం
(కథానికా సంపుటాలు)

రచన: బాలిల్లి మంత శివరామకృష్ణ
వెల: వొక్కొక్కటి ఒక రూపాయి
ప్రతులకు: విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ.

'మృత్యుంజయులు' రచయిత శివరామకృష్ణ తెలుగు పాఠకులకానికి యిదివరకే పరిచయులు.

"నిరంకుశ పరిపాలన జరిగే రోజుల్లోయే స్వాతంత్ర్యమూ వుండదు. అంచేత వ్యంగ్యాత్మక రచనలతో నిరంకుశ వ్యక్తికేక పోరాటం సాగించటం సరైన పద్ధతే" అన్న మావ్ పరిశీలనలోని సత్యాన్ని గుర్తుంచుకుని, రచయిత సాగించిన రచనలసంపుటాలు ఈ రెండు పుస్తకాలున్నూ.

ఈ రచనల్లో యెక్కువ భాగం తెలుగు గడ్డమీద నిరంకుశత్వం జుట్టు విరియబోసికొని, తైతెక్కలాడినప్పుడు రోజుల్ని చిత్రించినై; మొత్తం రచనలన్నింటినీ చదివింతర్వాత, పాఠకుడికి, యీనాటి ఆర్థిక వ్యవస్థ అంటేనూ సాంఘిక విలువలంటేను ఒక నిశ్చితమైన అధిక్షేపణాభావం కలుగుతుందనటంలో సందేహం లేదు.

— పిచ్చేశ్వరరావు.

ప్రభుత్వేత సమాచారశాఖల వారు ఐ. రా. స. ఆధ్వర్యాన ఈ నెల 10 నుంచీ బొంబాయిలో 3 రోజులపాటు సమావేశం అవుతున్నారు.

రచనా సంవిధాన పద్ధతులు: సామాజిక దృష్టి

(శివపేజీ తరువాయి)

నిర్ణయించినపుడు, పైన చెప్పిన విషయాలు ప్రారంభమయాయి. (నే నిక్కడ ఇంకోమాట చెప్పవలసియుంటుంది. స్వప్నాలు, అన్ని స్వప్నాలలాగానే, వాస్తవాన్ని ప్రతిబింబించుతాయి. అయితే ఆ ప్రతిబింబం వక్ర ప్రతిబింబం.)

కళాకారుని ఊహాలోచన (Imagination) దృశ్యఘటనల, భావనల, కృత్యాల పాళ్ళను మార్చవచ్చు. కాని అన్ని నవలలు - విచిత్రమైన (fantastic) లేక ఊహాగానం చేసే (Utopian) నవలలైనాసరే - వాస్తవంమీదనే ఆధారపడివుంటాయి. వెల్సరచనలలో అంగారక గ్రహం (Mars) లోని మనుష్యులు, కావెక్ నీరు ఊడుము (Newt) ఇవన్నీ కూడ మానవ సమాజంపై అపహాస్యం చేసే వినోదానుకరణ (Parady) లే. వెల్సు సృష్టించిన అంగారక గ్రహం లోని మనుష్యులు, కావెక్ సృష్టించిన నీరుడుములు-ఇవన్నీ మనసమాజ అనుకరణలే. ఏడుపు ముఖంప్రభువును ఊహించిచిత్రించేముందు సెంర్వాంటిస్ తనసమకాలికులనుబాగా ఎరిగియుండాలి. వాస్తవానికి (రియాలిటీ) దూరంగా కళ అనేది లేదు, ఉండబోదు.

సోవియిస్టు సమాజంలో రచయితకూ ప్రజలకు మధ్య సంబంధం వుండడమే గాదు. అలా వున్నదనే భావాన్ని స్పష్టంగా గ్రహించుతారు కూడా. ఒక్కపుడు సమాజవిధిని నిర్వర్తించడమని కూడా దానిని పిలుస్తారు. కాని కొందరు సంపాదకులు, విమర్శకులు "విధి" అనే పదాన్ని వదలివేస్తారు. "సామాజిక" అనే పదాన్ని విస్తరింపజేసి "వ్యవహారసరళి తెలిసిన ప్రపంచం" గా ఆ పదాన్ని మార్చివేస్తారు. కాని రచయితల శిల్పానికి "వ్యవహారసరళి తెలిసిన ప్రపంచం" అనేది బొస్తుగా సరిపడని విషయం.

విప్లవానికి పూర్వం రచయితల పరిస్థితి అంత సరళంగా వుండేదికాదు. వాస్తవ పత్రికలు, మాసపత్రికలు ఫలుపంపించవలసిందని ఆజ్ఞాపించిన ఘటనలు చెకోవ్ ఉత్తరాలలో కన్పడుతుంది. అయితే ఎంతటి మొరటు సంపాదకునికి కూడా ఆయనకు ఫలాని విషయంమీద కథ వ్రాయవలసిందని సూచించే సాహసం ఉండేదికాదు. "అన్నా కరేనినా"ను వ్రాయమని టాల్‌స్టాయిను, "అమ్మ" అనే నవలను వ్రాయమని గోర్కీని ఎవరైనా ప్రమాణపత్రం ఆజ్ఞాపించడానికి సాహసించలేడని తోహించగలమా?

తాను ఏ విషయం గురించి ఏమి వ్రాయాలో ప్రతిదీ చెప్పియుండాలని అంత వ్యక్తిత్వంలేని రచయిత ఎవరూ ఉండరు.

(ఇ) తెలుగు రీజనల్ న్యూస్ బులెటినును విజయవాడలో నిర్వహిస్తూ మద్రాసునుంచి రిలే చేయాలి. (ఈ) ఇప్పుడు మద్రాసులో వున్న అత్యున్నత శక్తిగల షార్ట్ వేవ్ ట్రాన్సుమీటరులలో ఒకదానిని విజయవాడ కేంద్రానికి పంగి ఇచ్చేడమంచి ప్రోగ్రాములను 'రిలే' చేయవచ్చును. (ఉ) గ్రామీణ ప్రోగ్రాములను నిర్ణయించి వాటిని నిర్వహించేటందుకు ఒక ఉద్యోగిని విజయవాడ రేడియోకేంద్రంలో నియోగించి పట్టయితే గ్రామాలలో వున్న అనేకమంది రేడియో శ్రోతలకు ఉపయుక్తంగా వుంటుంది. సాహిత్య, విద్యా, సంగీత విషయాలలో సలహాదారులను నియమించాలి. (ఊ) విజయవాడ కేంద్రంలో శాశ్వత భవనాలను నిర్మించాలి. (ఋ) తాత్కాలికి ఆంధ్రరాష్ట్రం రాజధాని అయిన కర్నూలులో ప్రభుత్వ సమాచారాలను బ్రాడ్‌కాస్టు చేయుటకు విజయవాడ కేంద్రానికి అనుబంధంగా అక్కడ వొక రేడియో స్టూడియోను నిర్మించాలి.

విశాఖపట్నం, కడపలలో రేడియో స్టేషన్లను నిర్మించడానికి కేంద్రప్రభుత్వం పూనుకొని వాటిని తన ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చాలని మేం కోరుతున్నాం.

ఆంధ్ర ప్రజల కోరికలను మన్నించి యీ మెమోరాండంలోని విషయాలను జాగ్రత్తగా పరిశీలించి వెంటనే విజయవాడ కేంద్రమును అభివృద్ధిచేస్తారని నమ్ముతున్నాం. ఆంధ్రుల సంస్కృతిని సాహిత్య సంగీతాలను పెంపొందిలచగలరని ఆశిస్తున్నాం.

ధ్యాయం ప్రారంభించేముందు, నెలలో లేదా సంవత్సరాల లోపలి సన్నాహం వుండాలి. నోట్సు, మొదటి డ్రాఫ్టులు వగైరా సిద్ధం చేసుకోవాలి. ఇతర ప్రజలతో గాఢమైన పరిచయం, వారి సుఖదుఃఖాలలో పాల్గొనడం, ఉత్సాహ నిరుత్సాహలలో భాగస్వామికాడం, ఇతర ప్రజలతో సన్నిహిత సంబంధం మొదలైనవి వుండాలి.

ఇలా చెప్పడంలో రచయిత తాను అనుభవించింది మాత్రమే చిత్రించుతాడని నా అభిప్రాయం కాదు. రచయిత తాను అనుభవించిన దానినే కాక, పరిశీలించిన దానిని కూడా మార్చుతాడు. అయినా, రచయిత తాను అర్థం చేసుకోగల ప్రజల ఆలోచనను మనోవికారాలను (Emotions) ఎప్పుడూ వర్ణించుతాడు. తన రచనలోని పాత్రలు ఎలా నడుస్తాయో అర్థం చేసుకోడానికి ఆ పాత్రల స్వభావాన్ని తనకు వెల్లడించే అనుభవాన్ని రచయిత పొందాలి.

ప్రతిభావంతమైన కళ్ళకు గట్టే మొదటి పుస్తకం వెలువడగానే ఒక యువరచయిత తారశాశ్వతంగా రాలిపోయిన ఉదాహరణలు మనం చాలా చూశాము. కొన్ని సందర్భాలలో రెండవ పుస్తకమే వెలువడదు. మరికొన్ని సందర్భాలలో ఆ రచయితల రెండవ, మూడవ పుస్తకాలుకూడా వెలువడుతాయి. కాని పాఠకులు ఆ రచనలను చూచిన తర్వాత వారికున్న భ్రమలు కాస్తా పోతాయి,

సాధారణంగా అలాంటి విషాద సంఘటన రచయిత జీవిత చరిత్రతో సంబంధించి వుంటుంది.

ఇంజనీర్‌గానో, భూగర్భ శాస్త్రజ్ఞుడుగానో, కార్మికునిగానో, విద్యార్థిగానో జీవితంలో ఉత్సాహవంతమైన పాత్ర వహించిన యువకునికి కొంత అనుభవం వుంటుంది. ఏదో కొంత చూసివుంటాడు. అతని శక్తికొంత చాతుర్యం వుంటే, తన అనుభవాన్ని తన రచనలో ఉపయోగించి విజయం పొందుతాడు. అతడు రచన వృత్తిగా సాగించడం మొదలు పెట్టగానే, తా నిద్దివరలో సాగించిన జీవితానికి దూరమై పోతాడు.

తాజా పరిశీలనానుభవచేగం ఆగిపోతుంది. అతని రెండవ లేక మూడవ రచనలు ఎందుకు విఫలం చెందుతాయంటే, అవి అనుభవం మీద ఆధారపడి రచించినవికావు. సాహిత్య అనుభవాల స్మరణలూ, రెడీమేడ్ పథకాలు, ఉజ్జాయింపులతోను కూడుకొని వుంటాయి.

గతకాలంలోని రచయితల జీవిత మార్గాలు యెంతక్లిష్టమైనవో, యెంత కంటకావృతమైనవో జ్ఞాపకం వుంచుకోండి. అనేక సరాలలో సాన్టికోవ్-షెడ్రిన్ సివిల్ సర్వీసులో ఉద్యోగాలు చేశాడు. డోస్టోవస్కీ కఠిన శిక్ష అనుభవించాడు. గోర్కీ "విశ్వవిద్యాలయాలు" అనే గ్రంథంలో తెల్పిన జీవితయాత్రను చూడండి. కోలాలెంకో ప్రవాసం గమనించండి. (చెప్పులు కుట్టేవాడు, చిత్రకారుడూ) ఈ రచయిత లంతా ప్రతి ఒక్కరూ ఒక డజన్ గ్రంథాలు వ్రాయగల భావనాసంపత్తును అనుభవంలో సంపాదించారు.

పెట్టుబడిదారీ ప్రపంచంలో రచన ద్వారా పొట్టబోసుకోడం చాలా కష్టమైనపని. రచయే వృత్తిగాగల గ్రంథకర్తలుగా అయేముందు యూరప్‌లోని అమెరికాలోని సుప్రసిద్ధ రచయితలు చాలామంది, అంతకుపూర్వం కార్మికులుగా, పోస్టుజవానులుగా, పడవకూలీలుగా, వీధి ఫోటోగ్రాఫర్లుగా, మంగలివాళ్లుగా, బంగారం సంపాదించాలని అన్వేషణకు బయలుదేరిన వాళ్లుగా పనిచేశారు. వారికి చాలామంది ప్రజలతో సంబంధం ఏర్పడింది. వారన్నో కఠిన పరీక్షలకు లోనయ్యారు. పెట్టుబడిదారీ సమాజంలోని అధమావస్థను గురించి సవలలు వ్రాయడంలో వారికా జీవితం ఎంతో తోడ్పడింది.

(సశేషం)

కట్కూరు

జనగామ తాలూకా కట్కూరు గ్రామంలో మే 2 న కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన మధ్యాహ్నం 200 మంది ప్రజలతో బహిరంగసభ జరిగింది. శ్రీ జి. గోపాలకృష్ణగారు కాంగ్రెసు ప్రభుత్వ అవినీతి చర్యలను ఖండించుతూ ఈ మధ్య 5 సంవత్సరాల రహస్య జీవితానంతరం బయటకువచ్చిన శ్రీ కిష్ట్యాణం సుబ్రహ్మణ్యగారి అరెస్టు అన్యాయమని వివరించారు. కమ్యూనిస్టు పార్టీపై నిషేధం తొలగించికూడా కాంగ్రెస్‌వాళ్లపై నిత్యం పోలీసులు చేస్తున్న దాడులు, వారి ధోరణిన్ని ఖండించారు.

స్థానికి సమస్యలపై వీరయ్యగౌడ్ గారు మాట్లాడారు.

ఇంజనీరింగు పరీక్షలు

ఆంధ్ర విశ్వవిద్యాలయం

వాల్తేరు, మే 6

ఈ సంవత్సరం మార్చి–ఏప్రిల్ నెలలలో జరిగిన ఇంజనీరింగు పరీక్షలలో దిగువ సంఖ్యలు గల వారు తీర్ణులయినట్లు యూనివర్శిటీ రిజిస్ట్రారు ప్రకటిస్తున్నారు.

ఇంజనీరింగ్ మొదటి పరీక్ష

భాగం 1.

మొత్తం పరీక్షలో ఉత్తీర్ణులు

3 5 6 16 17 19 24 31 32 36 37 38 41 42 46 50 51 62 76 82 85 86 87 88 95 96 97 99 103 04 05.

లెక్కలు 1

7 21 22 28 33 40 45 49 60 68 73 90 91 94 100 08 17 18 20 23 24 25 29 30 31 34 36 39 42.

లెక్కలు 2

2 7 8 9 21 22 23 28 40 49 55 59 60 68 81 90 91 92 94 98 100 101 108 110 124 135.

ఫిజిక్స్

2 8 9 10 20 21 22 23 25 28 40 45 49 53 54 56 60 61 68 72 79 90 91 92 94 107 108 110 114 A 120

కెమిస్ట్రీ

2 7 8 9 10 20 21 22 25 28 33 45 49 53 55 59 60 61 68 72 73 74 79 90 91 92 94 98 100 101 110.

అప్లయిడ్ మెకానిక్స్ 1

2 7 8 9 22 23 25 33 40 45 49 53 56 57 59 92 94 98 101 108 110 135 139.

సివిల్ ఇంజనీరింగ్ 1

2 7 8 9 10 13 20 21 22 23 25 27 28 33 45 49 53 54 55 56 57 59 60 61 68 71 72 74 79 89 91 92 94 98 100 107 108 110 143.

మెకానికల్ ఇంజనీరింగ్ 1, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ 1

7 8 9 10 13 20 21 22 25 28 33 40 45 49 54 55 56 57 59 60 61 71 72 73 81 89 90 92 94 98 107 110 135 136.

ప్రాక్టికల్ జామిట్రీ

7 10 13 20 22 23 25 27 45 49 56 60 61 68 72 74 79 90 92 100 101 110.

బిల్డింగ్ డ్రాయింగ్

2 7 8 9 10 13 20 21 23 25 27 28 33 45 56 59 60 61 71 72 73 74 79 81 89 90 91 92 94 98 100 101 107 108 110.

మెషీన్ డ్రాయింగ్

2 7 8 9 10 13 20 21 22 23 25 27 28 33 40 45 49 53 54 55 56 57 59 60 61 68 71 72 73 74 79 81 89 90 91 92 94 98 100 01 07 10.

సర్వేయింగ్

2 7 8 10 13 20 21 22 23 25 27 40 45 49 53 54 56 57 59 60 61 68 71 72 73 74 79 81 89 90 91 92 94 98 100 01 07 08 10.

వర్క్ షాప్

2 7 8 9 10 13 20 21 22 23 25 26 28 33 45 49 53 54 55 56 57 59 60 61 68 71 72 73 74 79 81 89 90 91 92 94 98 100 01 07 08 10.

మొత్తం పరీక్షలో

3 5 6 16 17 19 24 31 32 36 37 38 41 42 46 50 51 62 76 82 85 86 87 88 95 96 97 99 103 04 05 06 07 08 09 13 15 16 17.

లెక్కలలో

279 2[illegible].

స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్సు, థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్‌లో—279.

హైడ్రాలిక్స్ 1.—278 279 286

జియాలజీ 1.—278 279 286.

సివిల్ ఇంజనీరింగ్ 1.—278 279 286.

సివిల్ ఇంజనీరింగ్ 2.—278 279 286.

సర్వేయింగ్ 1.—278 286.

డిజైన్ అండ్ డ్రాయింగ్ 1.—278 279.

ఎస్టిమేటింగ్, క్వాంటిటీ సర్వేయింగ్, స్పెసిఫికేషన్స్ :—278 279 286.

271 278 284 292 298 302 312 ఫలితాలు తర్వాత ప్రకటించబడతాయి.

మెకానికల్ ఇంజనీరింగ్

మొత్తం పరీక్షలో

320 321 322 324 325 327 328 329 330 331 332 334 336 338 340 343 344 346 347 348 350.

లెక్కలలో

333 339.

స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్సు, థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్

326 339.

హైడ్రాలిక్స్ 1

326 333 339.

హీట్ ఇంజన్స్ 1

339.

థియరీ ఆఫ్ మెషీన్సు 1.

326 333 339.

ఫ్యూయల్సు, గ్యాస్ ప్లాంట్స్, బాయిలర్స్ : 326 333.

ఎలక్ట్రికల్ టెక్నాలజీ 1.

326, 333 339.

మెషీన్స్, డ్రాయింగ్, డిజైన్ 1.

326 333 339 352 353.

వర్క్‌షాప్ :– 326 333 339.

335 345 సంఖ్యల ఫలితాలు తర్వాత ప్రకటించబడతాయి.

ఎలక్ట్రికల్ ఇంజనీరింగు

మొత్తం పరీక్ష

358 59 60 62 64 65 66 67 68 సంఖ్య 357 విద్యార్థి ఒక్క లెక్కలలోతప్ప మిగతా అన్నింటిలో ప్యాసయ్యాడు.

363 సంఖ్యఫలితం తర్వాత ప్రకటించబడును.

భాగం 2

సివిల్ ఇంజనీరింగు

ప్రథమశ్రేణి (ఆనర్సులో) : 374 77 80 91 93 408 14.

ప్రథమ శ్రేణి : 340 371 375 378 383 384 392 394 396 398 400 405 409 410 411 412 413 415.

ద్వితీయ శ్రేణి : 372 379 381 382 385 387 388 389 390 395 402 403 404 407.

401 సంఖ్య విద్యార్థి ఒక్క థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్ 2 లో తప్ప మిగతా అన్నింటిలో నెగ్గాడు.

373 386 399 సంఖ్యల ఫలితాలు తర్వాత ప్రకటించబడును.

397 ఫలితం రద్దుచేయబడింది. ఈ విద్యార్థి ఒక ఏడాది వరకు యూనివర్శిటీ పరీక్షలు వేనికీ హాజరు కారాదు.

మెకానికల్ ఇంజనీరింగు

ప్రథమశ్రేణి (ఆనర్సులో) 421 425, 428 436.

ప్రథమశ్రేణి 418 424 429 430 432 434.

ద్వితీయశ్రేణి 417 422 427 433 437 439.

హైడ్రాలిక్ మెషినరీ 420 426 435 438.

హీట్ ఇంజన్స్ 2– 420 435.

ఎలక్ట్రికల్ టెక్నాలజీ 2– 420 426 435 438 441.

వర్క్–షాప్ ప్రాక్టీసు, మెషీన్ టూల్సు 420 426 435 438.

థియరీ ఆఫ్ మెషీన్సు 2 426 438.

ఇంజనీరింగ్ ఎకనమిక్స్ 420 426 435 438.

డిజైన్ అండ్ డ్రాయింగ్ 2 420 426 435 438.

వర్క్‌షాప్ 2 420 426 435 436 419 431 ఫలితాలు తర్వాత ప్రకటించ బడతాయి.

ఎలక్ట్రికల్ ఇంజనీరింగు

ప్రథమశ్రేణి (ఆనర్సులో) 450 52.

ప్రథమశ్రేణి : 442 45 49 51 54 56 57 58 59 60.

ద్వితీయశ్రేణి : 443 46 47 53 55.

సంఖ్య 461 విద్యార్థి ఎలక్ట్రికల్ డిజైన్ అండ్ డ్రాయింగ్ 2 లో తప్ప మిగతా అన్నింటిలో నెగ్గాడు.

444 448 ల ఫలితాలు తర్వాత ప్రకటించ బడతాయి.

154 156 159 163 177 178 183 189 205 227 సంఖ్యలుగల విద్యార్థుల ఫలితాలు తర్వాత ప్రకటించ బడును.

194 సంఖ్యగల విద్యార్థి ఫలితంరద్దు పరచబడింది. ఆయన 1954 సెప్టెంబరులో పరీక్షకు కూర్చోవచ్చును.

బి. ఇ. డిగ్రీ పరీక్ష

భాగం 1.

సివిల్ ఇంజనీరింగ్

మొత్తం పరీక్షలో

260 61 62 63 64 66 67 68 69 70 72 74 75 76 80 82 83 88 89 90 91 95 96 97 99 300 01 03 04 05 06 07 08 09 13 15 16 17.

లెక్కలలో

279 2[illegible].

స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్సు, థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్‌లో—279.

హైడ్రాలిక్స్ 1.—278 279 286

జియాలజీ 1.—278 279 286.

సివిల్ ఇంజనీరింగ్ 1.—278 279 286.

సివిల్ ఇంజనీరింగ్ 2.—278 279 286.

సర్వేయింగ్ 1.—278 286.

డిజైన్ అండ్ డ్రాయింగ్ 1.—278 279.

ఎస్టిమేటింగ్, క్వాంటిటీ సర్వేయింగ్, స్పెసిఫికేషన్స్ :—278 279 286.

271 278 284 292 298 302 312 ఫలితాలు తర్వాత ప్రకటించబడతాయి.

మెకానికల్ ఇంజనీరింగ్

మొత్తం పరీక్షలో

320 321 322 324 325 327 328 329 330 331 332 334 336 338 340 343 344 346 347 348 350.

లెక్కలలో

333 339.

స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్సు, థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్

326 339.

హైడ్రాలిక్స్ 1

326 333 339.

హీట్ ఇంజన్స్ 1

339.

థియరీ ఆఫ్ మెషీన్సు 1.

326 333 339.

ఫ్యూయల్సు, గ్యాస్ ప్లాంట్స్, బాయిలర్స్ : 326 333.

ఎలక్ట్రికల్ టెక్నాలజీ 1.

326, 333 339.

మెషీన్స్, డ్రాయింగ్, డిజైన్ 1.

326 333 339 352 353.

వర్క్‌షాప్ :– 326 333 339.

335 345 సంఖ్యల ఫలితాలు తర్వాత ప్రకటించబడతాయి.

ఎలక్ట్రికల్ ఇంజనీరింగు

మొత్తం పరీక్ష

358 59 60 62 64 65 66 67 68 సంఖ్య 357 విద్యార్థి ఒక్క లెక్కలలోతప్ప మిగతా అన్నింటిలో ప్యాసయ్యాడు.

363 సంఖ్యఫలితం తర్వాత ప్రకటించ బడును.

భాగం 2

సివిల్ ఇంజనీరింగు

ప్రథమశ్రేణి (ఆనర్సులో) : 374 77 80 91 93 408 14.

ప్రథమ శ్రేణి : 340 371 375 378 383 384 392 394 396 398 400 405 409 410 411 412 413 415.

ద్వితీయ శ్రేణి : 372 379 381 382 385 387 388 389 390 395 402 403 404 407.

401 సంఖ్య విద్యార్థి ఒక్క థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్ 2 లో తప్ప మిగతా అన్నింటిలో నెగ్గాడు.

373 386 399 సంఖ్యల ఫలితాలు తర్వాత ప్రకటించబడును.

397 ఫలితం రద్దుచేయబడింది. ఈ విద్యార్థి ఒక ఏడాది వరకు యూనివర్శిటీ పరీక్షలు వేనికీ హాజరు కారాదు.

మెకానికల్ ఇంజనీరింగు

ప్రథమశ్రేణి (ఆనర్సులో) 421 425, 428 436.

ప్రథమశ్రేణి 418 424 429 430 432 434.

ద్వితీయశ్రేణి 417 422 427 433 437 439.

హైడ్రాలిక్ మెషినరీ 420 426 435 438.

హీట్ ఇంజన్స్ 2– 420 435.

ఎలక్ట్రికల్ టెక్నాలజీ 2– 420 426 435 438 441.

వర్క్–షాప్ ప్రాక్టీసు, మెషీన్ టూల్సు 420 426 435 438.

థియరీ ఆఫ్ మెషీన్సు 2 426 438.

ఇంజనీరింగ్ ఎకనమిక్స్ 420 426 435 438.

ఎలక్ట్రికల్ ఇంజనీరింగు

ప్రథమశ్రేణి (ఆనర్సులో) 450 52.

ప్రథమశ్రేణి : 442 45 49 51 54 56 57 58 59 60.

ద్వితీయశ్రేణి : 443 46 47 53 55.

సంఖ్య 461 విద్యార్థి ఎలక్ట్రికల్ డిజైన్ అండ్ డ్రాయింగ్ 2 లో తప్ప మిగతా అన్నింటిలో నెగ్గాడు.

444 448 ల ఫలితాలు తర్వాత ప్రకటించ బడతాయి.

కృష్ణాజిల్లా విద్యార్థి యువజన వేసవి పాఠశాల

పెదఓగిరాలలో, మే 10 నుండి 20 వరకు

చంద్రం, తమ్మారెడ్డి, కొండపల్లి సీతారామయ్య, రమేశచంద్ర, బలరామమూర్తి, యస్. ఆర్. దాసరిగార్లు అధ్యాపకులుగా వస్తున్నారు.

An interesting book !!

CHUCK AND GECK

Two little ones,
Chuck and Geck,
Set out to meet,
At Taiga distant,
Sergi their Dad,
Alas! their Dad,
The leader of the
Squad,
Has left the place,
To do What else?
Than wait and see.
Joy all in joy,
For at last they met,
The Father and Sons,
And days are happy.

The interesting story of two little boys, Chuck and Geck and their family is picturesquely portrayed by Arkadi Gaidar, the famous author of children's literature.

Pages 63. Rs. 1 6 0

Postage Extra.

Available at :

Visalaandhra Publishing House,

Buckinghampet (P.O.) — VIJAYAWADA-2

చిత్రసమీక్ష

రెండు తెలుగు చిత్రాలు

నవయుగవారి జ్యోతి

దర్శకత్వం : శ్రీధర్, తిలక్

రచన : సుంకర, కొడవటిగంటి

పాటలు : మహాకవి గురజాడ, సుంకర, కొండేపూడి

తారాగణం : జి. వరలక్ష్మి, సావిత్రి, పెరుమాళ్లు, మిక్కిలినేని, శ్రీరామమూర్తి, కాళ్యప, శివరావు, కుటుంబరావు, ప్రభాకర్ వగైరా.

మామూలుగా అందరి ఆడపిల్లలవలె ఇష్టమున్నా ఇష్టం లేకపోయినా తల్లిదండ్రులు కుదిర్చిన వానిని పెండ్లాడి జీవితయాత్రను నీరోరకంగా కొనసాగించుకోడానికి బదులు, తన స్వంత కాళ్ళమీద నిలబడి, ఆస్తిపాస్తులతో, కులవిభేదాలతో నిమిత్తం లేకుండా తన ఆశయాలకు, అభిరుచులకు అనుగుణంగా ఉండే యువకుని వివాహమాడి తనశక్తికొలదీ సంఘసేవ చేయాలనే సంకల్పంతో పోరాడి విజయం సాధించుకొన్న ఒక యువతి జీవితాన్ని ఇతివృత్తంగా తీసుకొని నవయుగవారు ఒక ఉత్తమ చిత్రాన్ని ఆంధ్ర ప్రజలకు సమర్పించారు.

జ్యోతి (జి. వరలక్ష్మి) రామయ్య లూతురు. రామయ్య (పెరుమాళ్లు) బ్రతికి చెడ్డ రైతు. ఆస్తి పోయినా ప్రతిష్ఠ మాత్రం ఆయనను వదలిపెట్టలేదు ఇంట్లో ఆర్థిక పరిస్థితులను గమనించి జ్యోతి కట్టు మిషన్ పని నేర్చుకొని, దానితో తండ్రిని పోషించడానికి పూనుకొంటుంది. గుడ్డలు కుట్టి బ్రతకడం బ్రతికిచెడ్డరామయ్య అగౌరవంగా భావించాడు తన మేనల్లుడైనరంగడి (శివరావు)కిజ్యోతినిచ్చిపెండ్లిచేసి ఆవిధంగా ఆమెసమస్యనుపరిష్కరించుకోడానికినిశ్చయించుకొన్నాడు. రంగడు శుద్ధ పెరిబాగులవాడు. ఈ పెండ్లిని జ్యోతి నిరాకరించింది. తన మాటకు ఎదురుచెప్పినందుకు రామయ్య కోపించి ఆమెను ఇంటిలోనుండి వెళ్ళగొట్టుతాడు. ఆమె కుట్టుమిషన్ కూడా విరగకొడతాడు.

జ్యోతి మధు (శ్రీరామమూర్తి) అనే ఒక పేదరైతు యువకుని సహాయంతో ఒక చిన్న పాక వేసుకుని ఊళ్లో పిల్లలకు పాఠశాలను ఆదర్శవంతంగా నడుపుతోంది.

వాసు (కాళ్యప) ఆ వూళ్లో భూస్వామి కనకయ్య (మిక్కిలినేని) కొడుకు, మద్రాసులో "లా" చదువుతూ సెలవుల్లో వూరికి వచ్చి నష్టపడు జ్యోతి ఆదర్శవంతంగా నడుపుతున్న పాఠశాలను చూసి ముచ్చటపడి స్కూలుకోసం ఒక భవనాన్ని కట్టించి పెడతాడు. సెలవుల అనంతరం వాసు మరల పట్టణం వెళ్ళిపోయిన తరువాత అతని తండ్రి కనకయ్య వూళ్ళో పేదా బిక్కీ చదువుకొని తెలివిమీరు తారనే దుగ్ధతో స్కూలును నాశనంచేయడానికి పూనుకొంటాడు. జ్యోతికి యుక్తితో స్కూలునుండి ఉద్వాసన చెప్పించి, ఇద్దరు కుంతలను పంతుళ్ళుగా (బలరామ్, రామకోటి) తెచ్చి క్రమంగా స్కూలు మూతబడేటట్లు చేస్తాడు. స్కూలు భవనాన్ని తన పశువుల శాలగా వినియోగించుకొంటాడు.

జ్యోతి మధు సలహాపైనా, పిల్లల కోర్కెపైనా మరల తనస్వంత స్కూలు ప్రారంభిస్తుంది. కాలేజీనుండి తిరిగి వచ్చిన వాసు జ్యోతి స్వార్థరహితమైన స్కూలు పాడయినదన్న తన తండ్రి మోసపు మాటలను నమ్ముతాడు. జ్యోతి "ద్రోహాన్ని" బట్టబయలుచేసి, జ్యోతి స్కూలులో పిల్లలందరిని తన స్కూలులకు ఆకర్షించే ఉద్దేశ్యంతో వాసు వూళ్ళో విహారంగ సభ పెడతాడు. సభలో పాఠశాల పతనానికి కారణం కనకయ్యేనని మధురజువు చేస్తూ ఉపన్యసించుతాడు. వాసు యత్నం విఫలమవుతుంది; తన కొడుకును బహిరంగసభలో పరాభవించాడనే కక్షతో తన సొలం కొలుకు తీసుకున్న మనుషు భూమివిడిచి పొమ్మంటాడు కనకయ్య. కాని అందుకు మధు నిరాకరించగా రాడీ మూకల సాయంతో దౌర్జన్యంతో అతన్ని భూమినుండి తొలగించడానికి కనకయ్య పూనుకొంటాడు. పేద రైతులంతా మధుకు అండగా నిలబడి ప్రతిఘటించడంవలన రౌడీయాక కాలికిబుద్ధిచెపుతుంది. చిట్టచివరకు మధును దొంగచాటుగా కొట్టించడానికి కుట్ర పన్నుతాడు. మధుకు దెబ్బ తగిలినా, కనకయ్య దుర్మార్గం బయటపడుతుంది. వాసు కూడా నిజాన్ని తెలుసుకుంటాడు. కొత్త స్కూలు భవనంలో అందరి యెదుట జ్యోతికి, మధుకు వివాహం జరుగుతుంది.

చిత్రం ఆదినుండి అంతం వరకూ వాస్తవికంగా నడుస్తుంది. బ్రతికిచెడ్డ పల్లెటూరు రైతుల పట్టుదలలు, గ్రామాల్లో పెత్తనం చేసే భూస్వాములు తమ శక్తియుక్తులతో రైతాంగాన్ని, పేద ప్రజానీకాన్ని తమ ఆదుపులో పెట్టుకోనేందుకు చేసే యత్నాలు చక్కగా చిత్రించబడినాయి. స్వశక్తిపై స్వతంత్రంగా జీవించి సంఘ సేవ చేయాలనే ఆధునిక యువతీ యువకులు ఆత్మధైర్యంతో కష్టాలను ఎదుర్కొనడానికి సిద్ధపడటం, లోకానుభవం లేకుండా కేవలం ఉత్తమ ఆదర్శాలు గల వారు లాంటి యువకులు ఆచరణలో తేలిగ్గా మోసపడటం, చైతన్యంతో సంఘ శక్తితో పేదరైతులు భూస్వాములదౌర్జన్యాన్ని జయప్రదంగా ఎదుర్కొనగలగడం చిత్రంలో నక్కగా చూపెట్టబడ్డాయి. జ్యోతి పాత్ర ఈ కాలపు యువతులందరినీ ఉత్సాహపరిచేదిగా ఉంది.

అయితే చిత్రం ఇతివృత్తానికి తగినట్లు చురుకుగా నడవలేదు. సావిత్రి నటించిన పాత్ర సు కథకు సరిగా వినియోగించుకోలేక పోయారు.

దర్శకత్వంలోను పాత్రపోషణలోను ఇలాంటి లోట్లున్నా సంభాషణలు సందర్భ శుద్ధిని కలిగి ఉండటం వలనా, పాటలబాగు సంగీతమూ హాయిగా శ్రావ్యంగా ఉండటం వలనా, ప్రధాన నటీనటులైన జి. వరలక్ష్మి, సావిత్రి, మిక్కిలినేని, పెరుమాళ్ళు, శ్రీరామమూర్తిగార్లు తమ పాత్రలను చక్కగా పోషించడంవలన, చిత్రం విజయవంతమైనదని చెప్పవచ్చు.

ప్రేక్షకులనుండి ఇతోధికంగా కష్టమైన ప్రోత్సాహంతో "జ్యోతి" లాంటి ప్రయోజనకరమైన అభ్యుదయ చిత్రాలను ఇంకా సమర్థవంతంగా మన ఆంధ్ర చిత్ర నిర్మాతలు తీయడానికి పూనుకొంటారని ఆశిస్తా.

— బొమ్మారెడ్డి

ప్రకాష్ ప్రొడక్షన్స్‌వారి బాలానందం

ప్రకాశ్ పిక్చర్స్‌వారు "బాలానందం" ఏప్రిల్ 24న విడుదలయింది. "బూరెలమూకుడు" "కొంటె కిష్టయ్య", "రాజయోగం" అనే మూడు విభిన్న ఇతివృత్తాలతో కూడిన చిన్న ఫిల్ములన్నీ కలిపి "బాలానందం" గా సమర్పించారు ప్రకాశ్ పిక్చర్స్‌వారు.

అనేక ఫిల్ములలో పిల్లలపాత్రలు వహించి ప్రజాదృష్టి నాకర్షించిన బాల నటులు తెలుగులోను, తెలితిర భాషల్లోని ఫిల్ముల్లోను ఉన్నారు. అయితే పూర్తిగా పిల్లలే నటించిన పిల్లల చిత్రాలు అయిన.

అందుచే ప్రకాశ్ పిక్చర్స్‌వారు ఈ విషయంలో సాహసానికి పూనుకొన్నారని చెప్పాలి.

బూరెల మూకుడు

బూరెల మూకుడులోని కథ ఇది : సంభావన బాగా దొరికిన శాస్త్రి భార్యను బూరెలు వండమనగా, పొరుగింటి నుండి తెచ్చిన బూరెల మూకుడులో బూరెలు వండి కుప్పగా దంపతులు భోంచేస్తారు. మూకుడు తిరిగి ఎవరిచ్చిరావాలన్న విషయంపై "మాగనోము" పండం చేసుకొని ఎవరుముందు మాటాడితే వాళ్ళు ఇచ్చిరావాలని నిర్ణయించుకొంటారు.

యజమాని, పోలీసు, డాక్టరూ మొదలైనవారెందరో వచ్చి వీరి మూగనోమును భంగచేసుకోలేకపోతే చివరకు భూతవైద్యుడు వీళ్ళ విషయం గమనించి బడితెపూజకు పూనుకొంటే శాస్త్రి మాటాడుతాడు. పందెంలో ఓడిపోయిన శాస్త్రి బూరెలమూకుడు పొరుగింటివారికి ఇచ్చివేయడానికి సిద్ధపడతాడు. కాని భార్య తానే ఇచ్చివేస్తానని పానభూతి తెలుపుతుంది.

దాంపత్య జీవితంలోని ఒక చిన్ని ఘటన తీసుకొని వినోదం కల్గించాలి చిత్రంలో.

కొంటె కిష్టయ్య

అల్లరిపిల్లవాడుగా ఉండి పగలూ సంధ్యవేళ, దొంగతనాలకు కూడా దిగి, చెల్లని ఉపాయాలతో అందర్నీ టోపీలు పెట్టామని ప్రయత్నించి, చివరికి తానే చెల్లని దమ్ముడీయై, బడిలోంచి వెళ్ళగొట్టబడి, తనను క్షమించుండి వెళ్ళగొట్టడానికి కారకుడైన విద్యార్థిపై పగ తీర్చుకొనడానికి వెధవ వేషాలేస్తే సమయానికి పంతులు కూడా మళ్ళా చేయం వేసి కిష్టయ్యను పట్టుకొని అతనిలో పరివర్తనం తీసుకొస్తాడు. కొంటె కిష్టయ్య మంచి కిష్టయ్యగా మారిన గాథ ఇది.

పిల్లల భావిజీవితాన్ని రూపొందించవలసిన బాధ్యత పెద్దలకు వున్నదనే సత్యాన్ని పెద్దలకూ, తెలివితేటలుగా కొంటెపనులకు గాక, విద్యా సముపార్జనకు ఉపయోగించాలని పిల్లలకూ నీతిని బోధించే చిత్రం ఇది.

రాజయోగం

రాజయోగం "జానపద కథ" లనే బడే జాతిలోనిది. చందూ అనే కుర్రవాడికి ఒక జ్యోతిష్కుడు, "రాజయోగం, లేక మరణయోగం" రెండూ వున్నాయని చెబుతాడు. అది నమ్మిన చందూ స్నేహితుడు కుందూతో బయలుదేరి, అన్ని జానపద చిత్రాల్లో వలెనే శత్రువుల్ని సంహరించి, వలలితో రామమారిని తంత్రగాళ్ళనుండీ, మంత్రగాళ్లనుండీ రక్షించి, పెండ్లాడతాడు. చివరకు అతనికి రాజయోగమే సంభవించి, మరణ యోగం తప్పుతుంది.

పిల్లల చిత్రాలు తీయడం ఒక సాహస యత్నం అనే అనాలి. ఎందుకనంటే, కేవలం విజ్ఞాన ప్రదర్శన చిత్రాలయితే ప్రభుత్వమో, కొన్ని సంస్థలో పూనుకోవలసిన పని. కాని విజ్ఞానంతో పాటు, వినోదం, విస్తృతీ కావాలంటే అది వేరే విషయం.

పిల్లలు మనస్తత్వం, పెద్దల మనస్తత్వం వేరుగా వుంటుంది. ప్రపంచానుభవం పెరిగిన పెద్దలకు అతి సామాన్యంగా కన్పించే ఘటన పిల్లల లేత హృదయంలో అనేక ఆలోచనలకు తెరతీయవచ్చు. అందుచే అటు పిల్లలనూ ఇటు పెద్దలనూ ఒకేరీతిగా సంతృప్తిపరచడం సాధ్యంకాదు.

ఉదాహరణకు రెండవచిత్రం కొంటె కిష్టయ్య పెద్దలకు చాలా విసుపుపుట్టిస్తుంది. అందుకు కథలోని సన్నివేశాలు కూడా కొంత కారణం. పాత్రలను ముక్కు పట్టుకొని ఆజ్ఞాపించి తమ వెంట లాక్కు వెళ్ళగలగాలేగాని రచయితలు, కిష్టయ్యలో పరివర్తనం తేడానికి బలమైన నచ్చచెప్పగలిగిన సన్నివేశాలను కన్పించలేక పోయారు.

రాజయోగం ఇలాంటిబాధలకతీతం. కథలో కూడా జిగికల్గి, అనేక సాహసకృత్యాలూ, మంత్రతంత్ర ఘటనలతో నిండివుండటంవల్ల – ఇలాంటి జానపద కథ విడివరలో వున్నా – ప్రేక్షకుల ఆదరణ కొంత పొందగలుగుతూంది.

ఈ మూడు చిత్రాలలోను పిల్లలవి అద్భుతంగా నటింప జేసిన దర్శకులు, ప్రకాశరావు గారూ బాలానంద నిర్వాహకులు శ్రీ శ్యాసుపతి రాఘవరావు, కామేశ్వరిగార్లు ప్రత్యేకంగా ప్రశంసనీయులు. కొన్ని సందర్భాలలో నటనయే వృత్తిగా పెట్టుకొన్న పెద్దలకంటె బాగా నటించిన బాల నటీనటులను అభినందించాలి. పాటల మాటల కూర్పు, సంగీతమూ చక్కగా వున్నాయి.

నవయుగం

(వారపత్రిక)

సంపాదకులు :

రావి నారాయణరెడ్డి

కోటిమందికిపైగావున్న తెలంగాణా ప్రజల కష్టాలకు – బాధలకు చిత్రిస్తూ, వారి పోరాటాలకు దోహదమియడానికి, దేశాభివృద్ధికి ఆటంకంగా ఉన్న భూస్వామ్య విధానాన్ని ప్రతిఘటించడానికి, హైదరాబాద్ రాజధానిగా విశాలాంధ్రను స్థాపించడానికి, అమెరికన్ సామ్రాజ్యవాదుల యుద్ధోన్మాద చర్యలకు వ్యతిరేకంగా శాంతి ఉద్యమాన్ని నిర్మించడానికి కృషి సల్పడమే యీ పత్రిక ఉద్దేశం.

ఇట్టి అభ్యుదయ లక్ష్యాలతో ప్రచురింపబడే తెలుగుపత్రిక తెలంగాణాలో ఒక్కటైనా లేని లోపాన్ని "నవయుగం" తీర్చగల్గడం సంతసించదగ్గ విషయం. తెలంగాణా ప్రజాలేగాక, ఆంధ్ర రాష్ట్రంలోని అభ్యుదయకాముకులంతా యీ పత్రికకు ప్రోత్సాహమిచ్చి, ఉభయ ప్రాంతాల మధ్య మరింత సమైక్యతను సాధించడంలో తోడ్పడగలరని ఆశిస్తాం.

సంవత్సరచందా రు. 6; అర్ధసంవత్సరచందా రు. 3-8-0; విడిప్రతి 0-2-0 చిరునామా మేనేజరు "నవయుగం," నారాయణగూడా హైదరాబాద్.

రేడియో

విజయవాడ : (351.1 మీటర్లలో) ఉదయము :

6-55 స్వాగతము;
7-0 (తె. వా.);
7-15 మద్రాసు వలె;
8-0 (ఆం. వా.);
1-0 మద్రాస్ వలె;
1-30 గీతావళి;
1-40 (హిం. వా.);
1-50 (తె. వా.);
4-0 గీతమంజరి;
5-30 గానసుధ;
6-25 లలిత గీతము;
6-30 గ్రామసీమ;
7-0 (తె. వా.);
7-15 గ్రామసీమ గోష్ఠి గానము;
7-30 కల్పలత;
7-45 సారస్వతం ద్వారా చరిత్ర ప్రపంచం;
8-0 ఆధునాతన కీర్తనలు;
8-15 సంగీతానందం, పల్లవి;
9-0 (ఆం. వా.);
9-30 సమాప్తి.

హైదరాబాద్ : (411.0 మీటర్లలో) ఉదయము :

6-55 సుప్రభాత్;
7-0 (తె. వా.);
7-15 కా. పుష్ప;
8-0 (ఆం. వా.);
8-15 (హిం. వా.);
12-30 ఫుయిన్ కీన్ సాథీ
12-50 (ఉ. వా.);
1-0 పాత్ సంగీత్;
1-10 [illegible];
1-50 (తె. వా.);
6-0 కన్నడము కార్యక్రమము;
6-40 [illegible];
6-45 గ్రామసీమ బుర్రకథ
7-0 (తె. వా.);
7-15 గ్రామసీమ;
7-45 (కా. వా.);
8-15 [illegible] కాపర్ మిలా
9-0 (ఆం. వా.);
9-15 (ఉ. వా.);
10-15 నాద శ్రీ
10-30 [illegible]

మద్రాస్ ([illegible] (270.4) మీటర్లలో) ఉదయం

6-55 స్వాగతము
7-0 (తె. వా.);
7-15 ఉదయరాగము;
12-0 కార్నాటకము;
1-0 గీతమాల;
1-30 (ఆం. వా.);
1-40 [illegible];
1-50 (తె. వా.);
2-0 [illegible];
5-30 మద్రాసు ఎ వలె;
6-15 ప్రాంతీయ సంగీతము
6-25 లలిత గీతము;
6-30 గ్రామసీమ;
7-0 (తె. వా.);
7-15 గ్రామసీమ,
7-30 జంత్ర సమ్మేళనం;
10-30 [illegible]

విజయవాడ విశేషాలు

ఆంధ్రలో సంగీత కళాశాల స్థాపించాలి

త్యాగరాజ ఉత్సవసంఘ తీర్మానం

విజయవాడ, మే 8

నిన్న సాయంకాలం జరిగిన సంగీత త్యాగరాజ మహోత్సవాల సంఘ సమావేశం ఆంధ్రలో ఒక సంగీత కళాశాలను నెలకొల్పాలని ఆంధ్రప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది.

ఆంధ్రకు కవి సంగీత కళోపాసకుడైన త్యాగరాజు నెలకొల్పడానికి సంఘం యొక్క అడ్వాక్ కమిటీకి అధికార మిస్తూ తీర్మానించారు.

మరో తీర్మానంలో విజయవాడ రేడియో కేంద్రంలో 50 కిలోవాట్ల ప్రసారక శక్తిగల ట్రాన్సుమిటరుపెట్టాలని కేంద్రాన్ని కోరుతూ తీర్మానించారు.

కృష్ణాజిల్లా ప్రథమ వ్యవసాయ ప్రదర్శనం

విజయవాడ, మే 8

కృష్ణాజిల్లా ప్రథమ వ్యవసాయ ఫలవస్తు ప్రదర్శనానికి నిన్న సాయంకాలం శాసనసభ్యులు శ్రీ యం. ఆర్. అప్పారావుగారు ప్రారంభోత్సవం జరిపారు. ఈ ప్రదర్శనం మున్సిపల్ ఆడిటోరియంలో ఇవాళ, రేపుకూడ వుంటుంది. శ్రీ నుగ్గిళాల బలరామకృష్ణయ్యగారు వ్యవసాయ ఫలవస్తు ప్రదర్శన అవశ్యకతను తెలుపుతూ ఉపన్యసించారు. కృష్ణాజిల్లా వ్యవసాయసంఘం ఆధ్వర్యాన ఏర్పాటు చేయబడ్డ యీ ప్రదర్శనకు పలుచోట్లనుండి రైతులు, తోటల యజమానులు పండ్లు వగైరాలు పంపారు.

త్యాగరాజ మహోత్సవాల ప్రారంభం

విజయవాడ, మే 7

శ్రీ త్యాగరాజ జయంతి మహోత్సవాలు ప్రథమంగా నేటి ఉదయం బిండిత్రిస్థాన్ని, త్యాగరాజస్వామి పటాన్ని ఊరేగింపుతో ప్రారంభమయ్యాయి. సంగీత విద్వాంసులు, పండితులు, భక్తులు పాల్గొన్న ఊరేగింపు కొత్త పేటలో కొత్తగుళ్ళవద్ద బయలుదేరి లబ్బీపేటలోని పెంటుగోడ్ యీగారు వేసిన పేటలోని కొత్త సినిమాహాలు చేరుకుంది. తరువాతి పూజ, భజనగోష్ఠి సంగీతగోష్ఠి జరిగాయి.

పాయింట్రాం 5 గంటకు కొత్త సినిమా హాలులో ఆరవ త్యాగరాజ మహోత్సవ సభా సమావేశం జరిగింది. ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ [illegible] రామకోటేశ్వరరావుగారు సభికులకు స్వాగతమిచ్చారు. సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ విస్సా అప్పారావుగారు త్యాగయ్యగారి జీవితాన్ని సూచిస్తూ, సంగీతానికి త్యాగయ్య, అన్నమయ్యలు చేసిన కృషిని ప్రశంసించారు. రాత్రి 8 నుండి 9 వరకు సంగీత గోష్ఠి, తరువాత "త్యాగరాజ చరిత్ర" హరికథా కాలక్షేపం జరిగింది.

సభలు సమావేశాలు

ఆంధ్రరాష్ట్ర హాస్పిటల్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యవర్గ సమావేశం ఈనెల 11, 12 తేదీలలో విశాఖపట్నంలో యూనియన్ ఆఫీసులో జరుగుతుంది.

ప్రభాతప్రెస్–సెల్లూరు

అట్టపెట్టెలు – రబ్బరు స్టాంపులు లిథో ప్రింటింగ్ – కల

చేనేత సెస్సు నుండి ఆంధ్రకు ఆదనంగా రూ 7 లక్షలు

విదేశీ అమ్మకాలకు అఖిల భారత సంస్థ నిర్మాణం

కర్నూలు, మే 8

చేనేత సెస్సునిధి నుండి 1953-54 కేటాయింపులో ఆంధ్రరాష్ట్రానికి మరో 7 లక్షల రూపాయలు రావచ్చని తెలుస్తున్నది.

లోగడ 53-54 సంవత్సరానికి ఆంధ్రకు సెస్సు నుండి రూ 40 లక్షలు మాత్రమే వస్తుందనుకున్నారు. ఇప్పుడు రూ 47 లక్షలు వస్తుందని అనుకుంటున్నారు. ఈ నిధిని ఎలా వినియోగించ దలచింది ఆంధ్ర ప్రభుత్వం కొన్ని పథకాలను కేంద్రప్రభుత్వానికి పంపింది

విదేశాలకు చేనేత వస్త్రాల అమ్మకాన్ని అజమాయిషీ చేసేందుకు ఒక అఖిలభారత సహకారసంస్థను నెలకొల్పాలనే కేంద్ర ప్రభుత్వ సూచనను ఆంధ్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ఈ సూచన అంగీకరించబడితే అన్ని రాష్ట్రాలనుండి చేనేత వస్త్రాలు ఈ సంస్థ ద్వారానే విదేశాలకు ఎగుమతి అవుతాయి. ఆంధ్రలోని వివిధ చేనేత సహకార సంఘాల అభిప్రాయంకూడ తెలుపమని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

ఆంధ్ర ప్రభుత్వం కిటకిటలోను, వరంగల్లులోను చేనేత గుడ్డల అమ్మకపు డిపోలను తెరవాలని నిర్ణయించింది.

1955 జూన్ నాటికి ప్రభుత్వం మరో 20 వేలమంది చేనేత కార్మికులను చేనేత సహకార సంఘాలలో చేర్పించాలనుకుంటున్నదని సహకారశాఖ ఉద్యోగి ఒకరు చెప్పారు. (వి. వి.)

పారిశ్రామిక వివాద చట్ట సవరణ బిల్లు

న్యూఢిల్లీ, మే 7

పారిశ్రామిక వివాదాలచట్టాన్ని సవరించే ఒక బిల్లును కేంద్ర కార్మికమంత్రి శ్రీ వరహాగిరి వెంకటగిరిగారు నేడు రాజ్యసభలో ప్రతిపాదించారు. ఈబిల్లు ప్రకారం వివాదాలచట్టం తోటకార్మికులకుకూడా వర్తిస్తుంది. (వి. వి.)

ఆసియాలో సామ్రాజ్యవాదుల జోక్యాన్ని సహించం

ఢిల్లీలో జరుగుతున్న అమెరికా - పాక్ సంధి వ్యతిరేక సర్వపక్ష సదస్సు హెచ్చరిక

[విశాలాంధ్ర విలేఖరి]

న్యూఢిల్లీ, మే 8

అమెరికా - పాకిస్తాన్ సైనిక సంధిని ఖండించడానికి, అంతర్జాతీయ ఉద్రిక్తతను తగ్గించే మార్గాలు సూచించేందుకు నిన్న ఢిల్లీలో ప్రారంభమైన అఖిలభారత సర్వపక్ష సదస్సు ఆసియాలో సామ్రాజ్య వాదుల జోక్యాన్ని సహించమని సామ్రాజ్యవాదులకు హెచ్చరిక చేసింది. అమెరికా-పాక్ సైనిక సంధివల్ల యేర్పడే ప్రమాదాన్ని అరికట్టేందుకు, ఆసియాలో సామ్రాజ్యవాదుల కుట్రలను భగ్నంచేసి సామ్రాజ్యవాదులను ఆసియానుండి తరిమివేసేందుకు సంసిద్ధులు కండని భారత ప్రజానీకానికి సదస్సు పిలుపు యిచ్చింది.

మూడు రోజులపాటు జరిగే యీ సర్వపక్ష సదస్సు నిన్న ఢిల్లీలో శ్రీమతి రామేశ్వరీ నెహ్రూ అధ్యక్షతన ప్రారంభమైంది. సభ ఆవరణ అంతా ప్రతినిధులతో, ప్రేక్షకులతోను క్రిక్కిరిసి పోయింది.

డాక్టర్ సుబ్బరాయన్, భోపాల్ మాజీ ముఖ్యమంత్రి చతుర్ నారాయణ మాలవ్యాలాంటి కాంగ్రెసు వారులు, ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీలాంటి కమ్యూనిస్టు నాయకులు, ప్రజాసోషలిస్టు నాయకుడు డాక్టర్ లోయిత్రామ్ గిద్వానీ సదస్సులో పాల్గొన్నారు. ప్రఖ్యాత రచయిత ముల్క్ రాజ్ ఆనంద్, ఆర్థిక శాస్త్రవేత్త డాక్టర్ గంగూలీ, రవాణాశాఖ ఉపమంత్రి శ్రీ రాజ్ బహదూర్, ప్రధాని నెహ్రూకు పార్లమెంటరీ కార్యదర్శి అయిన శ్రీ సాదత్ అలీఖాన్, బెంగాల్ శాసన సభ మాజీ స్పీకర్ నాషిర్ అలీ, యింకా అనేకమంది ప్రముఖులు పార్లమెంటు సభ్యులు, వివిధ ప్రజా సంఘాల ముఖ్యులు, శాంతిసంఘ కార్యకర్తలు కళాకారులు పాల్గొన్నారు. దేశం, మిత్ర దేశమూ అయిన పాకిస్తాన్ విదేశీ సైనిక సహాయాన్ని స్వీకరించ బూనడం వివారకరమైన విషయం. పాకిస్తాన్‌కు స్నేహపూర్వకమైన హెచ్చరిక చేయాల్సి వుంటుంది.

విదేశ సైనిక సహాయం తీసుకుంటున్నది దేశం ఆత్మరక్షణ కొరకేనని చెప్పడం నేడు ఒక ఫ్యాషనుగా మారింది. విదేశీ సైనిక సహాయం పుచ్చుకున్న దేశం ఆర్థిక, సైనిక బానిసత్వానికి గురి కావలసి వస్తుందని చరిత్ర గుణపాఠం చెబుతున్నది. విత్తు ఒకటైతే చెట్టు మరొకటి మొలవదు. విదేశీ సైనిక సహాయం నోరు పూర్వించేదిగా వుండవచ్చు. కాని అది మన వినాశానికి దారిమాపే విశాలద్వారం వంటిది.

యుద్ధవిధానం - శాంతి విధానం పరస్పర విరుద్ధమైనవి. యుద్ధవిధానాలు అవలంబిస్తూ శాంతిని సాధించలేము.

'కెన్యా' మొరాకో, దక్షిణాఫ్రికా ప్రజలు స్వాతంత్ర్యపోరాటాలను మనం బలపరచాలి. ప్రజలు వైతన్యవంతులై హక్కుల కొరకు పోరాడుతున్నారు. వారిపోరాటాలను అణచడం అసాధ్యం. నిద్రాణమైన మహిమాన్విత మానవశక్తి మేల్కొన్నప్పుడు దానిని హైడ్రోజన్ బాంబులుగాని మరేయితర మారణాయుధాలు గాని అణచలేవు. సమాజంలో శాంతి ఉండాలంటే అణచబడుతున్న జాతులకు స్వాతంత్ర్యం, స్వేచ్ఛ, సమానత్వం లభించాలి. అవి లేనప్పుడు మానవులు తిరగబడవచ్చు.

విజ్ఞాన పరిశోధనలను యుద్ధావసరాలకు, మానవ విధ్వంసక కార్యకలాపాలకు వినియోగించ కూడదని శాస్త్రజ్ఞులకు రామేశ్వరీ నెహ్రూ విజ్ఞప్తిచేశారు.

సామ్రాజ్యవాదులను తరిమివేయాలి

బెంగాల్ శాసనసభ మాజీ స్పీకరు, సదస్సు కార్యదర్శి అయిన నాషేర్ అలీ ఆసియాలో సామ్రాజ్యవాదుల కుట్రలను గూర్చి ప్రజలు అప్రమత్తులై వుండాలని హెచ్చరించుతూ యిలా ప్రసంగించారు :

"ముఖ్యమైన ఆసియా దేశాలను సంప్రతించకుండా ఆసియా సమస్యలను పరిష్కరించే ప్రయత్నాలన్నీ విఫలమై తీరుతాయి. విదేశీ సామ్రాజ్యవాదుల జోక్యం లేకుండా ఆసియా సమస్యలను ఆసియా ప్రజలే పరిష్కరించుకుంటారు. ఆసియా మేల్కొన్నది. సామ్రాజ్యవాదులందరినీ ఆసియానుండి తరిమివేయాల్సిన సమయం ఆసన్నమైనదని" నాషేర్ అలీ చెప్పినప్పుడు హర్షధ్వానాలు మిన్నుముట్టాయి.

ఐక్యరాజ్య సమితిలో నవచైనాకు ప్రాతినిధ్య మివ్వాలని నాషేర్ అలీ చెప్పినప్పుడు కూడ సభ ఆవరణ హర్షధ్వానాలతో ప్రతిధ్వనించింది. ఐక్యరాజ్య సమితి నానాటికి శాంతి విధానానికి దూరమౌతున్నదని అలీ అన్నారు.

పాక్ - అమెరికా సంధిపై నెహ్రూ వైఖరి ప్రశంసనీయం

ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ ప్రసంగించుతూ భారత జాతీయోద్యమం సాంప్రదాయ సిద్ధంగా బలనవిధానాన్ని, యుద్ధాలను వ్యతిరేకిస్తూవచ్చిందనీ, నేడు కూడ వాటిని వ్యతిరేకించుతున్నదని అన్నారు.

హిరేన్ ముఖర్జీ యింకా యిలా ప్రసంగించారు :

ప్రధాని నెహ్రూకు కమ్యూనిస్టులకు అనేక విషయాలపై భేదాభిప్రాయా లున్నవి. హైడ్రోజన్ బాంబు, ఇండోచైనా సమస్య, అమెరికా - పాకిస్తాన్ సైనికసంధి వంటి సమస్యలపై నెహ్రూ వైఖరిని కమ్యూనిస్టులు పూర్తిగా బలపరుస్తున్నారు.

అంతర్జాతీయ ఉద్రిక్తతను తగ్గించడానికి, అమెరికను సామ్రాజ్యవాదులను ఆసియా నుండి పారద్రోలడానికి నెహ్రూ కృషి చేసినంతకాలం దేశమంతా ఆయనకు అండగా నిలబడుతుంది.

ప్రపంచ ప్రజలకు శత్రువుగా తయారైన అమెరికాను ఏకాకి చేసేందుకు యిటువంటి సదుస్సులు కృషి జేయాలి.

కమ్యూనిజానికి యుద్ధానికీ సంబంధమేమీ లేకపోయినప్పటికీ యుద్ధోన్మాదులు తమ వ్యాపారాలను కప్పిపుచ్చుకునేందుకు కమ్యూనిస్టు వ్యతిరేకత అనే తెరను ముందుకు తీసుకొస్తున్నారు.

మనం భారతదేశ ప్రజలందరను శాంతియత్నాలకు అండగా సమీకరించితే మనం శాంతిని సాధించగలం. ప్రజలను మారణయుద్ధాలకు ఆహుతి చేసి లాభాలుతీసే యుద్ధవ్యాపారస్థులకు మన దేశంలో స్థానంలేదని చాటాలి.

ప్రజా సోషలిస్టు [illegible] యిరాళ్, రేపుకూడ జరుగు [illegible]

కొలంబో సమావేశంపై సింహళ పార్లమెంటు చర్చ

అమెరికా పాత్రపై చౌనం వహించినందుకు విమర్శ

కొలంబో, మే 7

అమెరికా తలపెట్టిన ఆగ్నేయాసియా కూటమి నిర్మాణం గురించి కొలంబో ప్రధానుల సమావేశంలో ఎట్టి నిర్దిష్ట అభిప్రాయం ప్రకటించక పోవటం వలన అమెరికా విధానానికి ప్రోత్సాహమే లభించింది" అని సింహళ పార్లమెంటు దిగువ సభ సమావేశంలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ బండారు నాయకే నేడు విమర్శించాడు.

కొలంబో సమావేశ ఫలితాలపై ప్రధాని శ్రీ జాన్ కొటెలవాలా ప్రారంభించిన చర్చ సందర్భంలో శ్రీ బండారు నాయకే పైవిధంగా అన్నారు.

శ్రీ బండారు నాయకే ఇంకా ఇలా అన్నారు.

కొలంబో సమావేశం-జెనీవాసభలో జరిగినదే అవకాశం తీసుకొనలేక పోయింది. మొరాకో ట్యునీషియాలలో బలనవిధానం గురించి సమావేశం ఖండించింది. కాని కెన్యా, మలయా గురించి ఎందుచేతనో పల్లెత్తుమాట చెప్పలేదు.

కమ్యూనిజం గురించి కొలంబో ప్రధానుల నిర్ణయాలను శ్రీ బండారు నాయకే విమర్శిస్తూ కమ్యూనిస్టుల అంతర్జాతీయ సంబంధ బాంధవ్యాలను విమర్శించేవారు - అమెరికాతో బాహాటంగా అతి సన్నిహిత సంబంధాలు నెరపుతున్నవారి గురించి ఏమంటారని ప్రశ్నించారు. సింహళం మీదుగా ఫ్రెంచి సైనికులను చేరవేసే అమెరికన్ విమానాలు పోవటానికి అనుమతి ఇవ్వడాన్ని బండారు నాయకే విమర్శించారు.

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పీటర్ కుస్మేమన్ ప్రసంగించుతూ ఆసియాకు ముప్పు దెస్తున్నది కమ్యూనిస్టు వ్యతిరేక ముసుగులోనున్న సామ్రాజ్యవాదమేకప్ప కమ్యూనిజం కాదన్నారు. మలయా, ఇండోచైనాలలో సామ్రాజ్యవాదం చావుదెబ్బ తింటూ యింకా నిలబడుటకు చూస్తున్నదనీ ఆయన ఎత్తిచేశారు. కొలంబో ప్రధానుల సభ నిర్ణయాలు - ఆసియాలో అమెరికా అవలంబించుతున్న విధానానికు సింహళ ప్రభుత్వ విధానాలకు ఓటమి కల్గించాలని అన్నారు. ఇండోచైనాపై ప్రధానులసభ నిర్ణయాలు ఆసియాలో శాంతి రక్షణకు ఎంతో బలం చేకూర్చాయని కుస్మేమన్ అన్నారు. ఈ సభా నిర్ణయాలను ప్రభుత్వం అమలు జరిపేటట్టు సింహళ ప్రజలు జాగరూకత వహించాలని హెచ్చరించారు.

చర్చ ప్రారంభంలో ప్రధాని శ్రీ కొటెలవాలా ప్రసంగించుతూ కొలంబో మహాసభ ఘనవిజయం సాధించినదని అన్నారు. ఇండోచైనాలో యుద్ధ విరమణ గురించే ఈ సమావేశం ప్రధానంగా చర్చించిందనీ, చైనా ప్రాతినిధ్య సమస్య గురించికూడా అనుకూల తీర్మానం చేసిందనీ, కమ్యూనిస్టులైనా కమ్యూనిస్టు వ్యతిరేకులైనా యితర దేశాల ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం కల్పించ కోరాదని సమావేశం స్పష్టంచేసిందనీ అన్నారు.

ప్రతిపక్ష సభ్యులు అనేకమంది ప్రసంగించుతూ అమెరికన్ విమానాల రాకపోకల విషయంలో ప్రభుత్వ విధానాన్ని విమర్శించారు.

పడవ మునిగి నూరుమంది దుర్మరణం

ఢాకా, మే 7

శైరవ అనే ప్రాంతాన మేఘ్నా నదిలో ఒక పడవ తుఫానులో చిక్కుకొని మునిగిపోయింది. అందులో సుమారు నూరుమంది మరణించివుంటారని ఇక్కడకు భోగట్టా చేరింది.

బోయిత్రామ్ గిద్వానీ మాట్లాడుతూ యీ సదస్సు కాంగ్రెసువారు, కమ్యూనిస్టులు, ప్రజా సోషలిస్టులు పాల్గొనడం చూస్తే దేశంలోని అన్ని రాజకీయ పక్షాలు అమెరికా-పాకిస్తాన్ సంధిపట్ల నెహ్రూ వైఖరిని సమర్థిస్తున్నాయని తెలుస్తున్నదన్నారు. అమెరికా జోక్యాన్ని గాని, రష్యా జోక్యాన్ని గాని సహించమని హెచ్చరించాలన్నారు.

ఓంకార్‌నాథ్ ప్రపంచ శాంతికి తోడ్పడమని శ్రీ కృష్ణుని ప్రార్థిస్తూ పాడిన గీతంతో సదస్సు నిన్నటి సమావేశం ముగిసింది.

[illegible]

ఆంధ్ర జాతీయ ప్రయోజనాలకు ద్రోహం చేసిన కాంగ్రెసును ఓడించండి

15 వేల మంది మహాసభలో రాష్ట్ర కమ్యూనిస్టు నాయకుల ఉద్బోధ

అభ్యర్థి శ్రీ లావు బాలగంగాధరరావు గారిని గెల్పించాలని విజ్ఞప్తి

[విశాలాంధ్ర విలేఖరి]

తెనాలి, మే 8

"ఆంధ్ర జాతీయ ప్రయోజనాలకు అడుగడుగునా ద్రోహం చేసిన కాంగ్రెసును ఓడించి కమ్యూనిస్టు అభ్యర్థిని గెల్పించండి" అని కొల్లిపరలో నిన్న 15 వేలమందితో జరిగిన దుగ్గిరాల ఉపఎన్నిక మహాసభలో రాష్ట్రకమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ మద్దుకూరి చంద్రశేఖరరావుగారు విజ్ఞప్తి చేశారు.

కమ్యూనిస్టు అభ్యర్థిగా శ్రీ లావు బాలగంగాధరరావు గారిని రాష్ట్రకమిటీ నిర్ణయించిందని జై జై ధ్వనాలమధ్య శ్రీ చంద్రశేఖరరావుగారు ప్రకటించారు.

మహాసభకు రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు పార్లమెంటు సభ్యులు అయిన శ్రీ మాకినేని బసవపున్నయ్యగారు, రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు అసెంబ్లీ ప్రతిపక్షనాయకులు అయిన శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు, గుంటూరు జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శాసనసభ్యులు అయిన శ్రీ కొల్లా వెంకయ్యగారు, కమ్యూనిస్టు అభ్యర్థిగా ప్రకటించబడిన శ్రీ బాలగంగాధరరావుగారు, జిల్లా కమ్యూనిస్టుకమిటీ సభ్యులు శ్రీ కొరిటాల సత్యనారాయణగారు, ఇంకా ఇతర ముఖ్యులు హాజరయ్యారు.

మహాసభకు ముందుగ 30 గ్రామాల నుండి 250 మంది కార్యకర్తలు, గ్రామ ముఖ్యులు సమావేశమై ఎన్నికల నిర్వహణ నిమిత్తం నియోజకవర్గ ఎన్నికల కమిటీ ఏర్పరచారు. విరాళాలకు జిల్లా కమిటీ విజ్ఞప్తి చేయగా ఆ సమావేశంలోని రైతులు, కూలీలు రు 1500/- నిధి ఎన్నికల ప్రచారానికి 2 కార్లు ఇవ్వడానికి వాగ్దానం చేశారు.

500 మందితో పెద్ద ఊరేగింపు జరిగిన అనంతరం ప్రత్యేకంగా నిర్మించబడి అలంకరించబడిన సభా స్థలంలో రాత్రి 9 గంటలకు దుగ్గిరాల ఉపఎన్నిక మహాసభ ప్రారంభమైంది. తాలూకా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ బొల్లిముంత శివరామకృష్ణగారు రాష్ట్ర జిల్లా కమ్యూనిస్టు నాయకులను వేదిక పైకి ఆహ్వానించి, జిల్లా కమ్యూనిస్టు కమిటీ సభ్యులు శ్రీ కొరిటాల సత్యనారాయణగారిని అధ్యక్షత వహించ వలసిందిగాను, శ్రీ మద్దుకూరి చంద్రశేఖరరావుగారిని సభ ప్రారంభం చేయవలసిందిగాను కోరారు.

శ్రీ చంద్రశేఖరరావుగారి ప్రసంగం

మహాసభను ప్రారంభించుతూ శ్రీ చంద్రశేఖరరావుగారు-జనరల్ ఎన్నికల అనంతరం ఆంధ్ర ప్రయోజనాలకు విరుద్ధంగా రాష్ట్రసాధన, కృష్ణా-పెన్నారు ప్రాజెక్టు, రాజధాని, హైకోర్టు సమస్యల్లోను, భూసంస్కరణలు ముదలైన సమస్యల్లోను కాంగ్రెసు సాగించిన కుట్రలను బట్టబయలు చేశారు.

యస్పీమ-సర్కారులని ఆంధ్రజాతిని చీల్చుటకు కాంగ్రెసు నాయకులు పడుతున్న ఆరాటాన్ని చంద్రశేఖరరావుగారు తీవ్రంగా నిరసించారు. తిరుపతి యూనివర్సిటీని అనుబంధ యూనివర్సిటీగ చేసి ఆంధ్రజాతిని శాశ్వతంగా విచ్ఛిన్నం చేయాలనే కాంగ్రెసు నాయకులకు వ్యతిరేకంగా ఈ ఎన్నికలలో కమ్యూనిస్టు అభ్యర్థిని బలపర్చవలసిందని కోరారు.

"ప్రజలకు తిండి గుడ్డ యివ్వలేని ప్రభుత్వం గద్దెనుండి దిగడమే ఉత్తమమని" ప్రకాశంగారు రైతుకూలీ యాత్ర సందర్భంలో తెలిసో తెలియకో అన్న మాటలు శ్రీ చంద్రశేఖరరావుగారు గుర్తుకు తెచ్చి, ప్రజలకు తిండి బట్ట యివ్వలేని కాంగ్రెసు ప్రభుత్వాన్ని గద్దెదింపుటే మనకర్తవ్యమని అన్నారు.

కమ్యూనిస్టు అభ్యర్థిగా శ్రీ గంగాధరరావుగారిని నిర్ణయించినట్లు చంద్రశేఖరరావుగారు తెలియపరచి వారిని గెల్పించ వలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ ప్రకటన చేయగానే ప్రజలు దీర్ఘ హర్షధ్వానాలు చేశారు.

అనంతరం శ్రీ లావు బాలగంగాధరరావుగారు తేలి పార్టీ తనను అభ్యర్థిగా నిలిపి తమపై ఉంచిన బాధ్యతలను నిర్వహిస్తానని ప్రతిజ్ఞచేశారు. కార్మిక కర్షక రాజ్యస్థాపనకు తమ బాధ్యతా నిర్వహణలో నేలకొరిగిన అమరవీరులను గంగాధరరావుగారు స్మరించారు.

తరువాతి రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ మాకినేని బసవపున్నయ్యగారు అమెరికా యుద్ధోన్మాదుల కుట్రలను నిరసించారు. కమ్యూనిస్టుపార్టీ కష్టజీవులతో నిలిచి అమెరికా యుద్ధోన్మాదులకు వ్యతిరేకంగా శాంతి ఉద్యమాన్ని నిర్మింపబూనుకున్నదని అన్నారు. అమెరికా యుద్ధోన్మాదుల కుట్రలను కళ్ళెదుట గుండా చూస్తూనే శాంతి ఉద్యమ భాగస్వాములు కావటానికి తిరస్కరించు తున్న కాంగ్రెసును ఈ ఎన్నికలలో ఓడించి ప్రజలు తమశాంతి ప్రియత్వాన్ని చాటాలని అన్నారు.

కాంగ్రెసు ఓడిపోయేఅవకాశం

పిమ్మట రాష్ట్రకమ్యూనిస్టు నాయకులు అసెంబ్లీ ప్రతిపక్ష నాయకులు అయిన శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు ప్రసంగించుతూ రాయలసీమ-సర్కారు విభేధాలను రెచ్చగొడుతున్న కాంగ్రెసును నిరసించారు. రాజధాని, విషయంలోను, బందర్లు విషయంలోను కాంగ్రెసు అవలంబించిన విధానాలను నాగిరెడ్డిగారు సమీక్షించి ప్రజావ్యతిరేకవిధానాలను అవలంబించుతున్న కాంగ్రెసును ఓడించాలని విజ్ఞప్తిచేశారు బకటి రుడుఓట్లు రెడాతో కాంగ్రెసు నేడు ఓడిపోయే అవకాశం ఉందని కూడా శ్రీ నాగిరెడ్డిగారు ఈ సందర్భంలో పేర్కొన్నారు.

తరువాతి జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ కొల్లా వెంకయ్యగారు ఎన్నికల కమిటీకి విరివిగా తోడ్పడవలసిందని విజ్ఞప్తిచేశారు. ఇంత అన్యవధిలో సభకు ఇంత బ్రహ్మాండమైన ఏర్పాటు చేసినందుకు అభినందనలు తెలిపారు.

రైతుకూలీ నృత్యంతో, జై జై ధ్వనులతో సభ జయప్రదంగా ముగిసింది.

పుదుచ్చేరిలో ప్రదర్శనలు

7 గురు వలంటీర్ల అరెస్టు

పుదుచ్చేరి, మే 7

నేడు పుదుచ్చేరిలో విలీనకార్యోద్యమానికి చెందిన వలంటీర్లు మువ్వన్నెల జెండాలుపట్టి నినాదాలిస్తూ ఊరేగింపు తీశారు. కాని పోలీసులు వారిని దారిలో అడ్డి 7 గుర్ని అరెస్టు జేశారు.

రోడియర్ మిల్లులో పనుల నుంచి తొలగింపబడిన వేయి మంది కార్మికులు ఉదయం జట్లు జట్లుగా ప్రభుత్వభవనం వద్దకు వెళ్ళి తమకు కొలువు చూపించాలని కోరారు. ఒక ప్రభుత్వ ప్రతినిధి వారిని కలుసుకొని కార్మికుల కోర్కెలను గురించి ఆలోచిస్తామన్నారు.

త్వరలో విడుదల!

జంపన & నందివారి

మేనరికం

(తెలుగు)

—నటులు :—

జి. వరలక్ష్మి, సావిత్రి, సూర్యకాంతం, సీత, నారాయణరావు, రేలంగి, జోగారావు, పేకేటి, చంద్రశేఖర్, మొ॥

World Rights with NANDI PICTURES CIRCUIT, Gandhi Nagar, BANGALORE 2

ప్లేబాక్ సంగీతం : ఘంటసాల, జిక్కి, యస్. యస్. రామారావు, పి. నాగేశ్వరరావు, ప్రసాదరావు, యస్. యల్. వసంతకుమారి, పి. లీల.

మ్యూజిక్ : పెండ్యాల. స్టుడియోలు : నెప్ట్యూన్, వాహినీ, శ్యామల.

కెమెరా : రాజు & కమల్ ఘోష్. రిలీజ్ : జంపన ఎం. ఎ. బి. ఇడి.,

డిస్ట్రిబ్యూటర్లు : ఆంధ్ర : ప్రభాత్ పిక్చర్స్ లిమిటెడ్, విజయవాడ.
సీడెడ్ : వసంతా పిక్చర్స్ లిమిటెడ్, గుంతకల్లు.
నైజాం : బాక్స్ ఆఫీసు పిక్చర్స్, సికింద్రాబాద్.
మైసూర్ : వందే పిక్చర్స్ సర్క్యూట్, బెంగుళూరు.

దుర్గా విలాస్
మలబార్ భోజనపాలర్
గవర్నరుపేట సెంటర్
విజయవాడ 2

9—5—54

రేపు మహాల్
బాలుంగేకాయిగారి
నయా రాస్తా
నిరూపరాయ్, అక్కా, మనోహర్‌దేశాయి
ఉదయం 4 ఆటలు

శ్రీ ఈశ్వర మహాల్
కీలు గుర్రం
4 ఆటలు

శ్రీ మారుతి సినిమా
జ్యోతి
జి. వరలక్ష్మి, సావిత్రి, శ్రీరామమూర్తి
2 వ వారం 3 ఆటలు

శ్రీ దుర్గాకళామందిరం
చక్రపాణి
భానుమతి, వాణిశ్రీ
8 వ వారం 3 ఆటలు

శ్రీ లక్ష్మీ టాకీస్
బాలానందం
బూరెలమూకుడు, కొంటె కృష్ణయ్య,
రాజయోగం
3 వ వారం మూడు ఆటలు

శ్రీ లీలామహాల్
THE SEA AROUND US
పందరగుల గ్రంథం 3 ఆటలు
BAD AND BEAUTIFUL

శ్రీ విజయ టాకీస్
దాసి
లక్ష్మీరాజ్యం, యస్. టి. రామారావు
మూడు ఆటలు

గుంటూరు సినిమాలు

ప్రభాకర్ టాకీస్
THE SINNER OF MAGDALA
వీసు ప్రభువు మహిమ
మూడు ఆటలు

కృష్ణా టాకీస్
బాలానందం
బూరెలమూకుడు, కొంటె కృష్ణయ్య,
రాజయోగం
3 వ వారం 3 ఆటలు

శ్రీ లక్ష్మీ పిక్చర్ హౌస్
జ్యోతి
సావిత్రి, జి. వరలక్ష్మి, శ్రీరామమూర్తి
2 వ వారం 3 ఆటలు

న్యూ ఇండియా కేఫ్
కాఫీ అండ్ మిలిటరీ భోజన హోటల్
మెయిన్ రోడ్ - గుంటూరు

సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రచురణకర్త :— కాట్రగడ్డ రాజగోపాలరావు—ముద్రణ : స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు, లాయర్ పేట, విజయవాడ. సంపాదకవర్గం :— మోటూరు హనుమంతరావు, [అధ్యక్షులు] కంభంపాటి సత్యనారాయణ, కాట్రగడ్డ రాజగోపాలరావు.